RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 31 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, మే,17, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



సుప్రీం కోర్టుకు రాష్ట్రపతి లేఖపై మన రాష్ట్ర ప్రభుత్వ

## వైఖరి ప్రకటించాలి

### - సిపిఐ(యం) డిమాండ్

న్యూఢిల్లీ,మే16: భారత రాజ్యాంగంలోని ఫెడరల్ స్వభావాన్ని పరిరక్షిస్తూ రాష్ట్రాల హక్కులను కాపాడేలా సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును నిర్వీర్యం చేసేందుకు రాష్ట్రపతి ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రశ్నలు సంధింపచేయడం గర్హనీయం. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్‌లు దొడ్డిదారిన పెత్తనం చేసే విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా నిలవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. రాష్ట్రాల హక్కుల కోసం, తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రపతి సంధించిన ప్రశ్నలపై తన వైఖరిని స్పష్టం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టుకు తమ వైఖరిని తెలియజేయాలని కోరుతున్నది.




ఆపరేషన్ సిందూర్‌తో..

# పెరగనున్న రక్షణ బడ్జెట్

### మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం - తాజా కేటాయింపులపై సన్నాహాలు..?

న్యూఢిల్లీ,మే16: భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి.

ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు- తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది.




# ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్

### - స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
### - అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టీకరణ



హైదరాబాద్, మే,16, తెలంగాణ పత్రిక: వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు.

ట్రైలర్ మాత్రమే చూశారు..

# సినిమా ముందుంది..


### ఐఎంఎఫ్ నిధులను ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ వాడుతుంది
### రక్షణ మంత్రి రాజ్‌నాథ్



హ్మదాబాద్: ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని రక్షణ మంత్రి రాజ్‌నా థ్ సింగ్ అన్నారు. ఈ ఆపరేషన్‌తో ట్రైలర్ మాత్రమే చూశారని.. సినిమా ముందుందని తీవ్రంగా హెచ్చరించారు. భుజ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను ఇవాళ రాజ్‌నాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎయిర్ వారియర్స్‌తో సంభాషించారు. అనంతరం అక్కడ ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. ఇప్పటి వరకూ ఏదైతే చూశారో అది కేవలం ట్రైలర్ మాత్రమే. సరైన సమయంలో ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం' అని వ్యాఖ్యానించారు. 'పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ 23 నిమిషాల్లోనే తుడిచి పెట్టేసింది. త్రివిధ దళాల పరాక్రమం చూసి యావత్ భారతావని గర్విస్తోంది. ఈ ఆపరేషన్‌తో భారత్ సైనిక సత్తా ప్రపంచ దేశాలకు తెలిసింది. పాక్‌లోని ప్రతి మూలకూ వెళ్లే సామర్థ్యం మన వైమానిక దళానికి ఉంది. ఈ ఆపరేషన్‌తో మన వైమానిక సామర్థ్యాన్ని పాక్ ప్రత్యక్షంగా చూసింది. పాకిస్థాన్ నేలపై ఉన్న 9 ఉగ్ర స్థావరాలను మన మిలిటరీ ధ్వంసం చేసిన దృశ్యాలను యావత్ ప్రపంచం తిలకించింది. బ్రహ్మోస్ మిస్సైల్ శక్తికి పాక్ వణికిపోయింది' అని రాజ్‌నాథ్ తెలిపారు.భుజ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌సం దర్శించారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ గురించి ఆయన మాట్లాడారు.

పార్లమెంట్ స్పెషల్ సెషన్‌కు

# విముఖత వ్యక్తం చేసిన కేంద్రం..!



న్యూఢిల్లీ,మే 16: జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడి.. ఆ దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్‌సర్జికల్ స్ట్రైక్స్.. ఫలితంగా రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు.. తదితర అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే పార్లమెంట్‌ను ప్రత్యేకంగా సమావేశపర్చేందుకు కేంద్రం సుముఖంగా లేదని తెలిసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన విశ్వసనీయ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఈ మేరకు పలు జాతీయ మీడియా సంస్థలు పలు కథనాలను ప్రచురించాయి. దాంతో ఈ ఏడాది జూలైలో జరిగే వర్షాకాల సమావేశాల్లోనే ఇప్పటి పరిస్థితులపై ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పనుందనే విషయం స్పష్టమవుతోంది. కాగా ఐక్యత, సంఘీభావం అవసరమైన ఈ తరుణంలో వీలైనంత త్వరగా ఉభయసభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ముఖ్యమని విపక్షం భావిస్తోందని పేర్కొంటూ ఇటీవల రాహుల్‌గాంధీ కేంద్రానికి లేఖ రాశారు.

## డిఫెన్స్ రంగానికి మరో రూ.50 వేల కోట్లు పెంపు..!

భారత్-పాకిస్తాన్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్‌లో డిఫెన్స్ రంగానికి అదనంగా రూ.50 వేల కోట్లు కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అనంతరం రక్షణ రంగాన్ని బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అత్యాధునిక ఆయుధాల కొనుగోలు, పరిశోధనలపై కేంద్రం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 1న సమర్పించిన కేంద్ర బడ్జెట్‌లోఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే సాయుధ దళాల కోసం రికార్డు స్థాయిలో రూ.6.81 లక్షల కోట్లు కేటాయిం చారు.ఆపరేషన్ సిందూర్ఎఫెక్ట్‌తో అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి.

# 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల హతం

### ప్రకటించిన భారత బలగాలు

శ్రీనగర్,మే16 : జమ్మూ కశ్మీర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను ఇండియన్ ఆర్మీ మట్టుబెట్టింది. నిఘా వర్గాల సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని, 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు- ఫోర్స్ మేజర్ జనరల్ ధనంజయ్ జోషి తెలిపారు. గత మార్చిలో జరిగిన ఓహత్యలో ఈ ఆరుగురు ఉగ్రవాదుల్లో ఒకరి ప్రమేయం ఉందని తెలిపారు. పుల్వామా పరిధి కేలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- మే 12న ఇండియన్ ఆర్మీకి సమచారం అందింది. దీంతో వారిని మట్టుబెట్టేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో మొదటగా అనుమానిత ప్రాంతంలోని ప్రజలందరినీ ఖాళీ చేయించారు.



# బిజెపిని ఢీ కొట్టాలంటే ఇండియా బ్లాక్‌ని కాపాడుకోవాలి: చిదంబరం



న్యూఢిల్లీ : బిజెపిని ఢకొట్టాలంటే ఇండియా బ్లాక్‌ని కాపాడుకోవాలని కాంగ్రెస్‌సీనియర్ నేత పి.చిదంబరంసూచించారు. అయితే బిజెపి బలీయంగా వ్యవస్థీకృతమై ఉంది. ఈ నేపథ్యంలో దానిని బలంగా ఢకొట్టేందుకు ఏర్పాటైన ఇండియా బ్లాక్ కూడా ఐక్యతగా ఉందా లేదా అనే దానిపై సందేహాలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. గురువారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రముఖ న్యాయవాది మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, పార్లమెంటరీ స్టాం డింగ్ కమిటీ ఛైర్మన్‌కు సీనియర్ ప్రైవేట్ కార్యదర్శి మృత్యుంజరు సింగ్ యాదవ్‌లు రాసిన 'కాంటెస్టింగ్ డెమోక్రటిక్ డెఫిసిట్ : యాన్ ఇన్‌సైడ్ స్టోరీ ఆఫ్ ది 2024 ఎలక్షన్స్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిదంబరం మాట్లాడుతూ.. 'ప్రస్తుతం ఇండియా బ్లాక్ ఎన్నో ఒత్తిడులకు గురవుతున్నట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ బిజెపిని ఢకొట్టేది ఇండియా బ్లాక్‌నే. ఇప్పటికీ దానిని కాపాడుకోవడానికి సమయం ఉంది. దానిని కాపాడుకోవాలి' అని ఆయన అన్నారు. కాగా,తన అనుభవంలో కానీ, చరిత్ర చదివినదానినిబట్టి చూస్తే బిజెపి అంత బలంగా వ్యవస్థీకృతమైన రాజకీయ పార్టీ మరొకటి లేదు. ఎందుకంటే అది ప్రతి విభాగంలోనూ చొచ్చుకుపోయి బలాన్ని పెంచుకుంది. ఇలా మరొక రాజకీయ పార్టీ చేయలేదు. ఆపార్టీనే ఒక యంత్రం. ఆ యంత్రం వెనుక మరొక యంత్రం ఉంది. ఈ రెండు యంత్రాలు.. భారత ఎన్నికల కమిషన్ నుండి.. దేశంలోచిన్నస్థాయి పోలీస్‌స్టేషన్ వరకు భారతదేశంలోని అన్ని యంత్రాంగాలను నియంత్రిస్తాయి. బిజెపి నేతలు) ఈ సం స్థలను నియంత్రించగలరు. లేదా వీలుకాకపోతే..కొన్నిసార్లు స్వాధీ నం చేసుకోగలరు.

# భూభారతి తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



### - మంత్రి పొంగులేటి

వేములవాడమే,16, తెలంగాణ పత్రిక: భూభారతి చట్టం అమలుతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూభారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసిన కుంటాల మండలంలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి.అనసూయ సీతక్క, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులకు అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ%ొ% ప్రజల భూ సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజలకు రెవెన్యూ శాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకువస్తామన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## -యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుంది

### వైరా ఎస్సై పి రామారావు

తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాపర్/ వైరా ( మే 16):యువత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు అలవటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వైరా ఎస్సై వి రామారావు యువతకు సూచించారు గురువారం ఎస్సై రామారావు మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యులలో లేదా బందువులలో , స్నేహితులలో ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు అయినట్లయితే అలాంటి వారి వివరాలను పోలీసులకు అందించాలని ఆయన సూచించారు. గంజాయి పెంచిన, ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన, , రవాణా చేసిన అలాంటి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని సూచించారు. యువత గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని మత్తుకు అలవాటు కావడంతో జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురైవుతున్నారని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని, గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మల కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అదేవిధంగా తెలియని వ్యక్తులు మీకు ఏమైనా పట్టుకోమని ఇస్తే వాటిని పట్టుకోవద్దని ఎస్సే రామారావు సూచించారు



# వరి ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ, మే, 16, తెలంగాణ పత్రిక.:వేములవాడ అర్బన్ రెవెన్యూ మండల కార్యాలయం నుండి సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలు పై మంత్రులు , సిఎస్ ,జిల్లాల కలెక్టర్లు ,ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు ,దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎస్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ జరిగింది రుద్రంగి లో ఉండడం వల్ల వేములవాడ నుండి ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది.అధిక తూకం లేకుండా,ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండం చర్యలు తీసుకోవడం తో పాటు పేమెంట్ ఆలస్యం లేకుండా వెంటవెంటనే పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది రైతులకు ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి పిర్యాదు చేయండి.రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. పంట ఎండిపోయింది అనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ,నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం.





# లక్ష్మారెడ్డి కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవనములో దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజారెడ్డి సంతాప సభ

## - మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా- ఉప్పల్ తో మాకు విడదీయలేని బంధం ఉంది:ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 16 ( తెలంగాణ పత్రిక ) తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ. తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బ నర్సింహా రెడ్డి , మేకల శివ రెడ్డి, గోనె అర్జున్ ,సల్ల వీరారెడ్డి బీజేపీ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి మేకల హనుమంత్ రెడ్డి, మేకల మధు సుధన్ రెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి , ముష్యం శ్రీను, నాగుల ప్రభాకర్, అన్య బాలకృష్ణ పిల్లి నాగరాజు, జెట్ట కిషోర్, నిరంజన్ చారి, సుక్క కిరణ్, రాంరెడ్డి, శేఖర్, చింతల నర్సింహా రెడ్డి ,భరత్ మహేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,సురేష్ నేత, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బండారి రాజారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వ యంత్రాంగం

## -అకాలవర్షాలతో అన్నదాత ఆగమాగం.. -కొనుగోలు సెంటర్లలో కుప్పల తిప్పలు.. -నిండాముంచుతున్నరైసుమిల్లర్లు.. -బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి ధ్వజం



పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ( తెలంగాణ పత్రిక) అకాలవర్షాలతో పంటలు నష్టపోయి అల్లాడుతున్న అన్నదాతను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో రైతులపట్ల కాంగ్రెస్ నేత వ్యవహరించిన తీరును ఖండించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి, అసమర్థత కారణంగా అన్నదాతలు మళ్ళీ రోడ్లపైకి వచ్చారని మండిపడ్డారు. కొనుగోలు సెంటర్లలో దాన్యం నింపే సంచుల కొరత, టార్ఫాలిన్ కవర్ల కొరత, హమాలీల కొరత, తూకం యంత్రాల కొరత తదితర సమస్యలు జిల్లా కలెక్టరు పనితీరుకు అద్దం పడుతున్నాయని విమర్శించారు. మరోవైపు రైసుమిల్లర్లు సన్నవడ్ల కొనుగోలుపై వివక్ష చూపుతున్నారని, క్వింటాళుకు రూ.20మేర కట్టింగ్ చేయడాన్ని తప్పుపట్టారు. మరోవైపు గ్రేడింగ్ పేరుతో అదనంగా డబ్బులు వసూలుచేయడం పట్ల సురేష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. రైతుల సమస్యలపై గళమెత్తాల్సిన స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సెటిల్మెంట్లకే పరిమితమయ్యారని సురేష్ రెడ్డి విమర్శించారు. టీ హోటల్లు, పాన్ డబ్బాలు, గట్ల పంచాయతిలతో కాలం వెళ్ళదీస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒకే కొనుగోలు సెంటరును రెండుసార్లు ప్రారంభించి కొత్త చరిత్రను సృష్టించి అభాసుపాలయ్యాడని సురేష్ రెడ్డి సెటైర్లు వేశారు. అందాలపోటీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టరు స్పందించి సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష చేపట్టి, కొనుగోలు సెంటర్లలో ఉన్న దాన్యాన్ని తూకం వేసి నగదును రైతుల ఖాతాల్లోకి జమచేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరుని, పెద్దపల్లి ఎమ్మెల్యే పనితీరుని, జిల్లా అధికారుల పనితీరుని ప్రజలు గమనిస్తున్నారన్న ఆయన సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కట్కూరి సత్యనారాయణ రెడ్డి, గాజె భాస్కర్ రెడ్డి, కొల్లూరి కుమార్, రేండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కురుమ భవనంకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 16 ( తెలంగాణ పత్రిక ) సుమారు 450 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఉప్పల్ బీరప్ప గడ్డ బీరప్ప దేవాలయం ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9. 00 గంటలకు బీరప్ప స్వామి దేవాలయం పక్కన గల స్థలంలో కురుమ భవనంకు భూమి పూజ చేసిన ముఖ్య అతిథులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ ప్రభుత్వ విప్, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ, క్యామ మల్లేశం కురుమ , ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , చిలుకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , బీదలకు చేయూతగా ఉప్పల్ కురుమ సంఘం గతంలో ఎన్నో కార్యక్రమాలు చేశారు పేద కురుమలకు ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా పెళ్లిళ్లు జరిపించాము యువకులకు ఉద్యోగమేల ద్వారా ఉద్యోగాలు ఇచ్చాము.కురుమ బస్తిబాట ద్వారా ఎంతో మంది కురుమ ల సమస్యలు పరిష్కారం చేశాము.యువకులకు కంప్యూటర్లో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించాము.కురుమల కులగణను గత 5 సంవత్సరాల క్రితం పూర్తిచేశాము. అదే విధంగా నేటి తరం లో వివాహాలు జరుపుకొనుటకు ఫంక్షన్ హాలు లో ఎక్కువ మొత్తం లో డబ్బులు చెల్లించే స్థోమత లేని నిరుపేద కులస్థులను దృష్టిలో ఉంచుకొని వారికోసం కురుమల సహాయ సహకారాలతో సుమారు 24000 ఎస్ ఎఫ్ టి 3 అంతస్తులు గల అత్యాధు నిక హంగులతో 500 మంది సామర్థ్యం గల కురుమ భవనం నిర్మిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ ఎన్ ఐ ఎన్ డైరెక్టర్ ఆవుల లక్ష్మయ్య కురుమ డిప్యూటీ కమిషనర్ బండారు హనుమంతు కురుమ డాక్టర్ ఆర్ వీరయ్య కురుమ డాక్టర్ దయ్యాల శ్రీధర్ కురుమ ఇంజనీర్ బుగ్గ పరంధామ కురుమ, చిగుర్ల హమాలీ శ్రీనివాస్ కురుమ, గోపు సదానంద్ కురుమ, జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ జోన్ ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలు కురుమ బెల్లం గట్టయ్య కురుమ ఉప్పల్ వెలుగుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ ఉప్పల్ జోన్ కార్యదర్శి కొండ్ర హనుమంతు కురుమ సోము జంగయ్య కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ కార్యనిర్వహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ ఉపాధ్యక్షులు గొరిగె బాల మహేష్ కురుమ సలహాదారులు గొరిగె ఐలయ్య కురుమ ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ ప్రచార కార్యదర్శి కర్రె శ్రీనివాస్ కురుమ సంయుక్త కార్యదర్శి గొరిగే దేవేందర్ కురుమ కోశాధికారి శాగ పెంటయ్య కురుమ బండారి మంజుల కురుమ సోమ బాలమణి కురుమ బండ సురేష్ కురుమ నర్రి మహేందర్ కురుమ యువత అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ కురుమ ముత్యంగారి లత కురుమ మోటె నరసింహ కురుమ ప్రొఫెసర్ గవ్వల పోచయ్య కురుమ అసిస్టెంట్ ప్రొఫెసర్ కంకల ఎలేందర్ కురుమ కొల్లు బాల్ రాజు కురుమ ముత్యంగారి రవి కురుమ గొరిగే మహేష్ కురుమ బట్కిరి బీరప్ప కురుమ యువత సలహాదారులు గొరిగే ఐలేష్ కురుమ ముత్యంగారి రాజు కురుమ అధిక సంఖ్యలో కులజులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వీడాలి

## - అతిమయాత్ర మొత్తం లక్షల రూపాయలను బకాయిలు చెల్లించాలి - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్

కరీంనగర్ టౌన్,మే16(తెలంగాణ పత్రిక) కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నిర్లక్ష్యం వల్ల నగరంలో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. అతిమ యాత్ర ఒక్క రూపాయి పథకం ద్వారా నగర ప్రజలకు న్యాయం జరుగుతుంది.

స్థానికులై ఉండి ఎవరైనా మరణిస్తే ఒక రూపాయి పథకం ద్వారా మున్సిపల్ ద్వారా అతిమయాత్ర శవ దహనం చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్ నిరుపేదలకు మంచి ప్రాధాన్యత పథకాన్ని తీసుకొచ్చిన పథకం నగరంలో నిరుపేదలకు ఈ పథకం అందుతుంది కావాలని కరీం నగర్ మున్సిపల్ కమిషనర్ ఈ పథకానికి డబ్బులు ఇవ్వకుండా ఈ పథకం ద్వారా పనిచేస్తున్న ఎస్సీ కులాస్తులను అవమాన పరుస్తూ విచారణ పేరుతో గత రెండు సంవత్సరాలు నుండి లక్షల రూపాయలను నిలిపి వేయడాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండిస్తుంది వెంటనే అతిమయాత్ర నిర్వహిస్తున్న కార్మికులకు బకాయిలను చెల్లించి వారిని ఆదుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివ రాజ్ డిమాండ్ చేశారు.

లేకుంటే కమి షనర్ పైన మున్సిపల్ శాఖపై అధికారు లకు ఫిర్యాదు చేస్తామని. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఈయొక్క ప్రకటనలో తెలిపారు.




# కరీంనగర్‌కు న్యాయ కళాశాల మంజూరులో మంత్రి పొన్నం కృషి

## - బిజెపి సంబరాలు విడ్డూరం - బార్ కౌన్సిల్ ఆమోదంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసింది ఏమీ లేదు - కేంద్రమంత్రి హొదాలో బండి సంజయ్ దమ్ముంటే కరీంనగర్ కు.. లా యూనివర్సిటీ ని తీసుకురావాలని సవాల్ - లీగల్ సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 16:కరీంనగర్ కు న్యాయ కళాశాలను మంజూరు చేయడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎనలేనిదని స్టేట్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్ అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయ కళాశాలను మంజూరు చేయిస్తే బిజెపి నాయకులు తమ ఖాతాలో వేసుకోవడం విడ్డూరమన్నారు. న్యాయ కళాశాల మంజూరు విషయమై బార్ కౌన్సిల్ ఆమోదం పొందడంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రమేయం ఏమీ లేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బిజెపి నాయకులు శాతవాహన యూనివర్సిటీ ఎదుట కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ కి దమ్ముంటే కేంద్ర మంత్రి హొదాలో కరీంనగర్ కు లా యూనివర్సిటీని తీసుకురావాలన్నారు. ఎంపీగా, కేంద్రమంత్రిగా బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. విషయపరిజ్ఞానం లేని బండి సంజయ్ ని గెలిపించి తప్పు చేశామని కరీంనగర్ ప్రజలు బాధపడుతున్నారన్నారు. న్యాయ కళాశాల మంజూరు విషయంలో కృషిచేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి, వైస్ చైర్మన్ వడ్లూరి కృష్ణ, కన్వీనర్ కొత్తకొండ శంకర్, లింగంపల్లి శ్రీకాంత్ , కో కన్వీనర్ ఐతు సృజన్, న్యాయవాది తునికి పవన్ కుమార్, గౌతమ్, జేరిపోతుల మహేందర్, మురళి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులపై కక్ష సాధింపు చర్య కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి

## . సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్

శంషాబాద్ ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక..శంషాబాద్ మున్సిపాలిటీ ఆఫీస్ ముందు శుక్రవారం నాడు మున్సిపల్ కార్మికులు 20న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ను విడుదల చేసారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని,మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుడు మరణించిన వారికి ఇన్సూరెన్స్ గా పది లక్షల రూపాయలు చెల్లించాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను తీర్చుకోవడానికి 44 రకాల చట్టాలు ఇప్పుడు ఉన్నవి కానీ వాటిని అమలు చేయకపోగా కార్మికులపై కక్ష సాధింపుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ విధంగా 44 చట్టాలను 4 కోడ్ లుగా మార్చింది ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా 20 తారీకున అన్ని కార్మిక సంఘాలు పాల్గొని సమ్మె జరగబోతుంది 44 కార్మిక చట్టాలు కార్మికులకు అనుకూలంగా ఉండాలి లేదంటే కార్మికులు కేంద్ర ప్రభుత్వంపై ఈ నాలుగు కోడ్ లను రద్దు చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు జె సామెల్ మున్సిపాలిటీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ప్రవీణ్ సత్తయ్య యాదమ్మ రాణి సునీత తదితర కార్మికులందరూ పాల్గొన్నారు



# సంపాదకీయం

## ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి.కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యుసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి. సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డాఎం స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. నల్లచట్టాలను విధానం రద్దు చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయించుకున్నామోసి2 ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

## నిబద్ధత కలిగిన నాయకుణ్ణి

# కోల్పోయిన ఉప్పల్ ప్రజానీకం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 16 ( తెలంగాణ పత్రిక ) నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎంపీ ఇంఛార్జి క్యామ మల్లేష్ కురుమ, చిల్కానగర్ డివిజన్ లోనీ వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, రాజి రెడ్డి అభిమానులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను కేంద్రం మానుకోవాలి

### - పానుగంటి పర్వతాలు



శంషాబాద్ ప్రతినిధి మే 16 తెలంగాణ పత్రిక.. కార్మికుల వ్యతిరేక విధానాలను కేంద్రం మానుకోవాలని కార్మికుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు శుక్రవారం నాడు నాడు న్యూఢిల్లీలో లో జరిగిన సమావేశంలో తెలిపారు మే 20న జరుగబోయే సమ్మెను కొనసాగిస్తూ జూలై 9 వరకు విసృత ప్రచారం ఆందోళనలు, నిరసనలు, సమ్మెల విజయవంతానికి సిద్ధం కావాలని, జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. గతంలో కేంద్ర కార్మిక సంఘాల నిర్ణయం ప్రకారం యధావిధిగా మే 20న అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర, ప్రజా, రైతు సంఘాల కార్యకర్తలు, నాయకులు, అన్ని రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాలవారు మే 20న జరుగు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరారు. కేంద్ర కార్మిక సంఘాలు కోట్లాది కార్మికుల కొరకు 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు, ఇప్పటికే 27 సార్లు దేశవ్యాపితంగ సమ్మెలు చేసి 28వ సారి సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్న కార్మిక వర్గంపై, ఉగ్రవాదుల దాడులు, ఆకస్మిక చర్యల వలన దేశవ్యాపితంగా జరుగు సమ్మెను మే 20 నుండి జూలై 9 వరకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మే 20 నుండి మరింత సమర్థవంతంగా 4 లేబర్ కోడుల రద్దుకై దేశవ్యాపితంగా నిరంతర కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. దేశవ్యాపితంగా కార్మికులు, యూనియన్లు సార్వత్రిక సమ్మెకు తమ సన్నాహాలు మే 20 నుండి మరింత పట్టుదలతో కొనసాగిస్తూ కార్మికులలో, రైతులు, ప్రజలలో చైతన్యం తెచ్చి కార్మికులు జూలై 9న జరుగు దేశవ్యాపిత సమ్మె వరకు చైతన్యాన్ని నింపి భారీ విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లతో సంప్రదింపుల సమావేశాలు జరుపకుండ, కార్పొరేటు పెట్టుబడిదారుల మేలు కొరకు, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడుల అమలుకు యుద్ధం ఒక బూచిగ చూపెట్టి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అంతర్గతంగా అమలు చేయచూస్తున్న కేంద్రానికి తగిన బుద్ధి చెప్పేందుకు జూలై 9 నాడు జరుగుతున్న మరో దేశవ్యాపిత సమ్మె విజయవంతానికి కార్మికులు ఐక్యంగా కదిలి రావాలని, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి విధానానికి అండగా ఉంటు కార్మిక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం కేంద్ర కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, ఇండియన్ లేబర్ మహాసభలను జరిపి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గం చూపేవరకు నిరసనలు, సమ్మెలతో మరింత పట్టుదలతో కార్మికులు పోరాటాలలో పాల్గొని విజయవంతం చేయాలని పర్వతాలు కోరారు.

## భారతీయ జనతా పార్టీ మామడ

# మండల నూతన కార్యవర్గం ఎన్నిక



మామడ మండలం రిపోర్టర్ అనిల్ మే 16( తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ నూతన మామడ మండలం కార్యవర్గం ఎన్నికైన శుభ సందర్భంగా వారికి మండల అధ్యక్షులు భత్తుల రంజిత్ కుమార్ అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఆధ్వర్యంలో, బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మామడ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల అధ్యక్షులు అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టం బలోపేతం కోసం తమ వంతుగా పూర్తి స్థాయిలో కృషి చేయాలని తెలియజేశారు

ఉపాధ్యక్షులు

1) సుంచు శ్రీనివాస్
2) జక్కుల మల్లేష్
3) ఏలేటి చిన్నారెడ్డి
4) కర్రోల లక్ష్మి

- మండల ప్రధాన కార్యదర్శులుగా

1) కురుమ రవి
2) లక్క వెంకట రమణ

- కార్యదర్శులుగా

1) రావుల నరేందర్ రెడ్డి
2) శిలివేరే రాజేశ్వర్
3) తుడసం గోవర్ధన్
4) ఐలేని భీమారెడ్డి ,

45 ముండ్ల ఆశన్న, పీలి రవి, ఆడం భూమారెడ్డి, నూనెల గంగాధర్, కొర్రి రాజేశ్వర్, రూప్ సింగ్, రాములు పటేల్ కోశాధికారి పందిరి సురేందర్ .సభ్యులతో కూడిన జాబితాను విడుదల చేయడం జరిగింది నూతనంగా నియమితులైన సభ్యులందరికీ మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు

## మైక్రో ఫైనాన్స్ అప్పులు తీర్చలేక

# మనోవేదనతో యువకుడు మృతి

భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 16 (తెలంగాణ పత్రిక) మైక్రో ఫైనాన్స్ అప్పులు తీర్చలేక మనోవేదనతో యువకుడు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. భార్య రుచిత తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల కిరణ్ (35) సుతారి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితిల రీత్యా అతను ఇటీవలే ఐదు మైక్రో ఫైనాన్స్ సంస్థలకు సంబంధించిన వాటి ద్వారా మూడు లక్షల వరకు రుణం తీసుకున్నాడు. భార్యభర్తలిద్దరూ కూలి పని చేసుకుంటూ అప్పులు సకాలంలో తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో బిల్డింగు నిర్మాణం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిరణ్ చేయికి గాయం కావడంతో పది కుట్లు పడ్డాయి. అనారోగ్యం రీత్యా పనికి వెళ్లకపోవడం మైక్రోఫైనాన్స్ సంస్థలకు అప్పులు కట్టలేక ఎప్పుడు దిగులుగా ఉండేవాడని ఆమె తెలిపింది. భర్త బాధను చూడలేక కుటుంబ సమస్యలను తీర్చడం కోసం బుధవారం నాడు రుచిత తన తల్లి ఇంటికి వెళ్ళింది. గురువారం నాడు పనికి వెళ్లిన కిరణ్ తన భార్య రుచిత కు ఫోన్ చేసి టెన్షన్ అవుతుందని చెప్పాడు. శుక్రవారం ఉదయం ఆమె ఫోన్ చేసినప్పటికీ రెస్పాన్స్ కాకపోవడంతో ఇరుగు పొరుగు వారికి సమాచారం అందించగా కిరణ్ మంచంపై విగత జీవిలాగా కనిపించాడు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన దంపతుల్లో



కుటుంబ యజమానిని కోల్పోవడంతో చిన్నారులైన ప్రజ్ఞ, నైనికలను చూసి కాలనీవాసులు కంటతడి పెట్టారు. కిరణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

## నేడు కొండాపూర్ మండలంలో ముగ్గురు మంత్రుల పర్యటన



సంగారెడ్డి మే 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ, ఈనెల 17వ తేదీన పర్యటిస్తారని టీపీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అధికారులు పార్టీ నాయకులు కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని కోరారు. ప్రతి గ్రామాల్లో వివిధ గ్రామాల్లో పర్యటించి భూభారతి ఎలా చేసుకోవాలి పనులు ఏమిటి అని అంశంపై వారు తెలుపుతారని ఆమె తెలిపారు. తెలియని పల్లె పట్టణాలకు కూడా గురించి పర్యటించి తెలపడం మంత్రుల ప్రాముఖ్యతని ఆమె తెలిపారు.

## భారత త్రివిధ దళాల విజయ ప్రతీక తిరంగా ర్యాలీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 16 ( తెలంగాణ పత్రిక )సుందర కశ్మీరాన్ని భరతమాత నొసటన నెత్తుటి సిందూరంగా మార్చిన ఉగ్రవాదాన్ని అంతం చేయాల్సిందేనని 140 కోట్ల గొంతులు ఏకస్వరంతో నినదించిన సమయంలో భారత త్రివిధ దళాల అసమాన ప్రతిభను చాటుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర మూకల పీచమనిచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సైనికులకు మద్దతుగా పార్టీలకు అతీతంగా రేపు సాయంత్రం 5 గంటలకు ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించబోతున్న తిరంగా ర్యాలీని వేలాదిగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నారు,

## విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలి



సంగారెడ్డి మే 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శుభ పద్ధతిలో బోధించాలని జాయింట్ డైరెక్టర్ రమణకుమార్ తెలిపారు. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి లోని డిఆర్పిల శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన కల్పించేందుకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రశాంతంగా అర్థమయ్యేలా విద్యా బోధన చేపట్టడం ఎలా అని ఆయన ఉపాధ్యాయులకు అందరికీ నైపుణ్యత పెంచేందుకు అవగాహన కల్పించేందుకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినందున వారికి తెలియజేశారు. ఇలాంటి శిక్షణ కేంద్రాలు పెట్టి మరీ మరీ చెప్పడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించే మార్గం నేర్చుకోవాలని ఆయన సూచించారు.

## జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్ కు ఆర్థిక సహాయం అందజేత

మహబూబాబాద్ మే16(తెలంగాణ పత్రిక):సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్ పాషా సతీమణి ఇటీవల మృతి చెందడంతో తోటి విలేఖరులు మరియు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూ డబ్ల్యూ జే హెచ్ 143) సంఘం బాధ్యులు మానవతా దృక్పథంతో గౌస్ పాషా కూ మనో ధైర్యాన్ని అందించి, మద్దినేని గుట్టయ్య , గాడిపెల్లి శేఖర్, నల్లకుంట్ల కరుణాకర్ , నీరుటి లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు , పద్మం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తేజవత్ శ్రీను , గంధసిరి వెంకన్న , నవీన్ కుమార్ , పల్లె శ్రీనివాస్ , తప్పేట్ల రాజు , గుంటి శ్రీధర్, ఉమ్మగాని మధు , మద్దెల శ్రీను , ఇండ్ల మహేష్ సహచర మిత్రులంతా ఆర్థిక సహాయం 10500 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీ యూ డబ్ల్యూ జే హెచ్143 సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య మాట్లాడుతూ మన కుటుంబ సభ్యులైనా తోటి జర్నలిస్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆ వ్యక్తి కి మనమందరం అండగా ఉన్నాం అనే మనో ధైర్యాన్ని ఆచరణ ద్వారా చూపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూఖ్య మోహన్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లావుడ్యా మనోహర్ చౌహన్, సీనియర్ పాత్రికేయులు దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు



డోర్నకల్ మే 16(తెలంగాణ పత్రిక) అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, అలాగే రాజీవ యువ వికాస్ పథకం కల్పించాలని కోరుతూ శుక్రవారం మరిపెడ మండలం కేంద్రంలోని ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ లో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..,అర్హులైన జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మండల అధ్యక్షులు గుంటి సురేష్, ఐజేయు దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో- కన్వీనర్ బేతమల్ల సహదేవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పూర్ణచంద్రరావు, ఐజేయు మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య,సీరోలు మండలం ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న,కోశాధికారి చల్ల వేణు,జర్నలిస్ట్ నాయకులు పొన్న బోయిన వెంకన్న, బాలు నాయక్ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న దూడలు పట్టివేత: వంగర ఎస్సై దివ్య



భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 16, (తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని రాంనగర్ బస్టాండ్ సమీపంలో శుక్రవారం ఉదయం వంగర పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న దూడలను పట్టుకున్నారు. ఎస్సై దివ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హుస్నాబాద్ వైపు నుండి వస్తున్న మహేంద్ర బొలెరో ట్రాలీ (TS 02 UD1852)ని తనిఖీ చేయగా 3 దూడలను బక్రీద్ పండుగ సందర్భంగా దూడలను కోసి అధిక ధరలకు మాంసం అమ్ముకొని ఎక్కువ లాభాలు పొందవచ్చనే ఉద్దేశంతో దూడలను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా దూడలను తరలిస్తున్న Md జాఫర్, R/O జమ్మికుంట, ఇబ్రహీం, R/O జమ్మికుంట, కనకం సదానందం R/O జమ్మికుంట, డ్రైవర్ ఈ నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్య చెప్పారు. దూడలను ధర్మసాగర్( ముప్పారం) గోశాలకు తరలించిన్నట్లు ఎస్సై తెలిపారు. కాగా పశువులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన ఎస్సై దివ్య, ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ హేమలత, కానిస్టేబుళ్లు రమేష్, రాజు లను సీఐ రమేష్ గౌడ్ అభినందించారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం:బిజెపి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 16:రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ కో కన్వీనర్ ప్రబారి ఆడెపు రవీందర్ హాజరయ్యారు ఈ సమావేశంను ఉద్దేశించి మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు అందరం మమేకమై కలిసికట్టుగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు ముఖ్య అతిథి ఆడెపు రవీందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసే విధంగా అడుగులు వేస్తుందని దానికి ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రజలలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసి దిశగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు వెళ్లాలని ఈనెల 22 తేదీన నిర్వహించనున్న హిందూ ఏక్తాయా త్రలో పెద్ద ఎత్తున పాల్గొనెల ప్రతి ఒక్కరు చొరవ తీసుకొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా మండల గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం

దుబ్బాక ప్రతినిధి, మే16(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.నాగభూషణం ఉపాధ్యాయ బృందంతో కలిసి శుక్రవారం రాజక్కపేట, ఎల్లాపూర్ లో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగభూషణం మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వతరగతి నుండి 10వ తరగతి వరకు పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన జరుగుతుందన్నారు.ఇటీవలే వెలువడిన పది ఫలితాలలో పాటశాల శతశాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు.పాఠశాలలో6 నుండి 10 తరగతులలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరి విద్యా బోధన అవకాశాలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, మధు, శ్రీనివాస్, యాదగిరి, అంజిరెడ్డి, ఆనంద్, తిరుపతి గ్రామ ప్రజలు రాజు, బిక్షపతి, కిషన్, కవిత, మమత, వెంకటేష్, స్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలి

### సింగరేణి జిఎం పర్సనల్ కు స్ట్రైక్ నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు



సుజాతనగర్ మండలం మే 16(తెలంగాణ పత్రిక) కార్మిక చట్టాల స్థానంలో అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేసే లేబరకోడ్ లను నిలిపివేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని,కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పని గంటలను పెంచాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న ఒక్కరోజు సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నాడు సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో జనరల్ మేనేజర్ పర్సనల్ శ్రీమతి కవిత నాయుడు కు స్ట్రైక్ నోటీస్ ను ఏఐటియుసి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సహాయ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పోరాడే హక్కును,యూనియన్ పెట్టుకునే హక్కును హరించేవేయడం సరికాదని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అప్పటివరకు ఐ పవర్ కమిటీ వేతనాలు లేదా రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవోలను విడుదల చేసి తక్షణమే వేతనాలను పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాలి క్వార్ టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని,తక్షణమే ఈఎస్ఐను అమలు చేయాలని,చేస్తున్న పని ఆధారంగా హైలీ స్కిల్డ్, స్కిల్డ్,సెమిస్కిల్డ్ వేతనాలను చెల్లించాలని, సీఎంపిఎఫ్ పాసుబుక్కులను అప్డేట్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పిట్టల రామచందర్,కే నరసింహారావు,గుర్రం శ్రీను,సిహెచ్ శ్రీను, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీతో

# రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

### స్థానిక ఎమ్మెల్యే తో కలిసి సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ( తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఉన్న గోడౌన్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తోకలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతులకు సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రైతులకు 50% రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే వానాకాలం పంట కోసం 51 సేల్స్ పాయింట్ వద్ద ఆన్ లైన్ ద్వారా విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మన పెద్దపల్లి జిల్లాలో 6 వేల క్వింటాల్లో జీలుగ , 600 క్వింటాళ్ల జనుము విత్తనాలు సబ్సిడీపై పంపిణీ కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. జీలుగ 30 కేజీల బస్తా పై 7125 రూపాయల, జనుము 40 కేజీల బస్తా పై 6275 రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.పంట మార్పిడి లో భాగంగా పచ్చిరొట్ట ఎరువులను పెంచడం సేంద్రియ వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం అని నేల సారాన్ని పెంపొందించడంలో సహాయ పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయ రమణారావు మాట్లాడుతూ, రైతులకుపచ్చి రొట్టె జీలుగుజనుము విత్తనాలు సబ్సిడీ పై గతం కంటే పెద్ద ఎత్తున ముందస్తుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగంచేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.వ్యవసాయ శాస్త్రజ్ఞులు పెద్ద ఎత్తున రైతులకు నేరుగా ఆధునిక సాగు పద్ధతుల పై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు నాణ్యమైన పంట పండే విధంగా భూముల సారం కోల్పోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యల పై శాస్త్రజ్ఞులు గ్రామాలకు పంపే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రతి మండల కేంద్రంలో రైతులకు భూసారం కోల్పోకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిని పరామర్శించిన బి.ఆర్.ఎస్ పార్టీ కల్లూరు యూత్ అధ్యక్షులు




కల్లూరు, మే 16, (తెలంగాణ పత్రిక)కల్లూరు మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ ఇటీవల హైదరాబాద్ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడిన పట్టాభిరామ్ హైదరాబాదులో గల ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం కల్లూరు మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ పట్టాభి రామ్ నీ తన నివాస గృహము అయిన లింగాల గ్రామానికి బిఆర్ఎస్ కల్లూరు మండల ముఖ్య నాయకులతో చేరుకుని పట్టాభిరామ్ ను రోడ్డు ప్రమాదం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని అటు పిమ్మట పట్టాభిరామ్ కారు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టాభి త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో త్వరగా ప్రజా క్షేత్రం లోకి మళ్ళీ రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటమనేని వెంకటేశ్వరావు, బోబోలు లక్ష్మణరావు, కొరకొప్పు ప్రసాద్, మేకల కృష్ణ, నందిగామ ప్రసాద్, షేక్ కమ్లి, ఉబ్బన వెంకటరత్నం, కిరణ్ కుమార్, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, దార్ల నరసింహ రావు, శంకర్ రావు, కళ్యాణ్, కిషోర్, మౌర్యచంద్ర, ఖమ్మంపాటి రమేష్, సయ్యద్ రావూఫ్, మోర్తాల పిచ్చిరెడ్డి, శ్రీరంగం నాగిరెడ్డి, రామిరెడ్డి, శిరసాని రాజు, శ్రీకాంత్, నాగేశ్వరరావు, చారుగుం డ్ల సందీప్, దొడ్డపునేని రవి, పురుషోత్తం, కె పావనం, హనుమంత్ రావు, ఇర్ఫాన్, పట్టాభిరామ్ ప్రధాన అనుచరులు నలజాల హరీష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డెంగ్యూ నుంచి ప్రాణాలను రక్షించడం జాతీయ డెంగ్యూ దినోత్సవం



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాపర్/ తల్లాడ ( మే 16) ప్రతి సంవత్సరం మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పాటిస్తారు. ప్రతి సంవత్సరం డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతున్నందున, ఈ ఆరోగ్య దినోత్సవం అవగాహన పెంచడం, నివారించడం మరియు అనారోగ్యాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.డెంగ్యూ జ్వరం వ్యాప్తిని నియంత్రించడంలో డెంగ్యూ లక్షణాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత ప్రభావవంతమైన సాధనాల్లో ఒకటి. తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ర్యాలీ. నిర్వహించారు డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాల, వ్యాధి రావటానికి కారణాలు మరియు డెంగ్యూ వ్యాధి నిర్మూలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించడం జరిగినది . ఈ డెంగ్యూ వ్యాధి మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలలో ఉండే టైగర్ దోమ లేదా మచ్చల దోమ కాటు వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది కావున డెంగ్యూ వ్యాధిని నిర్మూలించాలి అంటే మన ఇంటి పరిసరాలలోని పాత టైర్లు సీసాలు జాడీలు వాడని రోడ్డు పాత కూలర్లు పూల కుండీలు మొదలైన వాటిలోని నీటిని తొలగించాలి. ఈ నీటిలోనే డెంగ్యూ వ్యాధిని కలగజేసే టైగర్ దోమ లేదా మచ్చల దోమ వృద్ధి చెందుతుంది.మన ఇంటి పరిసరాలలోని పాత టైర్లు కొబ్బరి బోండాలు సీసాలు మొదలైన వాటిలో అన్ని నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి మరియు ప్రతి శుక్రవారం డ్రైడే ను పాటించినట్లయితే ఈ యొక్క దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, డాక్టర్ నీలిమ హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ పెద్ద పుల్లయ్య కమల భద్రమ్మ ఝాన్సీ లక్ష్మి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు

## భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి కలెక్టర్



సంగారెడ్డి మే 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ పర్నిది..... భూ భూభారతి సదస్సులో వచ్చినటువంటి దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. కొండాపూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. భూభారతి అంటే భూముల యొక్క పరిష్కారం ఎవరి పేరు మీద ఎవరికి పడదు అలాంటివి కొన్ని పరిష్కరించే పద్ధతులు ఉంటాయని అందరికీ తెలిసిన విషయమే కాబట్టి మీరు వాటిని నిర్లక్ష్యం చేయవద్దని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు సమావేశంలో తాసిల్దార్ అశోక్ ఆఫీసు యజమానులు పాల్గొన్నారు.

## అంజన్న స్వామి మాల వేసుకుని కొండగట్టు పాదయాత్ర లో విషాదం





గంగాధర (తెలంగాణ పత్రిక మే 16) :గంగాధర గర్శకుర్తి గ్రామానికి చెందిన కొండి శ్రీనివాస్ గురువారం రాత్రి సుమారు 8 గంటలకు గర్శకుర్తి గ్రామంలో అంజన్న ఆలయంలో దర్శనం చేసుకుని నేను మళ్లీ వస్తా పాద యాత్ర కు వెళుతున్న ఆనందంగా స్వాములకు చెప్పి పాదయాత్ర ప్రారంభించేను కొండి శీను ఇస్లాంపూర్ దగ్గరికి చేరుకునేసరికి, వెనక నుండి పూడూరు వెళ్తున్న బైకు (నంబంY T S 21G 5593)పైన ఇద్దరు వ్యక్తులు కాసాని గణేశ్, రాజు అతివేగంతో కొండి శీను ను వెనక నుండి బైక్ గుద్దడం వల్ల ఎగిరి చెట్ల పొదల్లో పడిపోయాడు పక్కనే ఉన్న మాల వేసుకున్న స్వాములు అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు, కాసాని గణేష్, రాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, దీనిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు

## కన్నుల పండుగగా కొనసాగుతున్న శుక్రవారం ప్రసాద వితరణ..

### అమ్మ ఫౌండేషన్ - మల్లారెడ్డిపల్లి..



వీణవంక ప్రతినిధి, మే16( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వారం 13వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేయుచున్నవారు.మందాటి అరుణ –లక్ష్మారెడ్డి దంపతులు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ... ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుంది. పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజల్ గ్లాసులు గాని వాడకుండా మోదుగు ఆకులలో భోజనం వడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేశారు. ఈ చక్కటి కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి మాకు సహకరించాలని కోరినారు.అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు భజననిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత గ్రామాలే లక్ష్యం

నంగునూరు, మే 16 (తెలంగాణ పత్రిక): టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీబి అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్కటూర్, ముండ్రాయి, రాజగోపాలపేట, పాలమాకుల గ్రామాల్లోని టీబీ విజేతలను శుక్రవారం కలిసి మాట్లాడారు. క్షయ నివారణకు అన్ని రకాల మందులు లభిస్తున్నాయని తెలిపారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నయం చేయవచ్చు అని చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే ప్రతి ఒక్కరూ తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల వ్యాధి నిర్ధారణ అవుతుందన్నారు. వెంటనే టీబీ మందుల కోర్సును వాడితే ప్రాథమిక దశలోనే నివారించవచ్చునని వివరించారు. క్షయ వ్యాధిని జయించిన వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. టీబి వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ అభిమానంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మందులను క్షయ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని వైద్య సిబ్బందిని కోరారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

## తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి



పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ( తెలంగాణ పత్రిక) : యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గని బ్యాగ్, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని,వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డివిస్ చౌహన్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని,హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



## మంత్రుల కాన్వాయిని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నాయకులు...





నిర్మల్ జిల్లా లోకేశ్వరం -కుంటాల మే 16 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లో భాగంగా జిల్లాలోని కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయటంతో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క(అనసూయ)ల కాన్వాయ్ ని బిఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయకర్తలు లోలం శ్యాంసుందర్, కిరణ్ కొమ్రేవార్ ల ఆధ్వర్యంలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని నర్సాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలోని రైతన్నలు కన్నెర్ర చేస్తున్నారన్నారు. అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రాష్ట్రం దివాలా తీసింది అంటూ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపింది అన్నారు. రాష్ట్రంలో కనీసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయకుండా రైతులను గోసపెడుతున్నారని విమర్శించారు. శాంతియుతంగా రైతుల సమస్యలను మంత్రులకు వివరించడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇకనైనా కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

## రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా కాలువ మరమ్మత్తులు చేయండి

### - నీటి పారుదల శాఖాధికారులతో ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి, మే 16, (తెలంగాణ పత్రిక)నియోజకవర్గ పరిధిలోని రైతులు ఇబ్బందులు పడకుండా, రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా కాలువ మరమ్మత్తులు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారామా ప్రాజెక్ట్ డిస్టిబ్యూటీరి ప్యాకెజ్ 6 కింద మొత్తం 35 డిస్టిబ్యూటీరి ఛానల్స్ ఉన్నాయని, అందుకు గాను మొత్తం 758 ఎకరాలు భూమి అవసరం ఉంటుందని, ఇప్పటికే తమ ప్రాంత రైతులు సింగరేణి, సీతారామ, గ్రీన్ ఫీల్డ్ హైవే, ఎన్.టి.ఆర్ కాలువ తదితర ప్రాజెక్టులకు భూములిచ్చి ఉన్నారని మరల భూములు ఇవ్వకుండా పాత డిస్టిబ్యూటర్ లను, ఓల్డ్ ఛానల్స్ ను రిపేర్ లు చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం కు రూ.200 కోట్లు వ్యయం తగ్గుతుందని ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. సత్తుపల్లి ప్రాంతం లో ఎన్టీఆర్ కెనాల్ కింద కట్టుకాలువలు, ఓల్డ్ డిస్టిబ్యూటీరి ఛానల్స్ ఉన్నాయని, వాటినే పునరుద్దరించి రైతుల వ్యవసాయానికి నీటిని అందించినట్లయితే రైతులకు మేలు జరుగుతుందని, ఈ విషయంపై గత అసెంబ్లీ సమావేశం లో ప్రభుత్వం కు వివరించానన్నారు. ఈ సమస్య పై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ ,ఉప ముఖ్యమంత్రి బట్టి,వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల, రెవిన్యూ మంత్రి వర్యులు పొంగులేటికి మరియు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందించి, సమస్య ను వివరించామన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు పలు విషయాలను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకురావటంతో పాటు పరిస్థితులను వివరించారు. సత్తుపల్లి కల్లూరు మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు , భాగం నీరజా చౌదరి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు ఎస్ ఈ వాసంతి, శ్రీనివాస్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,మరియన్న డూప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా వృత్తిదారుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి...

**- పోతిరెడ్డిపల్లి లో గాయపడిన బండి శ్రీనివాస్ గౌడ్ కు పరామర్శ..- రెండు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలి...సర్వాయి పాపన్న మోకుదుబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవసాయ అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్...**

వీణవంక ప్రతినిధి, మే16( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బండి శ్రీనివాస్ గౌడ్ అనే గీతా వృత్తిదారుడు తాటిచెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం అతని స్వగ్రామం పోతిరెడ్డిపల్లిలో గ్రామంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ పరామర్శి%శీ%చారు. అనంతరం వీరస్వామిగౌడ్ మాట్లాడుతూ.. నిరుపేద గీతా వృత్తి దారుడైన బండి శ్రీనివాస్ గౌడ్కు అబ్కారీ శాఖ ద్వారా ఎక్సగ్రేషియా రావటానికి కృషి చేస్తానని కరీంనగర్ జిల్లా అబ్కారీ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. పలు గీతావృత్తిదారుల సమస్యలపై వీరస్వామిగౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పాలకులు మారితే తమ బతుకులు మారుతాయని కలలుగన్న కల్లుగీత వృత్తిదారులకు ప్రభుత్వం నుంచి ఆదరణ లభించటంలేదని దాదాపుగా గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో ఎంతో మంది చనిపోయారని చాలా మంది గాయపడ్డారని కొందరు గాయపడి మంచానికే పరిమితం అయ్యారని ప్రభుత్వం వెంటనే ఎక్సగ్రేషియా విడుదల చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు. గత ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలు పట్ల అధికారపార్టీకి చిత్తశుద్ధిలేకుండా పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సంక్షేమ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యమే చూపుతున్నదని దీంతో ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా బతుకుదెరువు కోసం తాటిచెట్లు ఎక్కి కుటుంబాల్ని పోషించుకుంటున్న వారి జీవనం రోజురోజుకూ ప్రశ్నార్థకమౌతుందని గత సర్కార్ తమను పట్టించుకోలేదని అందుకే గద్దె దింపి ఇంటికి సాగన%శీ%పారని కొత్త ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశపడిన వారికి నిరాశే ఎదురవుతున్నదని వీరస్వామి గౌడ్ అన్నారు. సుమారు ఐదు లక్షల కుటుంబాలు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని ఏ వృత్తిలో లేని ప్రమాదాలు ఒక్కగీత వృత్తి దారులకే ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో గీత వృత్తిదారుల కోసం సర్కార్ చేపట్టిన చర్యల్ని ఓసారి పరిశీలిస్తే ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా కలుగుతుందని



ఎందుకంటే వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును ప్రారంభించి మిగతా ఏఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని గత సంవత్సరం జులై 14న రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్లోని లష్కర్ గూడాలో గీత వృత్తిదారులతో సభ నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం విడుదల చేసి అనేక హామీలిచ్చారని మాటలు తప్ప చేతలులేవని గారడి మాటలతో కాలం వెళ్లా దిస్తున్నారని కాటమయ్య రక్షణ కవచాన్ని అందరు గీతా వృత్తిదారులకు తక్షణం అందించి ప్రాణాలు కాపాడాలని వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ 11నెలల కాలంలో పదివేల మందికి ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి రక్షణ కవచాన్ని పంపిణీ చేశారు. ఇంకా పదివేల మందికి మంజూరు చేశారు ఇది మంచి విషయమే కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు రెండు లక్షల 50 వేల మంది గీతవృత్తిదారులు ఉన్నారు. కొన్ని గ్రామాలకు అసలు రక్షణ కవచాలు ఇంతవరకు అందలేదని,వచ్చిన గ్రామాలకు ఒకటి రెండు మాత్రమే ఇచ్చి చేతులుదులుపుకున్నారని,మరి మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి వారు రక్షణ కవచాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. అయితే ఈ మధ్య కాలం లోనే 35 మంది గీత కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి చనిపోయారు. ముందే రక్షణ కవచం ఇచ్చి ఉంటే బతికేవారు కదా కుటుంబాలు కూడా రోడ్డున పడెవి కాదు కదా అని వీరస్వామిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎన్నికల ప్రణాళికలో వృత్తిలో ప్రమాదవశాత్తు చనిపోయినవారికి వికలాంగులైన వారికి నెలరోజులలోపు ఎక్స్గ్రేషియా చెల్లిస్తామని పరిహారాన్ని కూడా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారని హామీ హామీగానే మిగిలిపోయిందని మాములుగా దెబ్బలు తలిగిన వారికి 10 వేలు కాకుండా 2 లక్షలు వరకు పెంచి ఇవ్వాలని వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఎక్సగ్రేషియా అందక బాధిత కుటుంబాలు కుటుంబ పోషణకు కూలీపనులు చేసుకుంటూ బతుకులీడు స్తున్నారని గత సంవత్సరం జులైలో జరిగిన సభలోనే ముఖ్యమంత్రి ఈ డబ్బులు ఇప్పుడే విడుదల చేస్తామని చెప్పారని 11 నెలలు గడుస్తున్నా ఆచరణకు నోచుకోలేదంటే గీతవృత్తిదారులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తు%శీ%దన్నారు. అలాగే వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం దహనసంస్కారాల కోసం రూ.25వేలు గాయాలైనవారికి రూ.15వేలు బడ్జెట్ లేదనే పేరుతో నిలిపేశారని తక్షణమే బడ్జెట్ రిలీజ్ చేసి ఆదుకోవాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విజ్ఞప్తి చేసారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా పథకాలు పెట్టకపోగా ఉన్న సాయాన్ని కూడా అర్థంతరంగా నిలిపివేశరని వీరస్వామి గౌడ్ విమర్శించారు. వెంటనే మంత్రి పొన్నం ఆర్థిక సాయాన్ని పునరుద్ధరించాలని గౌడ గీతావృత్తిదారుల కుటుంబాలు కోరుతున్నాయి. గీతా వృత్తిదారున్ని పరామర్శించిన వారిలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము జిల్లా కార్యదర్శి రాపర్తి నాగార్జునగౌడ్, గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు పూదరి శ్రీనివాస్ గౌడ్, విలాసాగర్ గౌడ సంఘము అధ్యక్షులు సిరిసెటి ఓదెలు గౌడ్, గ్రామ గీతా వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్గ పోటీ చేస్తున్న మర్రి ప్రకాష్ రావు






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 16):- తొలిసారిగా రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ మెంబర్గ పోటీ చేస్తున్నారు మర్రి ప్రకాష్ రావు ని గెలిపించాలని కోర్టులో ప్రచారం చేయటానికి వచ్చిన జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి కోర్ట్ ప్రాంగణంలో మర్రి ప్రకాష్ కి ఓటు వేయాలని ప్రచారం చేశారు వారు మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు బడుగు బలహీన వర్గాలనుంచి కష్టపడి చదువుకొని అంచలంచెలుగా ఎదుగుతూ ఈరోజు రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ మెంబర్గా పోటీ చేస్తున్న మరి ప్రకాష్ రావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

## పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ప్రతినిధి మే 16 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలుచేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి. హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లోఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపాల్గొన్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని,నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందన్నారు. భారత దేశంలోయువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు,ఐఆర్పీలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయల మున్సిపాలిటీ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కొట్టేయాలనే ప్రయత్నం చేసిన వ్యక్తి అరెస్టు

## మున్సిపల్/ప్రభుత్వ భూములను ఆక్రమించే కబ్జాదారులు - ఖబర్దార్

తెలంగాణపత్రిక–బోథ్ ఆర్సీ– మే 16 :– మున్సిపాలిటీ భూమికి అక్రమ దస్తావేదులు సృష్టించి, నివాసముంటున్నట్టుగా ధ్రువీకరించి, నకిలీ పత్రాలు సృష్టించిన నిందితుడు. అక్రమ పద్ధతిలో హౌస్ నెంబర్ కేటాయించి రిజిస్ట్రేషన్ కు సహకరించిన మున్సిపల్ సిబ్బందిపై విచారణ. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇద్దరిపై కేసు నమోదు, అరెస్టు, విచారణ. వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

నిందితుల వివరాలు

ఎ1) సయ్యద్ షాబుద్దీన్ ఎస్/ఓ మఖాన్ జి, భుక్తాపూర్.(పరారీ)

ఎ2 ) మహమ్మద్ అక్రమ్ ఎస్/ఓ ఇస్మాయిల్ ఆర్/ఓ భుక్తాపూర్.(అరెస్ట్)

వివరాల ప్రకారం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపే దిశగా అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే దిశగా కృషి చేస్తున్న సందర్భంలో ఆదిలాబాద్ పట్టణంలోని నిందితుడు ఎ2 అక్రమ్ భుక్తాపూర్ నందు గల మున్సిపాలిటీ ఖాళీ స్థలాన్ని ఆక్రమించాలని దురుద్దేశంతో తన బంధువైన సయ్యద్ షాబుద్దీన్ పై అక్రమ దస్తావేజులు సృష్టించి మున్సిపాలిటీ ద్వారా 35 సంవత్సరములుగా నివసిస్తున్నాను అంటూ అక్రమ పద్ధతిలో హౌస్ నంబర్ ను తీసుకొని రిజిస్ట్రేషన్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ అధికారులు అతనిపై ఫిర్యాదు చేయగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో అతనిపై క్రైమ్ నెంబర్ 96/25తో అండర్ సెక్షన్ 329 (3), 318 (4), 336 (3), 340 (2) బిఎన్ఎస్ సెక్షన్లతో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అక్రమ పద్ధతిలో నకిలీ దస్తావీజులు సృష్టించి మున్సిపాలిటీ స్థలాన్ని కాజేయాలని దురుద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ బుక్తాపూర్ నందుగల 469.44 స్క్వేర్




యాడ్స్ మున్సిపాలిటీ స్థలం నకు హౌస్ నెంబర్ 6–6–36/2/1 కేటాయించడం జరిగింది, మున్సిపాలిటీ సిబ్బంది పాత్ర పై పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని ఒకవేళ మున్సిపాలిటీ సిబ్బంది పాత్ర తేలినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ప్రభుత్వ మరియు మున్సిపాలిటీ భూములను కబ్జా చేయాలని ఆక్రమించాలని అక్రమ పద్ధతులలో రిజిస్ట్రేషన్ చేయించుకునే వారి పై ఖబర్దార్

అంటూ ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. వీరందరిపై కఠినమైన నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసులను నమోదు చేస్తూ, పిడి ఆక్ట్ నమోదుకు సైతం వెనుకాడబోదమని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జాదారుల చర నుండి ప్రభుత్వ భూములను విడిపించడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందంటూ దానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

## - క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ టౌన్,మే16(తెలంగాణ పత్రిక)మత్తుపదార్థాలు,మాదకద్రవ్యాలను యువత దూరంగా ఉండాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. “మత్తు వదలరా మిత్రమా” అనే శీర్షికతో యువతకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో యువజన కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ను ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,మత్తుపదార్థాలను వాడకం వల్ల బంగారు భవిష్యత్తును కొందరు యువకులు నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తును తీర్చుదిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంటుందని, ఇప్పటికైనా యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా సన్మార్గం ఎంచుకొని భవిష్యత్తునుతీర్చిదిద్దుకోవాలని, తద్వారా తల్లిదండ్రుల కోరికలను సాకారం చేసిన వారవుతారన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడలు దేహ దారుఢ్యానికి మానసిక దృఢత్వం పెరుగుతుందన్నారు. క్రీడా స్ఫూర్తిని కలిగింపజేయడమే కాకుండా క్రమశిక్షణ, నియమశీలత వంటి మంచి లక్షణాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంపై సమాజంలో అవగాహన పెంచడమే కాకుండా యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహణకు పూనుకోవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. టోర్నీ నిర్వాహకులు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు మాట్లాడుతూ మొదటి బహుమతి గా 33,333 రూపాయలు, రెండవ బహుమతి గా 22,222 రూపాయలు నగదు అందజేస్తామన్నారు. మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ టోర్నమెంట్ ను ఈనెల 20న ఎల్ ఎం డి లోని జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లిశ్రీకాంత్,మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తొర్తి అరవింద్, ఎల్లపల్లి సిద్ధార్థ్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో

# జోరుగా వరి ధాన్యం కొనుగోళ్లు

## - రాష్ట్రంలో తృతీయ స్థానం-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, మే 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో 2024–25 రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జోరుగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 62830 మంది రైతుల నుండి 776 కోట్ల విలువైన 3.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ తో రాష్ట్రం లో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానం లో నిలిచిందనీ తెలిపారు. దీంట్లో 1.62 మెట్రిక్ టన్నుల దొడ్డ రకం, 1.73 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని. ఇప్పటి వరకు 44495 మంది రైతులకు గాను 660 కోట్ల వరకు డబ్బులు చెల్లింపులు కూడా పూర్తయ్యాయనీ తెలిపారు. గతేడాది పోలిస్తే అనగా రబీ 2023–24 ఇదే సమయానికి 50040 రైతుల నుండి 2.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగా, అదేవిధంగా ఆ క్రిందటి ఏడాది అనగా రబీ 2022–23 సీజన్ లో 30264 రైతుల వద్ద నుంచి 1.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను కొనుగోలు చేశామన్నారు. గత రెండు సీజన్ లతో పోలిస్తే ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్ళు, రైతులకు చెల్లింపులు 40% అధికంగా చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సన్న రకం ధాన్యం అమ్మిన 18570



మంది రైతులకు బోనస్ చెల్లింపులకు రూ.73.96 కోట్లు ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. అలాగే రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే క్రమములో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు,

## కల్లూరు బస్టాండులో

# ప్రయాణికుల మర్యాద దినోత్సవం

## - ప్రయాణికులకు ఆర్టీసీ కీ చైన్లు, గులాబీలు అందజేసిన ఆర్ ఎం సరిరామ్ - ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ హర్షనీయం

కల్లూరు మే 16 (తెలంగాణ పత్రిక)మర్యాద దినోత్సవం(కర్టసిడే )సందర్భంగా శుక్రవారం కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరాం, గులాబీపూలు, ఆర్టీసీ ఎంబ్లంతో కూడిన కీ చైన్లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారి మన్ననలు పొందాలని కోరారు. ప్రయాణికులే సంస్థకు మూలాధారమని వారి పట్ల మర్యాదగా ప్రవర్తించడం మన బాధ్యత అని ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం కర్టసి డే పురస్కరించుకొని సత్తుపల్లి డిపో పరిధిలో ఉన్న కల్లూరు బస్టాండ్ నందు ప్రయాణికులు అందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని అందుకు దాతలు ప్రతి సంవత్సరం ముందుకు రావడం చాలా సంతోషకరమని అన్నారు. శుక్రవారం ఖమ్మం రీజియన్ పరిధిలోని ఖమ్మం, మధిర, సత్తుపల్లి, భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం డిపోలలో డిపో మేనేజర్ల ఆధ్వర్యంలో కర్టసి డే జరుపుతున్నట్లు ఆయన మర్యాదపూర్వక ప్రవర్తనతో ఎంతటి సమస్యనైనా అధిగమించవచ్చునని ఆర్టీసీ ఉద్యోగులు తప్పనిసరిగా ప్రయాణికుల పట్ల



మర్యాదగా ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు కల్లూరు బస్టాండులో గత నాలుగు సంవత్సరాలుగా వేసవిలో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి 90 రోజులపాటు ఉచితంగా దాతలు మజ్జిగ పంపిణీ చేయడం హర్షనీయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ ఆర్ఎం, ఓయం మల్లయ్య, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలి

### - మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

మహబూబాబాద్ మే16 (తెలంగాణ పత్రిక):శుక్రవారం హైదరాబాద్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావులు యాసంగి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు విషయంలో ప్రతి రైతు ఇబ్బందిపడకుండా, నష్టపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తుందని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని, ఇంకా రానున్న పది పదిహేను రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని ఈ మధ్యలో అనుకోని వర్షాల వల్ల, అధిక ఉష్ణోగ్రతల వల్లరైతులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు త్వరగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదే విధంగా వర్షాలు పడుతున్నందున వడ్ల కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సన్న వడ్లకు బోనస్ ను అందజేస్తుందని అన్నారు. కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రచురితమైన వార్తలపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ తప్పుడు వార్తలపై



స్పందించి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.వీరాబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గత సీజన్ తో పోలీస్తే ఈ సారి కొనుగోలు నాలుగింతలు పెరిగిందన్నారు. అందుకు తగినట్లుగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1 లక్షా 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సుమారు 1 లక్షా 03 వేల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేకంగా అధికారులు నియమించి రవాణా తదితర ఏర్పాట్లపై పకడ్బందీ చర్యలు తీసుకున్నామని నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ జాప్యం లేకుండా ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేష్వర్లు, డిఎస్ఓ ప్రేం కుమార్, డిఎంసివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, డి.ఎ.ఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ( తెలంగాణ పత్రిక) పెద్దపల్లి జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి. ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం, డెంగ్యూ నివారణా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలుచేశారు భాగంగా డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి, మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో , దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. రానున్న వర్షాకాలం లో ప్రజలు మరింత అప్రమత్తం గా ఉండాలన్నారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిచాలనిసూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములుప్రోగ్రాం అధికారి, డాక్టర్ ఆర్ .రాజమౌళి ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి,ఎస్.వేంకటేశ్వర్లు డిప్యూటీ డెమో కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ.టి. రాజేశం, యం.పి.హెచ్.ఇ.ఒ.పిరవీందర్, బి. అంజయ్య, సబ్ యూనిట్ అధికారులు,సి.హెచ్. శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు, రాఘవాపూర్ రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దు

## -మనీష్ కుమార్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు, నర్మెట

నంగునూరు, మే 16 (తెలంగాణ పత్రిక):ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బులు వృథా చేసుకోవద్దని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ సూచించారు. పేరెంట్ టీచర్ సమావేశంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నర్మెట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో శుక్రవారం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులతో పాటు అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, విద్యాబోధన అందిస్తారని చెప్పారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఇక్కడ పిల్లలకు ఉచిత దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలని చేర్పించి కష్టార్జితాన్ని వృథా చేసుకోవద్దని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభను కనబరుస్తారని తెలిపారు. పిల్లల శారీరక మానసిక వికాసానికి దోహదం చేసే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత



తల్లిదండ్రులపై ఉందని వివరించారు. ఈ సమావేశంలో 40 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లింగంపల్లి రజిత, పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, ఎం.డి.అర్షద్, దాసరి సునీత, లలిత పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.. వ్యవసాయ అధికారి ప్రజాపతి



ఎల్లారెడ్డి, మే16(తెలంగాణ పత్రిక):ఫార్మర్ ఐడీ నమోదును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సదాశివనగర్ మండల వ్యవసాయాధికారి ప్రజాపతి సూచించారు.శుక్రవారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన ఫార్మర్ ఐడీ నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు 11 నంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్‌కోడ్) ఫార్మర్ ఐడీని అందజేయనున్నామన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో ఏరకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని,ఇది కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాల ప్రామాణికంగా తీసుకుని రైతులకు ఫార్మర్ ఐడీని కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో ఏఈఓ కళ్యాణి,రైతులు మహేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## భీమ్లాతండా నుండి సుల్తాన్పూర్ తండా వరకు రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి



మఠంపల్లి, మే 16(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం భీమ్లాతండా నుండి సుల్తాన్పురం తండావరకు బి టి రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం కోటిన్నర రూపాయలు మంజూరు చేయడం జరిగిందని సి పి యం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సదరు కాంట్రక్టర్ తూతూ మంత్రంగా మట్టిపోసి చేతులుదులుపు కున్నాడని దీనివల్ల తండావాసులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పనులు వేరే కాంట్రాక్టర్ కు అప్పగించి పనులు పూర్తి చేయాలని కోరారు.

## దళారీల దోపిడీ నుండి రైతన్నల రెక్కల కష్టాన్ని కాపాడిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిది ఉప్పల్మే 16 ( తెలంగాణ పత్రిక )శామీర్ పేట మండలం కొల్తూరు లోని వెంకటరమణ రైస్ మిల్లులో రోజుల తరబడి రైతులు పండించిన వరి పంట కొనుగోలు లో జాప్యం చేస్తున్న విషయం తెలియడంతో బాధిత రైతులతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఒకవైపు కల్లాల వద్ద తాలు పేరుతో రెండు నుండి మూడు కిలోల ధాన్యాన్ని తగ్గించి దాన్యం సేకరిస్తూ ఇంకొక వైపు రైస్ మిల్లుల వద్ద కూడా మరల రెండు మూడు కిలోల ధాన్యాన్ని తగ్గించి తూకం వేయడంలో అధికారులు మిల్లర్లు కుమ్మక్కు అయ్యి రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన,ఈ విధమైన దోపిడీ ఇంకా ఎంతమాత్రం జరగనివ్వము అని లారీల్లో రోజుల తరబడి వేచివున్న ధాన్యాన్ని తక్షణమే ఆన్ లోడ్ చేయాలని హెచ్చరించారు...ఆఖరికి సుదర్శన్ రెడ్డి గారి హెచ్చరికలకు బెదిసి హుటాహుటిన లారీల్లో ఉన్న ధాన్యాన్ని ఆన్ లోడ్ చేయించడం జరిగింది..ఈ సందర్భంగా రైతులు తమ రెక్కల కష్టం దోపిడీని అడ్డుకొని తమకు న్యాయం జరిగేలా చేసిన సుదర్శన్ రెడ్డి పనితీరుకు హర్షం వ్యక్తం చేశారు

## రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక)మే 16: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ ,విధానాలను సమీక్షించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు . ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.




## హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కామారెడ్డి, మే 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్షించారు యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై శుక్రవారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూరైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఆకాల వర్షాల కారణంగా ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాలిన్ లను రైతులకు ఇచ్చేందుకు సిద్ధంగ ఉంచు కోవాలని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఏరోజు కారోజు రిజాయిండర్ లను పంపించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి కష్టం కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైతుల సంఖ్య, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు పత్రిక ప్రకటనలు జారీచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, డిపిఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ప్రాంత అభివృద్ధికై సీపీఐ రాజీలేని పోరాటం

### - చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్- వీరన్నపేటలో సీపీఐ 2వ మహాసభలు




చేర్యాల, మే 16 (తెలంగాణ పత్రిక) చేర్యాల ప్రాంత అభివృద్ధికి, చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సిపిఐ రాజులేని పోరాటం నిర్వహిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ వీరన్నపేట గ్రామ శాఖ 2వ మహాసభ సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సీపీఐ జెండాను పొన్నబోయిన శ్రీనివాస్ ఎగురవేశారు. అనంతరం సీనియర్ నాయకుడు దండబోయిన వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గంగా, తాలూకా కేంద్రంగా ఉండి నేడు అస్తిత్వాన్ని కోల్పోయిందని, అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈప్రాంతాన్ని పట్టించుకోలేదని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించి చేర్యాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు. చుంచనకోట వయా వీరన్నపేట మీదుగా జనగామ రాజీవ్ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని, చేర్యాలలో సమీకృత భవనాల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని పలు సమస్యలపై ఈ సభలో తీర్మానం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాస పథకాలను నిరుపేదలను గుర్తించి పారదర్శకంగా ఫలాలు అందించాలని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు నంగి కనకయ్య, పొన్నబోయిన మహేందర్, నంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పొన్నబోయిన శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా చిగుళ్ల నరేష్, బింగి లింగం, కోశాధికారిగా చిగుళ్ల నాగరాజు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా పిల్లికండ్ల నర్సింహులు, కార్యవర్గ సభ్యులుగా పోకల కనకయ్య, జూకంటి చంద్రం, చింతల నకులుడు, సిద్దిరాం భద్రయ్య, కుక్కల ప్రశాంత్, కౌన్సిల్ సభ్యులుగా పబ్బల్ల నరేష్, పొన్నబోయిన మహంకాళీ, దండబోయిన కనకయ్య, చిగుల్ల శ్రీశైలం, పొన్నబోయిన ప్రభాకర్, పొన్నబోయిన నాగార్జున లు ఎన్నికయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల వికాసం -ప్రభుత్వ బడిలో అన్ని సౌకర్యాలు ఉచితమే

### - మగ్దుంపూర్ లో ముందస్తు బడి బాట



నంగునూరు, మే 16 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని తల్లిదండ్రులను మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ కోరారు. ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మగ్దుంపూర్ గ్రామ చావిడి వద్ద ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు మగ్దుంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాదరెడ్డి అధ్యక్షతన గ్రామ చావిడి వద్ద జరిగిన పేరెంట్ టీచర్ల సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి శుద్ధి చేసిన తాగునీరు(మినరల్ వాటర్) అందుబాటులో ఉంటుందని చెప్పారు. డిజిటల్ తెరపై విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల శారీరక మానసిక వికాసం జరుగుతుందన్నారు. ప్రతి నెల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిపై చర్చిస్తామని చెప్పారు. ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే టీచర్లు అనుభవజ్ఞులని, నైపుణ్యం కలిగిన బోధన అందిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు, శారీరక మానసిక వికాసానికి దోహదం చేసే క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తారని తెలిపారు. దాతల సహకారంతో విద్యార్థులకు అదనపు సౌకర్యాలు అందుతాయని వివరించారు.

## చెత్తాచెదారం కోసం నిప్పు పెట్టి పక్కరైతులను ఇబ్బంది పెట్టొద్దు

### ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు



నర్సంపేట మే 16 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండల రైతులకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ ఈ సందర్భంగా ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎండాకాలం సందర్భంగా రైతులు పంట అనంతరం మొక్కజొన్న, పత్తి, వరి, ఎండిపోయిన గడ్డిని నిప్పు అంటూ పెట్టడం వలన చుట్టుపక్కల రైతులకు వారి యొక్క పంట చైన్లు చేతికి అందచ్చే ధాన్యం అలాగే చేనులో ఉన్న డ్రిప్పు పైపులు మోటర్ పైపులు వైర్లు, వారికి సంబంధించిన ఆస్తులు కాలిపోయి బూడిద ఐపోయి నష్టాలు బాగా జరుగుచున్నవి. రైతులు వారి యొక్క పంట పూర్తయిన తర్వాత ఎండి పోయిన మొక్కజొన్న, పత్తి, వరి, కి సంబంధించిన గడ్డిని ఒక్క దగ్గరికి కుప్పచేసి ఇతరులకు నష్టం కలగకుండా గాలి లేని సమయంలో తగలబెట్టుట రైతులు నీరుగాని ఇతర మంటలు ఆర్పడానికి అందుబాటులో ఉండగలరు.ప్రస్తుతము రైతులు వరి ఎండిపోయిన పంట కాలబెట్టడం వలన చాలావరకు ఇతర రైతులది ఆస్తి నష్టం జరిగి చాలా కేసులు నమోదు చేయడం జరిగినది. వాటి కేసుల వలన వారిపై చట్టపరమైన చర్య నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కోసం గొడవలు పెట్టుకోవడం జరుగుతున్నందున నిప్పు పెట్టిన రైతులకు చాలా నష్టాలు జరుగుచున్నవి. రైతులందరూ గ్రహించి ఎట్టి పరిస్థితుల్లో ఎండిపోయిన పంటను నిప్పు పెట్టి తగలబెట్టే సమయంలో వారు జాగ్రత్తలు వారే చూసుకోవాలి ఇతరులకు నష్టాలు జరిగితే నిప్పు పెట్టిన రైతులకు అధిక మొత్తంలో నష్టము జరిగి కేసులు నమోదు చేయడం జరుగుతున్నది. రైతులు ఇది గమనించి వారు నష్టపోకుండా రైతులను నష్టం జరగకుండా వారు కేసుల పాలు కాకుండా చూసుకోవాలి. ఎట్టి పరిస్థితులలో ఎండిపోయిన గడ్డి చొప్ప పత్తిని కుప్పచేసి చదును చేసుకోవాలి తప్ప ఇలాంటి నష్టాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

## భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి. అనసూయ సీతక్క





నిర్మల్ జిల్లా :- ప్రతినిధి సాయన్న )మే 16 ( తెలంగాణ పత్రిక )నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి. అనసూయ సీతక్క, అధికారులకు బైంసా హెలిప్యాడ్ వద్ద పూల మొక్కతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, తదితరులు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ...

వేములవాడ, మే,16, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ మొదలైంది.రాజన్న భక్తులు ఉదయాన్నే ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడె మొక్కు లు చెల్లించి కొని స్వామి వారిని దర్శించుకున్నారు భక్తులకు క్యూ లైన్ లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినారు.



## జాతీయ డెంగ్యూనివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సంగారెడ్డి మే 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... డెంగ్యూనివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జాతీయ డెంగు నివారణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జిల్లా పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. మోరీలు గాని కాలువలు గాని గుంతలలో గాని నీరు ఉండకుంట చూసుకోవాలని ఆయన సూచించారు. మోరీలలో దోమల నివారణ కృషి చేయాలని దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంటుందని ఆయన ఇట్లాంటి అప్పుడు గ్రామాల్లో గాని పరిశుభ్రత రోడ్లుగా వెంబడి చెత్త ఉండకుండా చూసుకోవాలని సూచించారు ఏది ఏమైనా మోరీలు గాని గ్రామాల్లో చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంటే డెంగ్యూ వ్యాధి నివారణకు అందరు



కృషిచేసి రాకుండా చూసుకోవాలని ఆయన ప్రతి ఒక్కరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి, మాస్ మీడియా అధికారి ప్రసాద్, వేర్ కుమార్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎఫ్ ఆర్ ఎస్ లో 260 రకాల మామిడిపండ్ల ప్రదర్శన





**- జయశంకర్ ఫలా పరిశోధన కేంద్రం.**

సంగారెడ్డి మే 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..%ా%సంగారెడ్డి పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఫలా పరిశోధన కేంద్రంలో 260 రకాల మామిడి పండ్లు శుక్రవారం ప్రదర్శించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రైతుల పండించిన పంటలను ఈ ప్రదర్శనలో ఉంచారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రదర్శనను ప్రారంభించారు. మామిడి పండ్ల రకాల గురించి రైతులు అధికారులు వివరించారు. రైతులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని అందరూ ఏ రకాలు వేస్తే బాగుంటాయని అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మామిడి పండ్లను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ఎదగాలని ఆయన తెలిపారు. మనం పండిస్తున్న మామిడిపండ్ల రకాలను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ఎదగాలని కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి లోని ఫల పరిశోధన కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహకారం ఉంటుందని తెలిపారు. మన జిల్లాలో 250కి పైగా రకాలు రైతులు పండిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అప్పుడు రైతులు ఎక్స్పోజింగ్ చేసుకోవడానికి అనుకూలంగా ఉందని మన కలెక్టరేట్ నుంచి ఎక్కడైనా ఎక్స్పోర్ట్ చేసుకోవచ్చని ఆయన రైతులకు వివరించారు. మామిడి పండ్లు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయాలి అలాంటప్పుడు మన పండించిన పంటలకు రకాలకు పేరు వస్తుందని చంద్రశేఖర్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న రైతులందరూ పాల్గొని పళ్ళ గురించి రసాల గురించి తెలుసుకున్నారు.

## మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ

వేములవాడ, మే,16, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో కలియ తిరుగుతూ.. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు.



## పరిశుభ్రత తోనే డెంగ్యూను అరికట్టవచ్చు

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మే 16, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . జాతీయ డెంగ్యూ జాతి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా



నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శు క్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంటమోలజీ ఎస్సీ వెంకటమనికరణ్, ఎఈ తనూజ, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, రవి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఏంటమోలజీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హాల్గెర లో బడిబాట కార్యక్రమం ర్యాలీ

తెలంగాణ పత్రిక మే 16 రాయికోడ్ మండల పరిధిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా హాల్గెర గ్రామంలో ర్యాలీ నిర్వహించి పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అవినాష్ గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు



## పోలీస్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

**- వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 16 :- పోలీస్ పెట్రోల్ బంక్ నందు నిందితుడు సిబ్బందితో దురుసుగా ప్రవర్తన, వాగ్వాదంతేది : 06 .05.2025 నా నేరస్థుడు మొహ్సిన్ ఖాన్ ఎస్/ఓ రసూల్ ఖాన్, ఓసీసీ: డ్రైవర్ ఆర్/ఓ అంబేద్కర్ నగర్, ఆదిలాబాద్ మద్యం తాగి పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ కొరకు పోలీస్ వారితో గోడవపడగా అట్టి వ్యక్తిని గురువారం రోజు ఎన్టీఆర్ చౌక వద్ద పట్టుకొని అతని వద్ద ఉన్న మోటార్ సైకిల్ ను జప్తు చేసి అతడిని రిమాండ్ చేయడం జరిగింది. అతనిపై క్రైమ్ నెంబర్ 238/25 తో కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు.




## రహదారిపై ఉన్న గుంతలను పూడ్చాలి...

ఆసిఫాబాద్. మే 16,( తెలంగాణ పత్రిక) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం రహదారిపై నాయకులు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గేడం టికానంద్, గొడిసెల కార్తీక్ లు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డుపై గుంతలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు నిత్యం జిల్లాలోని అధికారులు ఇదే రహదారి గుండా ప్రయాణాలు చేస్తున్న రహదారిని మాత్రం మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తున్నారని విమర్శించారు అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రావణ్, దుర్గం నిఖిల్ పాల్గొన్నారు

## కార్మిక పోరాట సమితి పదవ ఆవిర్భావ దినోత్సవం

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )మే 16సదాశివపేట పట్టణ బాంబే టాకీస్ నందు తేదీ 15 5 2025 నాడు కార్మిక పోరాట సమితి కేవీఎస్ పదవ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా కార్మిక పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కొత్త గొల్ల చంద్రశేఖర్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని కెపిఎస్ జెండాను ఆవిష్కరించి కెపిఎస్ కార్మిక సోదరుల సమక్షంలో పదో వార్షికోత్సవ కేకును కార్మికుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు అధ్యక్షులు మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ లో గత 30 సంవత్సరాల నుండి మన గ్రూపును కాపాడుకుంటున్న కార్మిక సోదరులకు పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ ధన్యవాదాలు తెలుపుతూ మన ఎంఆర్ఎఫ్ లో 30 సంవత్సరాలనుండి ఎన్నో ఎన్నికలలో పాల్గొన్న మనకు కార్మిక సోదరులు మనకు కార్మిక సోదరులు ఆదరించి ఎన్నోసార్లు గెలిపించడం జరిగినది వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మికులకు సేవ చేయడం జరిగినది కెపిఎస్ పది సంవత్సరాల నుండి కెపిఎస్ కార్మిక సోదరులకు ఘనంగా దినదిన అభివృద్ధి చెందినది మన ఎంఆర్ఎఫ్ లో తేదీ 28 5 2025 బుధవారము నాడు ఎంఆర్ఎఫ్ లో జరిగే కార్మిక ఎన్నికలలో కార్మిక సోదరులు ప్రతి ఒక్కరూ శ్రమించి కెపిఎస్ గెలుపు కొరకు కష్టపడి పనిచేయాలని మన కార్మిక పోరాట సమితి



కేపీఎస్ ను గెలిపించాలని పులి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అధ్యక్షులు కెపిఎస్ కార్మిక సోదరులకు మరియు కార్యకర్తలకు ఆయన కోరడము జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో కెపిఎస్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి మల్లేశం మరియు విష్ణు నారాయణ శివరాం విట్టల్ జనార్ధన్ కృష్ణ అంజన్న ఆరిఫ్ శ్రీనివాసరాజ్ శ్రీనివాస్ రెడ్డి కిరణ్ విజయ ప్రకాష్ విష్ణువర్ధన్ రెడ్డి సిద్ధి రాములు రియాజ్ రాజయ్య స్వామి కుమార్ నజీర్ మరియు కార్మిక పోరాట సమితి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగినది

## తాగుడుకు బానిసై డబ్బులు ఇవ్వనందున తండ్రిని చంపిన కొడుకుకి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష...

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు**
**- నిందితునికి శిక్ష పడడంలో పోలీసు సిబ్బంది చేసిన కృషిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 16 :-మహమ్మారి తాగుడికి బానిసై తండ్రిని చంపిన కొడుకు పై తల్లి ఫిర్యాదు, కుటుంబ సభ్యుల సాక్ష్యం. తాగడానికి డబ్బులు ఇవ్వనందునే తండ్రి ని బండరాయితో కొట్టి చంపిన కుమారుడు.వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారు ముదిగంపల్లి లక్ష్మి డబ్ల్యూ/ఓ ముదిగంపల్లి బొందియాలు అనే మహిళ తన కూతురు బంధువులు చనిపోయిన కారణంగా జరిగే కార్యక్రమాలలో పాల్గొనడానికి తేదీ 25-07-2021 రోజున స్థానిక కేఆర్ కే కాలనీ కి వెళ్లినది. ఇంట్లో తన భర్త ముదిగంపల్లి బొందియాలు, తన మూడవ కుమారుడు నేరస్తుడు ముదిగంపల్లి సురేష్ లు ఒంటరిగా ఉండడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదుదారు మహిళ మరసటి రోజు అనగా 26-07-2021 రోజున సాయంత్రం తిరిగి ఇంటికి రాగా వాకిట్లో తన భర్త ముదిగంపల్లి బొందియాలు రక్తపు మడుగులో ఉండడాన్ని గమనించింది. తన మూడవ కుమారుడు ముదిగంపల్లి సురేష్ తనను చూసి తండ్రిని చంపిన బండను పక్కకు పారవేసి పారిపోవడం గమనించింది. ఈ విషయాన్ని స్థానిక మావల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఫిర్యాదులో తన కుమారుడు సురేష్ తాగుడుకు బానిసై తన తండ్రితో తరచూ గొడవ పడుతూ డబ్బులు అడిగేవాడని, ఈ క్రమంలోనే డబ్బులు ఇవ్వనందున తన తండ్రిని చంపి ఉంటాడని ఫిర్యాదు చేసింది. అప్పటి మావల ప్రొబిషనరీ ఎస్ఐ డి రాధిక ఫిర్యాదును స్వీకరించి క్రైమ్ కింద కేసు నమోదు చేసుకుని సీఐ కే పురుషోత్తం అప్పటి రూరల్ సీఐ కేసు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆఫీసర్ జి పండరి, కోర్టు డ్యూటీ అధికారి సిహెచ్ సంతోష్ లు 11 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పి పి ఎం మధుకర్ గారు నేరాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు తీర్పును వెలువరిస్తూ ముద్దాయికి ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, ఒక వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగింది. అని కోర్టు లైసెన్ అధికారి జి పండరి తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో జిల్లా పోలీసు యంత్రాంగం సాక్షులను ప్రవేశ పెట్టడంలో కేసు విచారణ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు



**- డిసిపిఓ బుర్ల మహేష్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం రహపల్లి గ్రామానికి చెందిన మైనర్ అమ్మాయికి శుక్రవారం బాల్య వివాహము జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలకు బాల్య వివాహం వల్ల ఎదురయ్యే నష్టాలను, వివాహము చేసినట్లయితే కేసుల ద్వారా ఎదురయ్యే ఇబ్బందులను వివరిం చి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసీపీవో బూర్ల మహేష్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహేల నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని బాల్య వివాహేలు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష , లక్ష రూపాయల జరిమానా వీధించి నాన్బెయిలబుల్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని 2030 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించినటువంటి బాల్య వివాహ రహిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఎక్కడైనా బాల్య వివాహేలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 112 లకు సమాచారం ఇవ్వాలని... సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డి. ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్ కౌన్సిలర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజలు ఈ నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందే



**- పోలీస్ కమిషనర్ వెల్లడి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 16 :నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి:పోలీస్ కమిషనర్ వెల్లడి.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు,ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు.విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు.పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు.సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేదం గలదు.ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే, సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి.మాల్స్,సినిమా ధియేటర్స్,హెూటల్స్, ఎగ్జిబిషన్,బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి.డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని,ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు,పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు,వీసా,రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు.కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి.ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.నిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి ధియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది.ముఖ్యగమనిక :పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు, ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:16-05-2025 నుండి తేది 31-05-2025 వరకు అమలులో ఉంటుంది.కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సహకరించగలరని కోరారు.

## ఘనంగా అరిగెల జన్మదిన వేడుకలు



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):భాజపా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ మాజీ జడ్పీటిసి అరిగెల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మాజీ ఎంపిపి అరిగెల మల్లికార్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.ఈకార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలుసాయిని నరసింహా స్వామి ముక్త విలాస్ దీపక్ వకీల్. నాయకులు. సుంకరి.పెంటయ్య సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ రుకుం ప్రహ్లాద్ ముషీర్ ఎగ్గర్స్ శ్రీకాంత్ ప్రసాద్ గౌడ్ రాథోడ్ వినోద్ సుగుణకర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఒకరికి కాసుల పంట మరొకరికి ప్రాణగండం

**- పోసిన నెలేకే ఆర్ అండ్ బి రోడ్డు గుంతలు !**

**- తూతూ మంత్రంగా నిర్మాణం చేసిన కాంట్రాక్టర్?**

**- రోజుకొక యాక్సిడెంట్ పలువురు ఆసుపత్రులు పాలు !**

**- చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు**





అశ్వారావుపేట మే 16 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డిపల్లి మండల సమీపాన అబ్బుగూడెం సీతాయిగూడెం మధ్యలో గత 10 -15 వారాల సంధి కేంద్ర ప్రభుత్వం నిధులతో ఆర్ ఎం బి శాఖ అధికారులు రోడ్డు నిర్మాణ పనులు కొనసాగించడం జరిగింది ఇటువంటి పనులు అధికారులు పర్యవేక్షణ లేకుండానే పూర్తి చేయటం జరిగినట్లు గ్రామస్తులు వెల్లడిస్తున్నారు ఇటువంటి పనులు కేంద్ర ప్రభుత్వం నిధుల నుండి వినియోగించి నిర్మాణాన్ని కొనసాగించారు పోసిన 15 వారాల లో పలుమార్లు వర్షాలు కురవడంతో ఆర్ అండ్ బి రోడ్డు గుంతలు గుంతలు పడటం టూ వీలర్ వాహనదారులు కింద పడటం తదుపరి వైద్యశాలలకు వెళ్ళటం వైద్యం చేయించుకోవడం సర్వసాధారణమైంది కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం నిధులతో నిర్మించిన ఆర్ఎంబి పనులు నాసిరకం కావటమే ప్రధాన కారణమని యావత్ మండల ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు పోసిన 15 వారాలలో ఒకటి రెండు రోజులు వర్షాలు కురవడం అట్టనీరు రోడ్డుపై నిల్వ చేరుకోవటం పోసిన బీటీ రోడ్డు కుంగిపోవడం వంటి సంఘటనలో ఇప్పటికే అనేకమంది ఆసుపత్రుల పాలు అయ్యారని కాంట్రాక్టర్ల ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి అధికారులు పర్యవేక్షణ లోపించటం వల్ల ఇలాంటి అనర్ధాలు గురికావడం జరుగుతుందని ఇటువంటి పరిణామాసానికి ఎవరు బాధ్యత వహిస్తారు అధికారులను సైతం నిలదీస్తున్నారు ఏది ఏమైనా ఒకరి కాసుల పంట మరొకరికి కష్టాలు పంట అన్నట్లుగా ఉందని ఇటువంటి పనుల వల్ల పాదచారులు సైతం అష్ట కష్టాలు పడుతున్నారని దీనికి అధికారులు బాధ్యత వహించాలని ఇటువంటి పనులను చేపడుతున్న కాంట్రాక్టర్ల లైసెన్సు రద్దు చేయాలని అధికారులు సైతం పూర్తిగా విధుల నుండి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ ప్రోగ్రాం ఎం పి డి ఓ. స్వరూప...

కొడిమ్యాల. మే 16తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం కు సంబంధించినటువంటి మండల కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో ఏపిఎం ఎంఈఓ ఎంపీడీవో మరియు అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు ఈ ఉల్లాస్ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం 15 సంవత్సరాల పైబడినటువంటి నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చడమే ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం ఇందులో భాగంగా 16 మే నుండి 31 మే వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి నిరక్షరాస్లను గుర్తించడం జరుగుతుంది. తదుపరి వారికి అక్ష రజ్ఞానం కలిగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది



## ఘనంగా శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రం ఆలయ మూడవ వార్షికోత్స వేడుకలు





సదాశివపేట, మే 16,( తెలంగాణ పత్రిక)సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధి వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీ వెంకటాచల దివ్య క్షేత్ర ఆలయ వార్షికోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ధ్వజారోహణం అనంతరం గరుడ ప్రసాద వితరణ చేశారు. గజారోహణ కార్యక్రమంలో సంతానార్తులకి గరుడ ప్రసాదం అందజేయడం జరిగింది. గత సంవత్సరం గరుడ ప్రసాదం తీసుకున్న వారికి దంపతులకి కవల పిల్లలు పుట్టారు స్వామి అనుగ్రహం చాలా గొప్ప విషయం మరో ఇద్దరు దంపతులకు కూడా సంతానం కలిగింది అని పూజారి గారు చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం కూడా గరుడ ప్రసాదం 20 మంది దంపతులు తీసుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిలువరి వెంకటేశం,తాటికొండ నాగనాథ్,సోలాపురం లక్ష్మణ్, పెద్ద గొల్ల నాగేష్,బలరాం శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, కలాలి రాజు గౌడ్, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## డెంగ్యూ నివారణ - మనందరి బాధ్యత

**- దోమలు పుట్టకుండా చూద్దాం - కుట్టకుండా చేద్దాం**

గరిడేపల్లి: మే 16 ( తెలంగాణ పత్రిక)గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు అన్నారు. దోమల ద్వారా డెంగ్యూ మలేరియా చికెన్ గునియా ఫైలేరియా వ్యాధులు వస్తాయన్నారు కావున దోమలు పుట్టకుండా కొట్టకుండా చూసుకోవాలన్నారు . డెంగ్యూ దోమలు పగటిపూట మాత్రమే కుడతాయన్నారు.ముఖ్యంగా ఇంటి పరిసరాలలో మురికినీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అన్నారు. వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డే (ప్రతి శుక్రవారం) పాటించాలన్నారు .ఇంటిలోని నీటి ఆవాసాలను వారానికి ఒకసారి క్లీన్ చేసి ఆరబెట్టాలన్నారు. ఈ విధంగా చేయడం వలన దోమలు పెట్టిన గుడ్లు, లార్వాలు అంతరించిపోతాయన్నారు.మరియు ఇంటి పరిసరాలలో వాడి పడేసిన పాత సీసాలు, కొబ్బరి బోండాలు పాత డ్రమ్ములు పాత టైర్లు,ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. మురికినీటి కాలువ ల లో చెత్తాచెదారం లేకుండా నీరు సాఫీగా పారే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు త్రిపురం అంజన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు ,సబ్ యూనిట్ ఆఫీసర్ ఏ రామకృష్ణ ,పి హెచ్ ఎన్ శారద ,సూపర్వైజర్ అంజయ్య గౌడ్ ,వెంకటరమణ శ్రీనివాస్ ఎంపీహెచ్ఏ,ఎల్టి ఉపేందర్ ,ఏ.ఎన్.ఎమ్స్ సరస్వతి, కవిత ,అంజలి ,విజయ ,సైదమ్మ బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు ఉమా సైదమ్మ ,అంజమ్మ ,ఉపేంద్ర ,కోటేశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా..

తల్లాడ, మే 16, (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంకు చెందిన భుక్య రంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె వైద్యానికి ఆర్థిక స్థోమత లేక వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను ఆశ్రయించారు. స్పందించిన ఆమె వెంటనే సీఎం సహాయ నిధికి ప్రత్యేక చొరవతో దరఖాస్తు చేపించారు. దీంతో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రూ 5 లక్షల విలువైన ఎల్ఓసి మంజూరు చేయించగా శుక్రవారం బాధిత కుటుంబానికి రామచంద్రపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.



# అందరిప్రియనేస్తం టీ"(తేనీరు)

ప్రాంతాలకు అతీతంగా...
కొత్తవారిని పరిచయం చేసే మన ఆప్తమిత్రుడు టీ..!
మస్తిష్కంలోని సమస్యలతో సతమతమౌతుంటే
అమ్మ చేతి స్పర్శలా మనసుకు ఉపశమనం కల్పించే
మన ఆప్తమిత్రుడు టీ ..!
ప్రతి విద్యార్థి కనురెప్పలపై దాడిచేస్తున్న నిద్దురను
తరిమేస్తూ చదువుల్లో సహకరించు మన నేస్తం టీ ..!
దేశ సరిహద్దుల్లో మంచుకొండల్లో పహారా కాస్తున్న
సైనికులకు ఆపద్బాంధవుడులా నేనున్నా నంటూ
వెచ్చగా గొంతులోకిజారిపోతూ...
నూతనోత్తేజం అందించు మన ఆప్తమిత్రుడు టీ ..!
అమీరు గరీబు అనే తారతమ్యం లేక
అందరినీ ఉషోదయ వేళ పలుకరిస్తూ ..
జోష్ నింపే మన అమృత నేస్తం టీ ..!
పున్నమి వెన్నెల రేయిలో సన్నగా వీచే చల్లగాలిలో
మదిలో మరుగున పడిన జ్ఞాపకాల మమతలను
గుర్తుకు తెచ్చే మన ఆప్తమిత్రుడు టీ ..!
మనం ముద్దుగా పిలుచుకునే"టీ"(తేనీరు)..
మనందరికీప్రియనేస్తం.మీకు ప్రశాంతమైన మరియు
రుచికరమైన అంతర్జాతీయ టీ దినోత్సవ 21 %ఝం%
శుభాకాంక్షలతో...



రచన: శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి). మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- మంత్రులు పొంగులేటి, సీతక్క**
**- రైతన్నలకు వరం భూభారతి చట్టం - సీతక్క**
**- జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా కుంటాల మండలం ఎంపిక : కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి మే16(తెలంగాణ పత్రిక): రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారునిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు.ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు. నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో



ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్,మాజీ ఎమ్మెల్యేలు బోస్లే నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, భైంసా, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె, మేకల చోరీ కేసును ఛేదించిన పోలీసులు...



మల్యాల, మే 16: తెలంగాణ పత్రికమల్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో మేకలు, గొర్రు దొంగతనం కేసును మల్యాల పోలీసులు గురువారం ఛేదించారు. మల్యాల సీఐ నీలం రవి తెలిపిన వివరాల ప్రకారం మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఎస్సై తన సిబ్బందితో వాహన తనిఖీలో చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న బైక్, ఆటోను పరిశీలించారు. ఆటోలో మేకలతో ముగ్గురు పట్టుబడ్డారు. ఈ తనిఖీల్లో బైక్, ఆటో నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా గత నాలుగు నెలలుగా జగిత్యాల జిల్లాలో చెప్యాల, బుగ్గారం, మద్దుట్ల, ఓబులాపూర్, పెగడపల్లి గ్రామాలలో రాత్రి సమయంలో మేకలు, గొర్రులను దొంగలించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక బైక్, ఒక ఆటో, రెండు మేకలు, రెండు గొర్రెలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు మద్దవేణి అనిల్, మహమ్మద్ మోషీన్, వెంకటేష్ ను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై నరేష్, ఏఎస్ఐ కృష్ణకుమార్, కానిస్టేబుల్ రాజేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రౌడీషీటర్లు పరివర్తన చెందకపోతే పీడీ యాక్ట్‌లను అమలు చేస్తాం

**- కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి**

కరీంనగర్ టౌన్,మే16(తెలంగాణ పత్రిక) గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో హిస్టరీ షీటర్లుగా కొనసాగుతున్న నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. పరివర్తన చెందకుండా అదే పాత పద్ధతులను అనుసరిస్తూ వివిధ రకాల నేరాల్లో భాగస్వాములు అయినట్లయితే పిడి యాక్ట్ లను కూడా అమలు చేసి సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాలా ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు సిఐ ఏ నిరంజన్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్షణికావేశాలకు లోనై అనాలోచిత విధానంతో గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతోమెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగిస్తామన్నారు. రౌడీషీటర్లు ఇప్పటికైనా పద్దతులు మార్చుకుని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని తెలిపారు. నేరస్తులు సత్ప్రవర్తన చెందకపోయినట్లయితే వారితో స్నేహం చేసేందుకు ఎవరు కూడా ముందుకు రాకపోవడమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారిని అసహ్యించుకుంటూ బహిష్కృతులను చేస్తారని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడి గత ఐదు సంవత్సరాల నుండి ఏలాంటి నేరాల్లో భాగస్వాములు కాకుండా ఉండటమే కాకుండా అనారోగ్యం, సత్ప్రవర్తనతో ఉన్న వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగించేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరచరితులు మారాలని సూచించారు. పాత నేరస్తులు మారక పోయినట్లయితే వారి ప్రభావం వారి పిల్లలపై పడుతుందనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. హిస్టరీ సీటర్లు మారకపోయినట్లయితే తమ పిల్లలతో స్నేహం చేసేందుకు తోటి పిల్లలు ముందుకు రాకపోవడమే కాకుండా వివాహాది శుభకార్యాలకు కూడా ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. రౌడీ షీటర్ల పై నిరంతరం నిఘా కొనసాగుతోందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం



రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, ప్రజలు ఇదేవిధంగా తమ వంతు సహకారాన్ని కొనసాగిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి తో పాటుగా 25 మంది హిస్టరీ

# బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన యువకుడిని



మందమర్రి టౌన్ మే 16 (తెలంగాణ పత్రిక) మందమర్రి తహసిల్దార్ ముందు హాజరు పరిచిన పోలీసులు.మందమర్రి పట్టణం రామన్ కాలనీకి చెందిన ధనుకుంట్ల మునియప్ప అనే పాత నేరస్తుడిని సత్ప్రవర్తనతో ఉండుటకు గాను గతంలో మందమర్రి తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. అయినా కూడా ఆ యువకుడు సత్ప్రవర్తనతో ఉండకుండా, మళ్ళీ నేరాలకు పాల్పడడంతో బైండోవర్ నిబంధనలు అతిక్రమించినందుకుగాను గౌరవ మందమర్రి తహసిల్దార్ హాజరు పరిచి ఆ యువకునికి నోటీసులు జారీ చేయడం జరిగింది. మందమర్రి తహసిల్దార్ జారీ చేసిన నోటీసు ప్రకారం ఆ యువకుడు వారం రోజుల లోపల బైండోవర్ లోని షరతుల ప్రకారం 2 లక్షల రూపాయల జరిమానా కట్టవలెను, లేనియెడల ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జూలై 9కి వాయిదా

కామారెడ్డి ,మే 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 2025 మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు సన్నాహక కార్యకలాపాలను సమీక్షించడానికి కేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర రంగాల సమాఖ్యలు/సంఘాల సంయుక్త వేదిక సమావేశం శుక్రవారం న్యూఢిల్లీలో జరిగింది, పహల్గామ్‌లో 26 మంది అమాయకులను బలిగొన్న దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను మరియు భారత సాయుధ దళాల పోరాట సమ్మె చర్యలను కూడా ఇది గమనించింది.మే 9న పహల్గామ్‌లో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రవాద దాడిని ఉమ్మడి వేదిక తీవ్రంగా ఖండించింది, దేశంలో విభజనాత్మక ద్వేషపూరిత ప్రచారాన్ని చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కూడా ఇది ప్రభుత్వాన్ని కోరింది ఉగ్రవాదాన్ని ఖండిస్తూ జమ్మూ %ఁ% కాశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా శ్రామిక ప్రజలు తక్షణ సమిష్టి ప్రతిస్పందనను మరియు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే సంపూర్ణ పోరాటంలో వారి ఐక్యత మరియు సంఘీభావాన్ని నొక్కిచెప్పడాన్ని మేము ప్రశంసించాము.దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని సముచితంగా పరిశీలించిన తర్వాత, దేశంలోని బాధ్యతాయుతమైన దేశభక్తి పౌరులలో అంతర్భాగంగా ఉమ్మడి వేదిక, కార్మిక కోడ్‌ల అమలు కార్మికులు, రైతులు మరియు సాధారణంగా ప్రజల ఇతర చట్టబద్ధమైన డిమాండ్లకు వ్యతిరేకంగా మే 20 నుండి జూలై 9, 2025 వరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తిరిగి షెడ్యూల్ చేయాలని నిర్ణయించింది, మే 20న రాష్ట్ర రాజధాని/జిల్లా/పరిశ్రమ స్థాయి/కార్యాలయంలో భారీ ప్రదర్శనలు/సమీకరణలు నిర్వహించాలని నిర్ణయించారు.అయితే, అత్యంత భయంకరమైన విషయం ఏమిటంటే, ఉగ్రవాద ఉపకోశ మరియు తత్ఫలితంగా దేశంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల మధ్య కూడా, కేంద్రంలో మరియు అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలచే చురుకుగా మద్దతు ఇవ్వబడిన యజమానుల వర్గం అన్ని సంస్థలలోని కార్మికులు మరియు ఉద్యోగులపై దాడులను కొనసాగిస్తోంది, పని గంటలను ఏకపక్షంగా పెంచుతున్నారు, చట్టబద్ధమైన కనీస వేతనాలు మరియు సామాజిక భద్రతా ప్రయోజనాలను ఉల్లంఘిస్తున్నారు, కార్మికులను ముఖ్యంగా అసంఘటిత కార్మికులను శిక్షార్హత లేకుండా తొలగించారు, ఇవి అపఖ్యాతి పాలైన కార్మిక కోడ్‌లను బ్యాక్‌డోర్ ద్వారా అమలు చేయడానికి జరుగుతున్న దారుణమైన ప్రయత్నాలు తప్ప మరొకటి కాదు అదే సమయంలో కార్మిక సంఘాలు పదే పదే ఒప్పించినప్పటికీ దేశంలోని అన్ని రంగాల నుండి సమ్మె నోటీసులు అందుతున్నప్పటికీ ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాలను కలవడానికి మరియు సంప్రదించడానికి లేదా భారత కార్మిక సమావేశాన్ని నిర్వహించడానికి పట్టించుకోలేదు.ఈ నేపథ్యంలో, దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక ప్రజలు వారి యూనియన్లు సార్వత్రిక సమ్మెకు తమ సన్నాహాలను తీవ్రంగా కొనసాగించాలని మరియు జూలై 9, 2025న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు తిరిగి షెడ్యూల్ చేయబడిన పిలుపును భారీ విజయవంతం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు,బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేవీసీ స్వతంత్ర రంగాల సమాఖ్యలు/సంఘాల ఉమ్మడి వేదిక పిలుపునిచ్చింది. అదే సమయంలో, కార్మిక సంఘాల ఉద్యమం యొక్క సానుకూల విధానాన్ని భారత ప్రభుత్వం ప్రతిస్పందించాలని మరియు కార్మిక కోడ్‌లు మరియు పని పరిస్థితులు మరియు కార్మికుల హక్కులకు సంబంధించిన ఇతర చట్టబద్ధమైన డిమాండ్లు, వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా, ఏకపక్షంగా ముందస్తు చర్యలు తీసుకోకుండా ఉండాలని మరియు దేశం మొత్తం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకూడదని ఉమ్మడి వేదిక డిమాండ్ చేస్తోంది. స్వతంత్ర రంగాల సమాఖ్యలు/సంఘాలురాష్ట్ర కేంద్రం లో లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు, దర్నా చేసి,లేబర్ కమీషనర్ కి, మరియు, జిల్లా మండల కేంద్రాల్లో ర్యాలీలు,దర్నాలు చేయాలి, జులై,9,న జరిగే ఈ సమ్మెలో మన జిల్లాల్లో ఉన్న స్థానిక సంఘాలు ను మన బహుజన వామపక్ష కార్మిక సంఘా ల జేవీసీ తో భాగస్వాములు చేసుకుని తోటి కార్మికులు మరియు కార్మిక సంఘాలు ఇట్టి సమ్మెకు కలిసి,తీసుకొని రావాలని కోరారు

# పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది

**- విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ.**

మే 16 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలుర, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని,నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని,సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత,సోషల్ మండల రిసోర్స్ పర్సన్,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులంత చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి



శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ అధికారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 16:నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యని మర్యాద పూర్వకముగా కలసిన నిజామాబాద్ జిల్లా సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ చింతల దశరథం పువ్వుల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ చింతల దశరథంని స్వాగతిస్తూ అభినందించారు.


## అమ్మకాల ఒత్తిడితో డీలాపడిన స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. ఇటీవలి కాలంలో నమోదైన లాభాల నేపథ్యంలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో, వారాంతపు చివరి ట్రేడింగ్ సెషన్‌లో కీలక సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ రెండూ నష్టాలను చవిచూశాయి.వివరాల్లోకి వెళితే, బీఎస్ఈ సెన్సెక్స్ 200.15 పాయింట్లు (0.24 శాతం) క్షీణించి 82,330.59 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ ఒక దశలో 82,514.81 గరిష్ఠ స్థాయిని తాకి, మరో దశలో 82,146.95 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అదేవిధంగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 42.30 పాయింట్లు (0.17 శాతం) నష్టపోయి 25,019.80 వద్ద ముగిసింది. గురువారం నాటి భారీ ర్యాలీ అనంతరం నిఫ్టీ కన్సాలిడేషన్ బాట పట్టినట్లు కనిపించింది.ఎల్కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన రూపక్ దే మాట్లాడుతూ, “సూచికలు మరియు ఓవర్‌లేలు స్వల్పకాలంలో మార్కెట్ మరింత బలంగా ఉండవచ్చని సూచిస్తున్నాయి. ఏదైనా క్షీణత కొనుగోళ్లకు దారితీయవచ్చు, నిఫ్టీకి 25,000 మరియు 24,800 స్థాయిల వద్ద

# వీ.సీ ద్వారా కలెక్టర్లతో మంత్రులు

# ఉత్తమ్ కుమార్, తుమ్మల ధాన్యం సేకరణ పై సమీక్ష...

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- ఇప్పటివరకు 7.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి
- మరో 40 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలుకు అవకాశం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 16: జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు తావు లేకుండా సాఫీగా సాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ లతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల స్థితిగతుల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంత్రులకు వివరించారు. యాసంగిలో జిల్లాలో 4.91 లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేయగా, సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని అన్నారు. దీనికి అనుగుణంగా ఈ సీజన్లో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 7.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. మే చివరి వారం నాటికి లక్ష్యానికి మించి మరో 35 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. 700 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 460 కేంద్రాలలో ధాన్యం సేకరణ నూటికి నూరు శాతం పూర్తయ్యిందని, ప్రస్తుతం 260 కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం విలువ రూ. 1839 కోట్లు కాగా, రూ. 1548 కోట్ల బిల్లు మొత్తాలను రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయని వివరించారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, 2.13 కోట్ల గన్నీ బ్యాగులు వచ్చాయని తెలిపారు. ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని, ధాన్యం తరలింపునకు సంబంధించి లారీల కొరత తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని, అన్ని కేంద్రాలలో సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండేలా, మిల్లుల వద్ద వెంటదివెంట ధాన్యం దిగుమతి చేసుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి రాష్ట్రంలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం సేకరణను ఓ మహా యజ్ఞంలా భావిస్తూ, రైతుల నుండి ప్రభుత్వం పెద్ద ఎత్తున మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు. సన్నలకు బోనస్ సైతం చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 60.14 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలను సేకరించడం జరిగిందన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో పోలిస్తే ఈసారి దాదాపు రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరుపుతున్నామని తెలిపారు. 2022-23 యాసంగిలో 25 .35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరుగగా, 2023 -24 లో 32 .93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయన్నారు. ఈ ఏడాది యాసంగికి సంబంధించి ఇప్పటికే 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెస్తున్నందున కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యంగా లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా ఇంటర్మీడియట్ గిడ్డంగులను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసిపోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ముందస్తుగానే రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. మరో రెండు వారాల పాటు ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా, ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా సాఫీగా కొనుగోళ్లు పూర్తయ్యేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. కాగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పర్యవేక్షణ జరపాలని, నాణ్యమైన బియ్యం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ మంజూరీలు తెలుపాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బోగస్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన జరపాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగూబాయి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వర్షానికి అధ్వానంగా మారిన రోడ్డు”

- అధ్వానంగా మారిన వజ్జెపల్లి-ఉత్నూర్ రోడ్డు
- మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం



ఎల్లారెడ్డి, మే16(తెలంగాణ పత్రిక):గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పల్లెల్లోనే ఉండాలని గొప్ప గొప్ప నేతలు కలలు కన్నప్పటికీ అవి కలలుగానే నిలిచిపోతున్నాయి.కంప్యూటర్ యుగంలో మనిషి పోటీపడి మేధాశక్తిని పెంపొంది అంతరిక్షంలో అడుగుపెడుతున్న ఈ రోజుల్లో రవాణా సౌకర్యం లేక సదాశివనగర్ మండలం వజ్జెపల్లి-ఉత్నూర్ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాలకులు,అధికారులు రవాణా సౌకర్యం పై శ్రద్ధ చూపకపోవడంతో మారుమూల గ్రామాల్లో రహదారి అద్వానంగా మారింది.వజ్జెపల్లి నుండి ఉత్నూర్ వెళ్లే రహదారి సుమారు మూడు కిలోమీటర్ల మేర రహదారి లేకపోవడంతో బురద రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై ప్రైవేటు వాహనాలలో గ్రామస్థులు ప్రయాణం కొనసాగిస్తున్నారు.రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఆర్టీసీ బస్సు సేవలు కూడా ప్రజలకు అందడం లేదని గ్రామస్థులు అవస్థలుపడుతున్నారు.బీటీ రోడ్డు ఉన్నప్పటికీ వర్షాకాలంతో ట్రాక్టర్ కేజీ వీల్స్‌తో తిరగడంతో వరి పొలాల్లోని మట్టి బురద అంత కంకర రోడ్లపై చేరడంతో బురదమయంగా మారి ప్రయాణికులకు అసౌకర్యాన్ని గురిచేస్తుంది.రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు రహదారుల నిర్మాణం దిశగా కృషి చేయాల్సిన పాలకులు,అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఇరు గ్రామాల రహదారి అధ్వానంగా ఉన్నాయని,కొత్త రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకొని వర్షాకాలానికి ముందే కొత్తగా రోడ్డు వేయాలని కోరుతున్నారు.ప్రభుత్వాధికారులు స్పందించి నూతన రోడ్డును నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సత్యూకారి రమేష్ ఆధ్వర్యంలో...



మందమర్రి టౌన్ మే 16 (తెలంగాణ పత్రిక) మందమర్రి ఏరియాలో సీఎంఓఏఐ మందమర్రి ఏరియా అధ్యక్షులు సత్యూకారి రమేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సీఎంఓఏఐ, అధ్యక్షులు ఎం.నరేందర్ తో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి సీఎంఓఏఐ , ఎస్సీసీఎల్ ,బ్రాంచ్ కార్యదర్శి పి .నరసింహులు ని వైస్ ప్రెసిడెంట్ పి .శ్రీనివాస్ ని మరియు రామగుండం -1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ పి .శ్రీనివాస్ ని ఆహ్వానించడం జరిగినది. ఈ సమావేశంలో ఇరువురు ఏరియా అధ్యక్షులు మరియు మిగతా సభ్యులు 2022 -23 యొక్క పిఆర్పి గురించి చర్చించడం జరిగినది, చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న పిఆర్పి ఇప్పటికీ ప్రభుత్వం నుండి అనుమతి రావటంలో జాప్యం జరుగుతున్న విషయంలో ఏరియాలో ఉన్న అధికారులు చాలా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు అంతేకాకుండా అసలు పి అర్ పి ఇస్తారో లేదో అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నట్టు బి ఈ సి, వారికి తెలియజేసినారు .పిఆర్పి అనేది అధికారుల జీతంలో భాగమైన దానిని ఇంతవరకు ఇవ్వకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు సింగరేణి అధికారులకు రావాల్సిన పిఆర్పి గురించి ఇదివరకు దాదాపు 24 సార్లు సంబంధిత అధికారులను కలిసినా మరియు చెన్నూరు ఎమ్మెల్యే శ్రీ .వివేక్ అసెంబ్లీ సమావేశంలో కూడా పిఆర్పి విషయం గురించి మాట్లాడిన ముందుకు పోవడం లేదని గుర్తు చేసినారు .కంపెనీ ఉత్పత్తిలో, రక్షణకు ఎంతో శ్రమించి, సమయాభావం లేకుండా పనిచేస్తున్న అధికారులకు క్రమం తప్పకుండా రావాల్సిన పిఆర్పిని ఇవ్వకపోవడంతో అందరూ అధికారులు కలిసి తదుపరి కార్యాచరణకు సిద్ధం కావాలని తీర్మానించుకున్నారు. అన్ని ఏరియా సీఎం ఓ ఏ ఐ సభ్యులతో కలిసి అసహనాన్ని వ్యక్తపరచుటకు అన్ని ఏరియా అధికారులు సంసిద్ధమవుతున్నట్టు జనరల్ సెక్రెటరీ వైస్ ప్రెసిడెంట్ కి తెలియజేసినారు .రెండు ఏరియాల అధ్యక్షులు మరియు సభ్యులు పిఆర్పి ఇవ్వడంలో జాప్యం జరిగితే అసహనాన్ని వ్యక్తపరచుటకు వివిధ కార్యచరణాలు చేపట్టాలని వాటికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు నాగవర్ధన్, జాయింట్ సెక్రెటరీ ఆర్. నరేష్, రవి మరియు సంతోష్ తో పాటు బెల్లంపల్లి కార్యదర్శి వీరన్న మరియు సభ్యులు ఇతర గనుల అధికారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు .

## మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ...



మే 16 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జరుగనున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుగ్గారం మండల కేంద్రంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల డిఎస్పీ రఘు చందర్,ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేదల కష్టం తెలిసిన నాయకుడు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



మందమర్రి టౌన్ మే 16 (తెలంగాణ పత్రిక)చెన్నూరు ఎమ్మెల్యే పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులకు తాపీ మేస్త్రి భవనిర్మాణ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపిన గౌరవ అధ్యక్షుడు బండి సదానంద్ యాదవ్..... మందమర్రి తాపీ భవన నిర్మాణ కార్మిక సంఘ భవనానికి బోర్వెల్ వేయించి నీటి వసతిని కల్పించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మరియు పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణకు తాపీ భవన నిర్మాణ సంఘ గౌరవాధ్యక్షుడు బండి సదానంద యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండి సదానంద యాదవ్ మరియు భవన నిర్మాణ సంఘ నాయకులు మాట్లాడుతూ రెండు నెలల క్రితం మందమరి పట్టణ 13వ వార్డు లో తాపీ భవన నిర్మాణ సంఘ భవనానికి బోర్వెల్ మరియు ప్రహరీ గోడ మంజూరు చేయించాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంఘ భవనానికి మోటార్ కనెక్షన్ తో బోర్వెల్ వేయించడం ప్రహరి గోడ నిర్మాణానికి మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి మరియు ఎంపీ గడ్డం వంశీకృష్ణకు సంఘం తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సంఘ భవన ఆవరణలో బండి సదానంద్ యాదవ్ సంఘ సభ్యులతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోర్వెల్ ను ప్రారంభించారు. తాపీ సంఘం మేస్త్రీలు 200 మంది కుటుంబాలు ఉన్నాయని ఎల్లప్పుడూ ఎమ్మెల్యే మరియు ఎంపీ కి కృతజ్ఞత కలిగి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల్ రెడ్డి రాగిడి రాంరెడ్డి నాగుల దుర్గయ్య కోట రాజన్న మద్దూరి రాయమల్లు తాపీ సంఘం మేస్త్రీలు లేబరు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సహా తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో శుక్ర, శనివారాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది.హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ఈ వర్షాల వల్ల వాతావరణం చల్లబడి, ఉక్కపోత నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ (టీఎస్‌డీపీఎస్) సమాచారం ప్రకారం, హైదరాబాద్‌లోని లంగర్‌హౌజ్‌లో అత్యధికంగా 58 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, రాజేంద్రనగర్‌లో 57.3 మి.మీ వర్షం కురిసింది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రానున్న రోజుల్లో నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ భారీ వర్షాలు కురిసే

# కూరగాయల మార్కెట్ మార్కెట్ కమిటీకి అప్పగింత...!

## సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో,మే 16(తెలంగాణ పత్రిక)**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో బతుకమ్మ ఘాట్ సమీపంలోని మార్కెట్ ను సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అప్పగించినట్లు చైర్మన్ వెనుముల స్వరూప తిరుపతిరెడ్డి తెలిపారు. ఐదు కోట్ల ప్రజలకు నిధులతో నిర్మాణమైన కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా మారిందన్న భావన పట్టణ ప్రజల్లో ఉండేది. ఈ విషయంలో మొదట్లో వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న కూరగాయల మార్కెట్ మున్సిపల్ స్వాధీనం చేసుకుంది అర్థిదారులు, రైతులు, ఎన్నోసార్లు కూరగాయల మార్కెట్ పరిస్థితులను వివరిస్తూ లేఖలు కూడా రాశారు. ఈ విషయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి అభ్యర్థన మేరకు కూరగాయల మార్కెట్ ను తిరిగి మార్కెట్ కమిటీ స్వాధీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఈమేరకు అధికారికంగా కూరగాయల మార్కెట్‌ను మార్కెట్ కమిటీకి స్వాధీనం చేసినట్లు వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి తెలిపారు. సానుకూలంగా స్పందించి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై స్థానిక ప్రజల్లోనూ పరిచయం వ్యక్తం అవుతుంది. స్వరూప తిరుపతిరెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మార్కెట్ సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. కార్యక్రమంలో తికాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి తో పాటు పలువురు స్థానిక నాయకులు ఉన్నారు.



# ప్రొఫైల్ పిక్చర్‌కు ఫ్రేమ్ కట్టేద్దాం

సోషల్ మీడియాలో చాలామంది ఫొటోలు షేర్ చేస్తుంటారు. పైగా వాటిని ఎడిటింగ్ టూల్స్‌లో చూడ చక్కగా తీర్చిదిద్దుతారు. ప్రొఫైల్ పిక్చర్ విషయంలో అయితే మరింత పర్టిక్యులర్‌గా ఉంటారు. మీరూ అదే కోవకు చెందుతారా? అయితే, 'ఫేస్‌బుక్ ఫ్రేమ్ స్టూడియో'ను ట్రై చేయండి.ఎఫ్‌బీలో ప్రొఫైల్ పిక్‌ను మార్చడానికి ఇదో చక్కని ఆప్షన్.ఈ టూల్ ఉపయోగించడం అంత కష్టం కూడా కాదు! ముందుగా ఫేస్‌బుక్ యాప్ ఓపెన్ చేసి, ప్రొఫైల్‌లోకి వెళ్లాలి. తర్వాత ప్రొఫైల్ పిక్చర్‌ను ట్యాప్ చేసి 'యాడ్ ఫ్రేమ్' ఆప్షన్ ఎంచుకోవాలి! అప్పుడు ఫ్రేమ్ స్టూడియో ఓపెన్ అవుతుంది. అక్కడ కొత్త ఫ్రేమ్‌ను క్రియేట్ చేసుకోవచ్చు. ఇక్కడ డిజైన్ ప్రారంభించడానికి ముందు పీఎన్‌జీ ఫార్మాట్ ఫొటో ఎంపిక చేసుకోవాలి. ఆ ఫొటో సైజు 1 ఎంబీ కన్నా తక్కువగా ఉండాలి. ఆ ఫొటోను ఫ్రేమ్ స్టూడియోకి అప్‌లోడ్ చేయాలి. తర్వాత ఫ్రేమ్ స్టూడియో టూల్స్‌ను ఉపయోగించి కస్టమ్ ఫ్రేమ్‌ను ప్రొఫైల్ పిక్చర్‌కు సెట్ చేసుకోవచ్చు.



దీనికినచ్చిన క్యాప్షన్‌లు,లోగోలు, గ్రాఫిక్స్ కూడా జోడించవచ్చు. డిజైన్ ఓకే అనిపించాక, ప్రివ్యూ చూసుకొని.. అవసరమైతే మళ్లీ ఎడిటింగ్ చేయొచ్చు. డిజైనింగ్ పూర్తయ్యాక 'పబ్లిష్' చేసుకోవచ్చు.

# ఇంత పరిశుభ్రమైన నది మన దేశంలో.. ఎక్కడో మీకు తెలుసా..?



భారతదేశంలో నదులను ఎంతో పవిత్రంగా చూస్తారు. వీటికి 12 ఏళ్లకి ఒకసారి పుష్కరాలు కూడా చేస్తుంటారు. వీటి ద్వారా కొన్ని ప్రాంతాలకు తాగునీరు లభిస్తుంది. అయితే మన దేశంలో ఎన్నో నదులు ఉన్నాయి. వీటిని పూజించడం మాత్రమే కాకుండా పంటలకు అన్నింటికి కూడా ఉపయోగపడుతుం టాయి. సాధారణంగా సముద్రాలు, నదులు అనేవి ఎక్కడైనా కూడా శుభ్రంగా ఉండవు. వీటిలో ఎక్కువగా కాలుష్యమైనవే ఉంటాయి. ప్లాస్టిక్ చెత్తా, చెదారం వంటివి ఎక్కువగా ఉంటాయి.

అయితే నదుల్లో నీరు స్వచ్ఛంగానే ఉంటుంది. కానీ ఈ మధ్య కాలంలో కొందరు వాటిని పాడు చేస్తున్నారు. అక్కడికి టూర్ అని వెళ్లి ఎక్కువగా తాగడం,తిన్నవి అన్ని కూడా అందులో వేసేస్తారు. వీటికి ఆ నదులు బాగా పాడవుతాయి.

అయినా కూడా భారతదేశంలో ఎన్నో నదులు వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, సంస్కృతికి బాగా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా గంగా, యమునా, బ్రహ్మపుత్ర, గోదావరి వంటి ప్రధాన నదులు వ్యవసాయానికి బాగా ఉపయోగపడుతున్నాయి. అయితే మన దేశంలో ఓ నది మాత్రం చాలా శుభ్రంగా ఉంటుంది. అసలు ఇందులో ఎలాంటి చెత్త లేకుండా చాలా పరిశుభ్రంగా కనిపిస్తుంది. ఇంతకీ ఆ నది ఏదో ఈ ఆర్టికల్‌లో చూద్దాం. భారతదేశం దాని వ్యవసాయం,

# మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 05 రోజులు జైలు శిక్ష




**తెలంగాణ పత్రిక మే 17 జగిత్యాల జిల్లా ప్రతినిధి:**

జిల్లా ఎస్పీ శ్రీఅశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో దేవాండ్ల శ్రీధర్,తండ్రి: పుల్ల రావు, **27yrs**, భీమవరం, ఆంధ్ర ప్రదేశ్ అను వ్యక్తి **482 mg/100ml** ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా, అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి.కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి 05 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్.ఐ గారు మాట్లా డుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు.


# తెలంగాణకు కొత్త ఎయిర్ పోర్టులు!

హైదరాబాద్: తెలంగాణలో ఎయిర్‌పోర్టులు చాలా తక్కువ. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగు, ఐదు ఎయిర్‌పోర్టులు ఉంటే.. రాష్ట్రంలో మాత్రం హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎక్కటే దిక్కు. బేగంపేట ఎయిర్‌పోర్టు వీఐపీల కోసం వినియోగిస్తుండగా.. వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు నిజాం కాలంలో సేవలందించేది. ప్రస్తుతం మాత్రం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కీలక ప్రకటన చేశారు. పొరుగు రాష్ట్రాల్లో బస్ డిపోల మాదిరిగా ప్రతి 150 కి.మీ ఎయిర్‌పోర్టులు ఉంటే తెలంగాణలో మాత్రం అందుబాటులో లేవని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ మేరకు వరంగల్ మామునూరు,

కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు నిర్మించాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు సైతం పంపించారు.తాజాగా.. తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుపై ఆశలు చిగురిస్తున్నాయి. తాజా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా..120 కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని నాలుగు ప్రతిపాదిత ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. ప్రస్తుతం వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టుకు 696.14 ఎకరాల భూమి ఉంది.



# బర్గర్ జంక్ ఫుడ్డేనా?



చాలామంది పిజ్జా, బర్గర్లను జంక్‌ఫుడ్ కిందజమకడుతుంటారు. బర్గర్‌లో కూరగాయల ముక్కలు, బ్రెడ్, కొంచెం చీజ్ మాత్రమే ఉంటాయి కదా%ా% నిజంగా ఇది జంక్ ఫుడ్ కిందకే వస్తుందా? ఆరోగ్యానికి మంచిది కాదా? బర్గర్‌లో బన్, కూరగాయల ముక్కలు, మయోనీజ్, సాస్‌లు ఉంటాయి. ఇందులో బన్‌ను మైదాతో చేస్తారు. కాబట్టి అందులో పోషకాలు ఏమీ ఉండవు. ఇక, మయోనీజ్‌లో అనారోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. కొన్నిసార్లు గుడ్డుతో చేసినప్పటికీ అందులోనూ సంతృప్త కొవ్వులు (శాచురేటెడ్ ఫ్యాట్స్) ఎక్కువగా ఉంటాయి. ఇవి కూడా ఆరోగ్యానికి మంచివి కావు. ఇక, మనం మంచివిగా చెప్పుకొనే కూరగాయల ముక్కలు మొత్తం బర్గర్ పరిమాణంతో పోలిస్తే 10 శాతం మాత్రమే. అంతేకాదు, వాటితోపాటు అందులో ఉండే పొటాటో టిక్కీ, వెజ్ టిక్కీలు, ఒకవేళ నాన్‌వెజ్ బర్గర్ అయితే చికెన్ పాటీస్‌లాంటివి డీప్ ఫ్రై చేసిన వంటకాలే! అంటే నూనెలో ముంచి తీసే ఇవి కూడా శరీరానికి ఏమంత మంచివి కావు. కాబట్టి ఇందులో 10 శాతం మినహాయిస్తే, బర్గర్‌ని పోషక విలువలు లేని ఫుడ్‌గానే చెప్పాలి.

ఇలా మార్చేయొచ్చు బర్గర్‌ను అటు రుచికరంగానూ, ఇటు ఆరోగ్యానికి మేలుచేసేదిగానూ మనం తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం, బన్‌ని ముడి గోధుమపిండి (హోల్ వీట్ ఫ్లోర్)తో గానీ, రాగులు, ఓట్స్, గోధుమల లాంటి వాటిని కలిపి చేసే మల్టీగ్రెయిన్ ఆటాతో గానీ చేసుకోవచ్చు. మసూర్ దాల్‌ను నానబెట్టి కూడా బన్‌ని చేస్తున్నారు. గోధుమపిండిని ప్రత్యేక పద్ధతుల్లో పులియబెట్టి సాడౌను చేస్తున్నారు. దీంతోనూ బన్ బాగుంటుంది. వీటితో మైదా సమస్య ఉండదు.

ఇంట్లో చేసిన పుదీనా చట్నీని సాస్‌ల మాదిరి వాడొచ్చు. హంగ్ కర్డ్‌లో సాల్ట్ పెప్పర్ చాట్ మసాలా కలుపుకొంటే మయోనీజ్ బదులుగా పనికొస్తుంది. ఆలుగడ్డ ఉడకబెట్టి తక్కువ నూనెతో షాలో ఫ్రై చేసిగానీ, ఓవెన్‌లో టిక్కీలాగా చేసుకొనిగానీ వాడుకోవచ్చు. మాంసాహారులైతే చికెన్ ఉడికించి, దాన్ని షాలో ఫ్రైలాగా చేసి పెట్టుకోవాలి. నచ్చిన కూరగాయల ముక్కలను పొడవుగా తరిగి బర్గర్ తయారు చేసుకుంటే సరి. అయితే ఇలా చేసినా కూడా ఇందులో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వాళ్లు ఎప్పుడో ఒకసారి మినహాయిస్తే, తరచూ తినకపోవడమే మంచిది.

# తమిళనాడే లక్ష్యంగా కమల దళం..!

చెన్నై: దక్షిణాదిలో పాగా వేసేందుకు స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందులో భాగంగానే తమిళనాడులో గత కొన్నిరోజులుగా పొలిటికల్ డ్రామాకు తెరతీస్తోంది. తమిళనాడులో పాతమిత్రుడితో కలిసి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది బీజేపీ.తమిళనాడులో ఏడాదిలోపే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారంలో ఉన్న డీఎంకే కాంగ్రెస్ సహా మిత్ర పక్షాలు కలిసి ఈసారి కూడా కూటమిగా బరిలోకి వెళ్ళాలని భావిస్తోంది. ఇక నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి తాను ఒంటరిగా పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ముందుగా ఏఐడీ ఎంకేతో కలిసి పోటీ చేసి అధికార భాగస్వామ్యంతో డిప్యూటీ సీఎంగా ఉండేలా ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి.. ఏపీలో టీడీపీ- జనసేన ఫార్ములా లోనే విజయ్ కూడా రాజకీయాల్లో తన ప్రయత్నా లను మొదలు పెడతారని జోరుగా చర్చ జరిగింది. అధికార ఆఓఐను గద్దెదించేందుకు పక్కా ప్రణాళికతో వెళ్తోంది.తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా మారింది.. అధికార డిఎంకె ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.. అందుకు గట్టి ఓటు బ్యాంకు కలిగిన పార్టీలతో కలిసి వెళ్తేనే అది సాధ్యమని విశ్లేషకులు చెబుతుంటే.. విపక్షాల వ్యూహాలను డిఎంకె మాత్రం ఏ మాత్రం లెక్క చేయడంలేదు. బీజేపీ ఈసారి దక్షిణాన కొట్టి తీరాలన్న కసితో చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్ని కావు. అలా బీజేపీ వేస్తున్న ఎత్తులకు డీఎంకే ఎత్తుకు పైఎత్తు వేస్తూ.. జనంలో సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ ప్రతిపక్షాలకు ఎక్కడా అందడం లేదు.తమిళనాడులో పాగా వేయాలన్న ప్రయత్నాల్లో ఉన్న భారతీయ జనతా పార్టీ వ్యూహంతో ముందుకు వెళుతోంది. అయితే ఎక్కడో తేడాగా ఉందన్న చర్చ జరుగుతోంది. పొత్తు కోసం ఏఐడీఎంకే నుంచి దూరమైన అందరినీ కలిపేలా బీజేపీ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. పొత్తులను సెట్ చేయడం.. మాజీ ముఖ్యమంత్రులు ఓ పన్నీర్ సెల్వం, పళనిస్వామి, శశికళను కలిపి బీజేపీ చేస్తున్న కూటమి ప్రయత్నాలకు ఏఐడీఎంకే షరతులు పెడుతోం ది. అలా పెట్టె షరతుల్లో కొన్ని విషయాల్లో తగ్గుతున్నా మరి కొన్ని అంశాల్లో బీజేపీ ఏమాత్రం తగ్గడం లేదు.తమిళనాడులో ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే సహా మరి కొన్ని పార్టీలను కలిపి కూటమిగా ఏర్పాటుచేసి అధికారంలోకి రావాలనిబీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఐదేళ్ల వరకు రాష్ట్రంలో డీఎంకేతో సమానంగా బలమైన పార్టీగా ఉన్న ఏఐడీఎంకేలో చీలికతో కాస్త బలహీన పడింది. గతంలో జయలలిత జైలుకెళ్లిన సందర్భంలో నమ్మినబంటుగా ఉన్న ఓ పన్నీరు సెల్వం పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే జయల లిత నచ్చులి శశికళ కూడా పార్టీకి దూరమైంది. మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి పార్టీని లీడ్ చేస్తున్నారు. మునుపటిల పార్టీకి బాగుండాలంటే ఈ ముగ్గురు కలవాల్సిన అవసరం ఉందని భావించిన బీజేపీ అందర్నీ కలిపే ప్రయత్నం మొదలు పెట్టింది.ఇటీవల పొత్తుల విషయంపై చర్చించేందుకు ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి పలని స్వామి ఢిల్లీ వెళ్లి అమిత్ షా సహా పలువురు ముఖ్యనేతలను కలిశారు. అయితే ఆ సమయంలో బీజేపీకి ఏఐడీఎంకే తరఫున పళని స్వామి కొన్ని షరతలు పెట్టినట్టు తెలుస్తోంది. అందులో ముఖ్యమైనది తమిళనాడుబీజేపీ చీఫ్‌గా ఉన్న అన్నమలైను ఆ బాధ్య తల నుంచి పక్కన పెట్టాలని విధించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల అన్నమలై పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అలాగే ఏఐడీఎంకే పార్టీలోకి పన్నీరు సెల్వం మళ్లీ తీసుకొచ్చే ప్రతిపా దనను కూడా ఆయన విభేదించినట్లు తెలుస్తోంది. తమిళనాడులో జరిగినప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పొత్తుల విషయమై మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రులు ఈపీఎస్-ఓపిఎస్ ఇద్దరికీ వేరువేరు గా మోదీ అపాయింట్‌మెంట్ ఫిక్స్ అయింది. ఓపిఎస్‌కూ కూడా అపాయింట్‌మెంట్ దక్కడం పట్ల ఈపిఎస్ కినుక వహించినట్టు తెలు స్తోంది. అందుకేప్రధానిని కలిసిఆలోచనను విరమించుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి ప్రధాని షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు ప్రకటన వచ్చింది. ఎలాంటి రాజకీయ సమావేశాలు భేటీలు లేవని ఓపిఎస్ అపాయింట్‌మెంట్ కూడా రద్దు చేసినట్టు తెలుస్తోంది. ఇటీవల తమిళనాడు చీఫ్ పదవికి రాజీనామా చేసిన అన్నమలై కూడా ఒకంత అసంతృప్తితో ఉన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంలో అధ్యక్ష పదవి అనేది నాకు ఉల్లిపాయతో సమానం అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. ఓపిఎస్-టిటివి దినకర్, శశికళ పళని స్వామి అందరిని కలపాలని బీజేపీ ప్రయత్నాలకు ఈపీఎస్ సుముఖంగా లేరన్నది తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. వీటన్నింటిపై బ్యాక్ గ్రౌండ్‌లో అన్ని వర్క్‌వుట్ చేసుకున్నాక పొత్తులపై ముందుకు వెళ్లాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే మోదీ పర్యటనలు షెడ్యూల్ మార్పులు చేసి పొలిటికల్ మీటింగ్స్ అన్ని రద్దు చేసినట్లు తెలుస్తోంది.వచ్చే రెండు మూడు రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు నియామకం అయ్యాక అన్ని పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత పొత్తుల విషయంలో క్లారిటీ ఇవ్వాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ.




Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# బెల్టు షాపులలో బహిరంగ గానే మద్యం విక్రయాలు
# అడ్డు అదుపు లేకుండా సాగుతున్న వైనం

## గ్రామంలో బెల్ట్ షాపులను తొలగించాలని యువకుల వినతులు - బార్లను ను తలపిస్తున్న బెల్ట్ షాపులు - అధిక ధరలకు మధ్య విక్రయాలు -స్పందించని ఎక్సైజ్ శాఖ అధికారులు



కామారెడ్డి, మే 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని కొన్ని గ్రామాల్లో కోడి కూయకముందే మద్యం ఏరులై పారుతున్నది . ఊరురా ఎంత లేదన్న నాలుగు నుంచి ఐదు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. పెద్ద గ్రామాలైతే రెట్టింపు స్థాయిలో నడుస్తున్నాయి. అడ్డుకునే వారే అండదండలు అందించడంతో గ్రామంలో జోరుగా బిల్డ్ షాపులు నిర్వహిస్తున్నారు. వైన్స్ యజమానుల కనుసన్నాల్లో ఈ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. పోలీసులు ఎక్సైజ్ శాఖ అధికారులు వైన్స్ యజమానులు బెల్ట్ షాపుల నుంచి ప్రతినెల డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రం అయిందంటే చాలా మధ్య ఎందుకు అన్నాడు జాతరను తలవిస్తున్నాయి. వయసు సంబంధం లేకుండా పిల్లలకు సైతం మధ్య ఆమ్ముతున్నారు. అనేకచోట్ల రోడ్ల వెంట దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి రోడ్లపైనే తాగేస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి అధికారులు చూస్తూ ఉన్నట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో బెల్ట్ వ్యాపారం మూడు పూలు .. అన్న చందంగా సాగుతుంది మండలంలో మద్యం బెల్ట్ షాపులు ఊరూరా విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ గ్రామాలలో పుట్టగొడుగుల బెల్ట్ షాపులు వీధి వీధికి ఏర్పాటు అవుతున్నాయి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి బెల్టు షాపుల నిర్వాహకులు యదేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్నారు గ్రామాల్లో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులకు వైన్ షాప్ ల ద్వారా అమ్మకాలు చేపడితే వైన్ షాపులో లైసెన్నును రద్దు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీచేసిన అవి ఏవి పట్టించుకోకుండా మండల కేంద్రంలోని ప్రధాన వైన్ షాప్ ల ద్వారా బిల్ షాప్ లకు యదేచ్ఛగా మద్యం విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహనకు మద్యం దుకాణదారులు పూర్తిస్థాయిలో ప్రోత్సహించడంతో ప్రతి గ్రామాల్లో మద్యం ఏర్లే పారుతుంది పర్యవేక్షణ చేయాల్సిన ఎక్సైజ్, పోలీస్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడంతో సిండికేట్ వ్యాపారులు గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణను దర్జాగా కొనసాగిస్తున్నారు లైసెన్స్ ఉన్న మద్యం దుకాణంలోనే మద్యం అమ్మకాలు చేపట్టాల్సి ఉండగా వచ్చిన స్టాకు వచ్చినట్టే బెల్ట్ షాపులకు బాహాటంగానే తరలిస్తున్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నప్పటికీ సమాధిత శాఖ అధికారులు బెల్ట్ షాప్ నిర్వాహకులు వద్ద మామూలు తీసుకొని గ్రామాలలో బెల్ట్ షాపులే లేవన్నట్లుగా నిర్లక్ష్యంగా వివరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం ఒకపక్క బిల్డ్ షాప్ లో నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్న ఆ హెచ్చరికలను అక్షయ అధికారులు బెల్ట్ షాపు వివాహకులు పెడచెవిన పెట్టి వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. గ్రామాలలో యువకులు, వృద్ధులు, మహిళలు ,సైతం మద్యానికి బానిసై తమ విలువైన జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారని, మండలంలోని దోమకొండ మండలం అంబర్పేట ముత్యంపేట చింతామణి పల్లి బీబీపేట మండలం యాడవరం మాందాపూర్ జనగామ మాల్ తుమ్మెద, నాగిరెడ్డిపేట గ్రామాలలో కొంతమంది యువకులు గ్రామాల్లో ఏర్పాటు చేసి ఏదేచ్ఛగా కొనసాగుతున్న మద్యం బెల్టు షాపు దుకాణాలను వెంటనే తొలగించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రలను అందజేశారు. నాగిరెడ్డిపేట గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూడు మద్యం బెల్టు దుకాణాలను నిర్వహిస్తున్నారని దీంతో గ్రామంలో యువత వృద్ధులు మద్యానికి బానిసై ఆరోగ్యం పాలవుతున్నారన్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు తెల్లవారుజామున 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు నిర్వహిస్తుండడంతో మద్యానికి బానిసై కొన్ని కుటుంబాలు ఆర్థికంగా మానసికంగా చిన్నాభిన్నమై గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం





కలిగిస్తుంది అన్నారు. మండలంలోని మాల్తో మీద గ్రామంలో సైతం బెల్ట్ షాప్ లోనే విచ్చలవిడిగా కొనసాగిస్తూ ప్రజలను మద్యానికి బానిసలు మారుస్తున్నారని గ్రామంలోలో కొనసాగుతున్న మద్యం దుకాణాలను అధికారులు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు మండలానికి ప్రభుత్వం ఒక మద్యం దుకాణాన్ని మంజూరు చేసింది ఈ షాపు ద్వారానే మండలంలోని కొన్ని గ్రామాలలో బెల్ట్ షాపులకు మద్యం సర్పంచి చేస్తుండగా మరికొన్ని గ్రామాల్లో ఎల్లారెడ్డి కేంద్రంలోని వైన్ షాపుల ద్వారా మద్యం కొనుగోలు చేస్తూ గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో బెల్ట్ షాపు నిరాకులు కొనసాగిస్తున్నారు గ్రామాల్లో బెల్ షాపుల నిరాకులు అధికారులకు మామూలు ముట్టజెప్పడంతో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు బెల్ట్ షాపుల వైపు కన్నెత్తి చూడకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## సోమవారం జరిగే తిరంగా
# యాత్ర ను విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 16:ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 19వ తేదీ సోమవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణచౌక్ చౌరస్తా నుండి టవర్ సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొంటారని , ప్రోగ్రాంను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.మే 19 సాయంత్రం 5 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి తిరంగా యాత్ర ప్రారంభమవుతుందనీ, బిజెపి శ్రేణులు అందరూ ఈ ప్రోగ్రాం లో పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తగిన కృషి చేయాలన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు.ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, .26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు.పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు.చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు.భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులుగడిపేలాచేశారని,రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నా మన్నారు. జిల్లా , మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోని
# ధాన్యాన్ని వెంటనే తరలించాలి

### -రైతన్న పై కన్నెర్ర చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..-వ్యవసాయ మార్కెట్ లో నిరసన వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు..

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కాంటలు వేసి మిల్లులకు తరలించాలని,నిరసన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ సంధర్బంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,రైతులు మట్టికొట్టేలా కష్టపడి పండించిన పంటను నెలలుగా కొనుగోలు చేయకుండా, కేంద్రాల్లో పేరుకుపోయేలా చేయడం వల్ల ధాన్యం వర్షాల కారణంగా పాడవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రైతన్నలు కన్నీరు పెట్టుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. తొర్రూరు మండలంలో స్థాపించిన 19 కొనుగోలు కేంద్రాల్లో ఒక్క కేంద్రంలో కూడా పూర్తిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగియలేదని తెలిపారు. రైతులు ఎండలో నిలబడి, ఎదురు చూస్తుండగా పిట్టల రైతులు తీవ్ర వడదెబ్బతో అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. “రైతు సమస్యల పట్ల కాంగ్రెస్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, రైతన్నపై ప్రేమ ఉంటే వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని” బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు, రైతులను ఇబ్బంది పెట్టే విధంగా



వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,మాజీ జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్,పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు,మాజీ ఎంపిటిసి ఆశయ భూషణ్,ఉప్పలయ్య,సీనియర్ నాయకులు శామకూర ఐలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ జనార్ధన్ రాజు, నాయకులు లేగల వెంకటరెడ్డి, కుమారస్వామి, మాజీ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ తొర్రూరు మడిపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు నిరసన కార్యక్రమాలు పాల్గొన్నారు.

# డెంగ్యూ పై అవగాహన ర్యాలీ

మెట్టుపల్లి, మే, 16,( తెలంగాణ పత్రిక ). మెట్టుపల్లి మండలం లోని వెంపేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలం నందు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ అవగాహన సమావేశము ఏర్పాటు చేసి డెంగ్యూ ర్యాలీ నిర్వహించినైనది. వైద్యాధికారి అంజిత్ రెడ్డి అధ్యక్షతన సబ్ యూనిట్ ఆఫీసర్ మీర్జా విలాయత్ బిగ్. మరియు హెచ్ ఈ ఓ రమేష్ మాట్లాడుతూ సమాజంలో భాగ్యస్యామ మై డెంగ్యూ ను నివారించాలన్నారు దోమలను నిర్మూలించండి దోమ కాటు నుండి రక్షించండి అని పిలుపునిచ్చారు ప్రతి మంగళవారము శుక్రవారం డ్రైడేగా పాటించి నిల్వ ఉన్న నీటిని తొలగించి ఆరబెట్టి మళ్లీ నీటిని నింపుకోవాలని తెలిపారు ఇళ్లలోని కుండీలలలో నిల్వ ఉన్న నీళ్లను టైర్లలో కూలర్ లలో ఉన్న నీటి ని తొలగించాలన్నారు ఇంటి పక్కన నీరు నిలవకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీస్



మీర్జా విలాయత్ బెగ్ డాక్టర్ నాగార్జున మరియు హెచ్ ఈ ఓ రమేష్ గారు సూపర్వైజర్ అచ్యుత్ రావు .సువర్ణ ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లూరు కుటుంబానికి సీపీఎం అండ!

## జిల్లా నేతలతో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందిస్తాం:శీలం

వేంసూరు,మే16,(తెలంగాణ పత్రిక) సీపీఎం పార్టీ సీనియర్ నేత,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఎడమ కాలు మెలి తిరిగి కింద పడి ఫ్యాక్చర్ అయిన విషయం విదితమే.అట్టి విషయాన్ని తెలుసుకున్న సత్తుపల్లి డివిజన్ సీపీఎం కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి,సీపీఎం ఖమ్మం జిల్లా కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్,సత్తుపల్లి పట్టణ సీపీఎం కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు లు శుక్రవారం వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మల్లూరు నివాస గృహంలో మంచానికి పరిమితమైన చంద్రశేఖర్ సతీమణి ను పరామర్శించారు. ఓదార్చారు.సీపీఎం పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు.జిల్లా నేతలతో మాట్లాడి ఖమ్మం నగరంలో నాణ్యమైన వైద్యం అందించే దానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వెంటనే జిల్లా నేత విక్రమ్ తో చరవాణి లో శీలం సంభాషించి సహకరించాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో: జమ్ముల ఉమా మహేశ్వరరావు,మల్లెల్లి చెన్నారావు,శివకుమారి,సృజన తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ
# దినోత్సవం జిల్లా కలెక్టర్’లో సమన్వయ సమావేశం

### - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 16 తెలంగాణ పత్రిక: జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధికారి డా.అల్లె.శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లాల్లోని అధికారులకు, ప్రభుత్వ వైద్యాధికారులకు, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లకు, ప్రైవేట్ దయాగ్నోస్టిక్ పరీక్ష కేంద్రాల ల్యాబ్ టెక్నీషన్లకు జిల్లా సమన్వయ సమావేశం జరిగింది. నీటి నిలువ ఉండే ప్రదేశములను, మురికి కాలువలు పరిశుభ్రం చేయాలి, పాత టైరులు,పాత సీసాలు, డబ్బలు, కొబ్బరికాయలో నీటి నిలువ లేకుండ చేయాలి. ఇప్పటినుంచే ప్రతి శుక్రవారం పారిశుధ్య, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం, వర్ష కాలంలో వచ్చే సీజినల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేయాలని, వర్ష కాలంలో మంగళవారం, శుక్రవారం పరిసరాల పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించినారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల యందు డెంగ్యూ రాపిడ్ టెస్టులు ఎక్కువగా చేయాలి, రాపిడ్ టెస్టు పాజిటవ్ వచ్చిన వారికీ ఏలిసా టెస్టు ఖచ్చితంగా చేయించుట, పాజిటవ్ కేసు వచ్చిన పరిసరాల్లో వ్యాధి కారకలను గుర్తించి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిజిఎస్ సూపరింటెండెంట్ డా రంగారావు,డి సి హెచ్ ఎస్ డా చైతన్య గౌడ్, ఉప జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.బండారి శ్రీనివాసులు, ప్రొగాం అధికారి డా.సాయినాథ్ రెడ్డి, అధికారులు



డా.రామచంద్ర రావు,డా జాన్సి,డా పరిమళ, డా మంజుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ల్యాబ్ నిర్వాహకులు, ల్యాబ్ టెక్నీషన్లు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్‌ను సన్మానించిన వామపక్ష నాయకులు

శంషాబాద్, మే 16 (తెలంగాణ పత్రిక బ్యూరో):నూతనంగా శంషాబాద్ ఆర్జీఐ పోలీస్ స్టేషన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్‌ను వామపక్ష నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రా గిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,“పోలీసు వ్యవస్థ ప్రజల విశ్వాసాన్ని కలిగి ఉండాలి. న్యాయబద్ధంగా, పారదర్శకంగా, బాధ్యతతో పని చేయడం వల్లే ప్రజలకు న్యాయం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం,” అని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోనూ ప్రజల సమస్యలను గుర్తించి, తక్షణమే స్పందించేలా పోలీసు వ్యవస్థపనిచేయాలన్నారు. శంషాబాద్ నియోజకవర్గం విస్తరిస్తున్న నేపథ్యంలో నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సిపిఐ నాయకులు సూచించారు.పోలీసు విధానాన్ని ప్రజలతో కలిపి నడుపుతాను: లిఏసీపీఈ సందర్భంగా మాట్లాడిన ఏసీపీ శ్రీకాంత్ గౌడ్,“ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడం మా మొదటి బాధ్యత. శంషాబాద్ ప్రాంతాన్ని శాంతియుతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరితో సమన్వయం సాధిస్తాను. ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు సూచనలు, సహకారం అందిస్తారని ఆశిస్తున్నాను,” అని తెలిపారు.సానుకూల వాతావరణంలో సన్మానంసన్మాన కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. చివరగా సిపిఐ నాయకులు ఏసీపీకి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ పోలీసులకు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు



## ఈదురు గాలులతో వర్ష బీభత్సం



గుండాల, తెలంగాణ పత్రిక:: గుండాల మండల వ్యాప్తంగా గురువారం రాత్రి ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవగా రోడ్లపై చెట్లు విరిగి పడి రాకపోకలు స్తంభించాయి. మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో విరిగిన విద్యుత్ స్తంభాలు తెగిన వైర్లు, వర్ష బీభత్సానికి శీల. లింగస్వామి (వికలాంగుడు ), సురిగల జయమ్మ, జక్కుల లక్ష్మి ల ఇంటి పైకప్పులు లేచిపోవడంతో తాము నివాసం ఉంటున్న గూడు కాస్త కూలడంతో చేసేదేమీ లేక తలలు పట్టుకుంటున్నారు. వర్షం, పిడుగుపాటు కారణంగా రామారం గ్రామంలో మలిపెద్ది బక్కారెడ్డి కి చెందినరెండు గేదలు మృతి చెందాయి. వాటి విలువ సుమారు 1,40,000 ఉంటుందని నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పవిత్ర హజ్ యాత్ర కు బయలుదేరిన పాలెం ముస్లింలు



మఠంపల్లి, మే 16(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన ముస్లిం సహోదరులు శుక్రవారం పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరారు. ఈసందర్భంగా గ్రామముస్లిం సహోదరులు హృదయపూర్వక దువ్వాలతో అల్లాహ్ తాలా మీ హజ్ యాత్రకు కుబూల్ చేయాలనీ మీ ప్రతి అడుగు పవిత్రత వైపుకే సాగాలి... రసూల్ సల్లల్లాహు అలైహివ సల్లం ధర్మాన్ని చేరుకునే ఈశుభసందర్భం మీజీవితాలను వెలుగుగా మారాలని ప్రార్ధనలు చేశారు. అల్లాహ్ మీప్రయాణాన్ని సురక్షితంగా పూర్తి చేయాలనీ మీరు మళ్ళీ సుఖంగా తిరిగి రావాలని మనసుపూర్తిగా కోరుకుంటున్నామని హజ్ ముబారక్ దువాలో మమ్మల్ని మర్చి పోవద్దని కోరుకున్నారు.

## మరమ్మతుల కారణంగా బేతిగల్ సబ్స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిపివేత...



వీణవంక ప్రతినిధి, మే16( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం బేతిగల్ సబ్స్టేషన్ లో మూడవ శనివారం విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా బేతిగల్, వల్బపూర్ గ్రామాలలో సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని, వీణవంక ట్రాన్స్కో ఏఈ సురేశ్వర చారి ఓ ప్రకటనలో తెలిపారు.

## జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ మెదక్ జిల్లా నూతనంగా ఎంపికైన అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



వెల్దుర్తి, ఏప్రిల్ 16, (తెలంగాణ పత్రిక):జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ మెదక్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ లను సన్మానించిన యాదవ సంఘం తూప్రాన్ మండల అధ్యక్షులు కేశబోయిన మహేష్ యాదవ్ ఘనంగా సన్మానించారు.

## చల్లా కృష్ణ ఇంట ఉప్పలమ్మ వేడుక - హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 16): ఖమ్మం కాంగ్రెస్ పార్టీ 59వ డివిజన్ (దానవాయిగూడెం) సీనియర్ నాయకులు చల్లా కృష్ణ ఇంట్లో ఉప్పలమ్మ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హజరయ్యారు. అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చల్లా కృష్ణ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు

# భారతీయ జనతా పార్టీకి లేదు..

### మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్..



వీణవంక ప్రతినిధి,మే16( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గంపై అనుచిత వాక్యాలు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల తెలంగాణ లో నేడు ఆర్థిక పరిస్థితి ఈ దుస్థితికి కారకుడైన తొలి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీ నాయకులరా తస్మాత్ జాగ్రత్త అని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా బాగా ఉండే తెరాస అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి ఆర్థిక మంత్రి గా పని చేసిన బీసీ ముసుగు లో ఉన్న రాజేందర్ రెడ్డీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి రాష్ట్రం దివాలా తీస్తుంటే ఏ రోజు ఎదురు చెప్పని, ఈరోజు రాష్ట్ర పరిస్థితి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా ఈటెల రాజేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి,కర్ర తిరుపతి రెడ్డీ,చదువు జైపాల్ రెడ్డీ, ఈదునూరి పైడి కుమార్, మ్యాక వీరయ్య,మసాడి చొక్కా రావు,సమ్మిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎన్నటికీ మర్చిపోను

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ...



నర్సంపేట మే 16 (తెలంగాణ పత్రిక) :దుగ్గొండి,నర్సంపేట,నల్లబెల్లి మండలాలలో ఏర్పాటు చేసినటువంటి సంస్థాగత,నిర్మాణ సన్నహాక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అబ్జర్వర్ అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ:-...ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు.సమర్థ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని,ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో పదవైన,ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని,బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు,మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు....ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, టిపిసిసి సభ్యులు ఎన్ ఎం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండలం అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నల్లబెల్లి మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, మండల,డివిజన్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## మినరల్ వాటర్'తో ఆరోగ్యం పదిలం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ - అయ్యవారిపల్లి గ్రామంలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

వనపర్తి మే 16 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలం అయ్యవారిపల్లిలో కమ్యూనిటీ ప్యూరీ వాటర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ప్లాంట్'ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనిషికి నీరు జీవనాధారమని ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛమైన నీటిని తాగాలని ఈ మినరల్ వాటర్ వల్ల లవణాలలతో కూడిన నీరు లభిస్తుందని తెలిపారు. ఇది సాధారణంగా సహజ మినరల్ స్ప్రింగ్స్ నుండి వస్తుంది. ఈ నీటిలో లవణాలు, ఇతర ఖనిజాలు ఉంటాయని అన్నారు. ఇవి ప్రత్యేకమైన రుచిని, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని ఇందులో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు అదనంగా ఉంటాయన్నారు. జీర్ణక్రియ మెరుగుపరుస్తూ మూత్రపిండాలు శుభ్రపరుస్తాయనీ, రక్తపోటును తగ్గిస్తుందనీ ఎముకలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. వీటిలో సాధారణ నీటి కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నందువలన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి, కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ మేనేజర్, రమేష్, సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, ముజీబ్, గ్రామ పెద్దలు దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ బాలుర గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం




మెట్టుపల్లి, మే, 16,( తెలంగాణ పత్రిక )మెట్టుపల్లి పట్టణంలో శుక్రవారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు కళాశాల మైనార్టీ విభాగంలో అయిదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఎంపీసీ బైపీసీలలో అడ్మిషన్లకు ఆహ్వానం పలుకుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు మసీదులలో క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ పాఠశాలలో కల్పిస్తున్న , వసతుల గురించి మైనార్టీ సోదరులకు అవగాహన కల్పించడానికి ప్రతి మసీదులలో స్టాల్స్ ఏర్పాటు చేసినారు. ఈ స్టాల్స్ లో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పుస్తకాలు, బూట్లు, బ్లాంకెట్ ప్లేట్, గ్లాస్, మూడు జతల దుస్తులు, స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు ఆట వస్తువులు తదితర వాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సాధారణ విద్యార్థితో అసాధారణ ఫలితాలు సాధిస్తున్న మైనార్టీ గురుకులంలో తమ పిల్లలకు అడ్మిషన్ తీసుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని ప్రిన్సిపల్ కోరారు.

# ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )మే 16 ధాన్యం కొనుగోళ్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిర్వహణపై తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత కోల్పోకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తారుపాళాలు (టార్పాలిన్లు), గన్ని సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు, ఐకెపి, శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గన్ని సంచులు,టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని, రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాక్టర్లు, లారీల వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమ శాతం కొంచెం ఎక్కువగా వున్నా ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు ,డీలర్లకు సూచించారు . ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమయ్యేలా



ఆన్లైన్లో ఖాతా వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిపోకుండా ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జొన్నలకు ఏం.ఎస్.పి ద్వారా గిట్టుబాటు ధర రూ.3371 అందిస్తోందని, ఇది మార్కెట్లో రైతులకు వస్తున్న ధరతో పోలిస్తే రూ.1400 అధికమని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల మేరకు జొన్నలు కొనుగోలు చేస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ




వనపర్తి జిల్లా పెబ్బేరు 16 మే (తెలంగాణ పత్రిక) జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా శుక్రవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బందిచే పట్టణం లో ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా: ప్రవళిక మేడమ్ , పి హెచ్ ఎన్ లీలమ్మ, హెల్త్ సూపర్వైజర్ పార్వతి, హెల్త్ అసిస్టెంట్ లు రాజశేఖర్, తిరుపతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం బస్టాండ్ అవుట్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ




కరీంనగర్ టౌన్,మే16(తెలంగాణ పత్రిక):కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం కరీంనగర్ బస్టాండులోని ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అవుట్ పోస్ట్లోని సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం అవుట్ పోస్ట్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన కమీషనర్, బస్టాండ్ ఆవరణలో నిరంతరం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పెద్దపీట వేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కి విన్నపం

కొత్తగూడెం ఆర్ సి మే 16 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం పరిధిలోని ఏ యొక్క వైన్ షాప్ లో కూడా బ్రాండెడ్ మద్యం దొరకకుండా కేవలం పేదలు తాగే మద్యాన్నే టార్గెట్ గా పెట్టుకొని వాటిని మాత్రమే వైన్ షాప్ లలో అమ్మకానికి లేకుండా కేవలం బెల్ట్ షాప్ లలో మాత్రమే దశనమిచ్చేలా కొత్తగూడెం సిండికేట్ వ్యాపారస్థులు చీకటి దందాని కొనసాగిస్తున్నారు...అదే విధంగా వైన్ షాపుల్లో దొరకని మద్యాన్ని సిండికేట్ వాళ్ళు సుమారుగా ఒక్కొక్క క్వార్టర్ పై 70 రూపాయలు మరియు ఒక్క బీర్ పై సగటున 50 రూపాయలు పెంచి బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తున్నారు..దీని ద్వారా సామాన్యులు, కూలి పని చేసుకునే వారు ఆర్థిక దోపిడికి గురవుతున్నారు కావున పేదవాని జోబులకు చిల్లులు పడకుండా ఇట్టి వైన్ షాపులపై తగు చర్యలు తీసుకొని అన్నిరకాల మద్యాన్ని వైన్ షాపులలో అందుబాటులో ఉండేవిధంగా మరియు ఎమ్మార్పీ. రేట్లకు మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.కొట్టి వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు...

## ఉచిత వైద్య శిబిరం



మే 16 (తెలంగాణ పత్రిక ),చిన్నశంకరంపేట:చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ యజమాన్యం సహకారంతో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి 100 మంది రోగులు డాక్టర్లతో పరీక్షలు నిర్వహించారు .ఇందులో వంద మందికి పైగా పేషంట్లను ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. కొంత మంది పైగా రోగులను హైదరాబాదుకు తరలించారు. ఈశిబిరంలో, మోకాళ్ళ నొప్పులు, షుగర్, బిపి, వంటి వారికి చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ రెడ్డి, కౌశిక్ రెడ్డిలు, మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్,ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ సాక్షరత పై అవగాహన: ఎంపీడీవో దామోదర్

మే 16( తెలంగాణ పత్రిక ) చిన్నశంకరంపేట:పాఠశాల విద్యావకాశం కోల్పోయిన 15 సంవత్సరాల ఆపై పడిన నిరక్షరాశులకు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత ప్రాథమిక విద్యతో పాటు వారి జీవన నైపుణ్యాలు నిరంతర విద్యను అందించడమే ఉల్లాస లక్షణమని ఎంఈఓ పుష్పవేని మాట్లాడుతూ, మహిళా గ్రూపులలో ఉన్నవారింటికి వెళ్లి అక్షరాశులు నిరక్ష దాసులను గుర్తించి గుర్తించిన వారి పేర్లను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని సర్వే అధికారులకు సూచించారు. ఈ సాధువుకు జిల్లా నోడల్ అధికారిగా డీఈవో రాధా కిషన్, మండల్ నోడల్ అధికారిగా పుష్ప వేణి, క్లస్టర్ అధికారిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.



## పేటచెరువు లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న.ఎమ్మెల్యే కోనంనేమి సాంబశివరావు



కొత్తగూడెం ఆర్ సి మే 16 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాలవంచ మండల కేంద్రంలోని.గుడిపాడు గ్రామం సమస్యలు వివరించిన జి ఎస్ ఎస్. రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, దమ్మపేట సెంటర్ టు శ్రీనివాస్ కాలనీ మొర్రేడు బ్రిడ్జి గుడిపాడు అక్కడక్కడ గుంతల ఏర్పడింది రోడ్డు సౌకర్యం కల్పించాలని. గుడిపాడు డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల సౌకర్యం, వీధిలైట్స్, మిషన్ భగీరథ పైపుల లీకేజ్, నూతన సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు త్వరలోనే ప్రణాళిక రచించి అన్ని సమస్యలు పరిష్కారం చూపుతానని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా నాయకులు షాబీర్ షాష గారు,మున్సిపాలిటీ కమిషనర్ సుజాత , ఎమ్మార్వో , వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిపిఐ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్ మన్నన్



మే 16 (తెలంగాణ) పత్రిక చిన్న శంకరంపేట :రేషన్ సరఫరా లో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని తహసిల్దార్ మన్నన్ హెచ్చరించారు శుక్రవారం చిన్న శంకరంపేట లోని తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి బియ్యాన్ని సక్రమంగా అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం ఆర్ సి మే 16 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం నియోజకవర్గం ,పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 3కోట్ల 20లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని,కి పార్టీ నాయకులు, కార్యకర్తల తరపున అభినందనలు తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో ఎటువంటి అవినీతికి, రాగద్వేషాలకు చోటులేదని అటువంటివీ ఏవైనా ఎదురైతే స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,దృష్టికి తీసుకురావాలని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, పెద్దమ్మతల్లి గుడి డైరెక్టర్ సాయిబాబ, మున్సిపల్ కమిషనర్ సుజాత, స్థానిక కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి

వనపర్తి జిల్లా పెబ్బేరు16 మే (తెలంగాణ పత్రిక) పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం రోజు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి,అమ్మ కీ,,శే.రావులపద్మమ్మ జ్ఞాపకార్థంగా ఆలయానికి శఠగోప్యము. స్థాలీ. ఉద్ధరిని. అరివేని పాత్ర. గంట మొత్తం 50 తులాల వెండి వస్తువులను మొక్కుబడిగా అమ్మవారికి చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోవర్ధనా చారి రావుల కుటుంబం పేరు పై అష్టోత్తరలతో ప్రత్యేక పూజలతో రావులను సన్మానించి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం రావుల ఆలయ కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే.ఈశ్వర్, అధ్యక్షులు వనం రాములు,ఆలయ కమిటీ సభ్యులు,రావుల అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సరస్వతి పుష్కరాలు కాళేశ్వరం క్షేత్ర మహిమ

**కవిఉమాశేషారావు**



కామారెడ్డి, మే 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)గురువారం నుండి ప్రారంభం అయ్యి 26-05-2025 సరస్వతి పుష్కరాలుముగుస్తాయి. అసలు ఈ పుష్కరాలు ఎట్లా ప్రారంభం అయ్యాయి పూర్వ కాలంలో పుష్కరుడు అనే బ్రాహ్మణుడు శివుని కోసం తపస్సు చేస్తాడ ట,ఆయన భక్తికి మెచ్చిశివుడు ప్రత్యక్షమై ఏదైన వరం కోరుకో మని అడుగుతాడు, అందుకు పుష్కరుడు ఓ దేవా జీవులు చేసిన పాపాలతో నదులన్నీ అపవిత్రమవుతున్నాయినదులు పునీతమైతే ప్రజలు సుభి క్షంగా ఉంటారని నా శరీర స్పర్శచేపునీతమయ్యేట్లువరం ఇవ్వమనికోరుకుంటాడు. అప్పుడు శివుడు, నీవు ఏ నది లో ప్రవేశిస్తే ఆ నది పుణ్యతీర్థం అవుతుందని, ఆ నదీలో స్నా నం ఆచరించిన వారంతా పాప విముక్తులవుతారని వరంఇచ్చి నట్లు పురాణ గాథలు స్పష్టం చేస్తున్నా యి. బృహస్పతి ఏ డాదికి ఒక రాశి చొప్పున12 రాశుల్లో సంచరిస్తుంటాడు. బృహస్పతి ఆయా రాశుల్లో చేరినప్పుడు ఆయా నదులకు పుష్కరాలు నిర్వహిస్తుంటా రు. తొలి 12 రోజులను ఆది పుష్కరాలుగా చివరి 12 రోజు లను అంత్యపుష్కరాలుగాపరి గణించి పుష్కర వేడుకలను నిర్వహిస్తుంటారు. కాలగమనంలో నవగ్రహాలు కాలపరిమితికి లోబడి వివిధ రాశుల్లో ప్రయా ణిస్తుంటాయని ఖగోళ శాస్త్రజ్ఞులు,పంచాంగకర్తలు,వేదపండితులుచెబుతుంటారు?. బృహస్పతి ఒక్కో రాశిలో ప్రవేశించి నప్పుడు ఒక్కో నదికి పుష్క రం గా దేశంలోని 12 నదులు ఒకక్రమపద్ధతిలోపుష్కరాలను శాస్త్రజ్ఞులు రూపొందించారు?. అందులో భాగంగానేగురువు మేషరాశిలో ప్రవేశిస్తే గంగాన దికి, వృషభ రాశిలో నర్మదా నది, మిథునంలో సరస్వతి, కర్కటక రాశిలో యమునా నది, సింహరాశిలో గోదావరి నదికి, కన్యారాశిలో కృష్ణాన దికి, తులారాశిలో కావేరీ నది కి, వృశ్చికరాశిలో భీమర థా నదికి, ధనూరాశిలో బ్రహ్మపుత్రానదికి, మకర రాశిలో తుంగ భద్రానదికి, కుంభరాశిలో సిం ధు నదికి, మీనంలో ప్రవేశిస్తే ప్రాణహితా నదికి పుష్కరాలు వస్తాయి. కాళేశ్వరంలోని ముక్తీ శ్వర లింగానికి వున్న నాసికా రంధ్రాలగుండా ఎంత నీరు పోసినా బయటికి రాకుండా భూమార్గంలో ప్రవహించి సరస్వతి నదిరూపంలో గోదావరి, ప్రాణహిత నదులతో కలిసి త్రివేణి సంగమంగా ఏర్పడి, సరస్వతీ నది గుప్త కామినిగాప్రవహిస్తుంది. ఇక్కడ మరో విశేషం ఏంటంటే దేవాలయంలో శివ లింగం పై పోసిన నీళ్లన్నీఆశివలింగంముక్కుద్వారాసేకరించిగోదావరి-ప్రాణహిత సంగమ స్థానంలో కలుపుతుం ది, శివునిముక్కునుండిగోదావ రి-ప్రాణహితనదిసంగమస్థానం వరకు గొట్టాల ద్వార అంతర్వా హిని గా వెళ్ళే శివున్ని అర్చించి న జలమే సరస్వతినది,అందుకే ఇక్కడ సరస్వతి నది పుష్క రాలు జరుగుతాయి, సరస్వ తీ నదికి గుప్త కామినీ అను ఇంకో పేరు కూడా ఉంది. గుప్తం గా వచ్చి కలయుట, సరస్వతీ నది లుప్తమై, గుప్తనది గా ప్రవ హించడం తో గుప్త కామినీ అనేపేరువచ్చిందంటారు. పిఠాపురం, కాశీల వలె కాళేశ్వర క్షేత్రం పెద్దల పిండ ప్రదానానికి ముఖ్యమైన క్షేత్రం కావడం - కాశీ కి వెళ్ల లేని వాళ్ళు ఇక్కడ గోదావరి-ప్రాణహిత-సరస్వతి నదుల త్రివేణి సంగమ స్థానం లో వైదిక కార్యక్రమాలు నిర్వ హించుకుంటారు, ఇది కాశీ లో జరిపించినంత పుణ్యమని చెప్తారుఅలహాబాద్ లో గంగా యమున సరస్వతి సంగమం జరిగే చోట సరస్వతి నది అం తర్వాహినిలా ఉండటం వలన కనపడదు?. ఆ సరస్వతికి పుష్కరాలు నిర్వహించటానికి పూనుకున్నసందర్భంగాసమాంతరంగా మన రాష్ట్రంలో కూడా సరస్వతి పుష్కరాలను కరీం నగర్ జిల్లా కాళేశ్వరంలో నిర్వ హించటానికి నిర్ణయం జరిగిం ది. ఆదిలాబాద్ నుంచే వచ్చే ప్రాణహిత కాళేశ్వరం దగ్గర గోదావరిలో కలుస్తుంది. అదే చోట




అంతర్వాహినిలా సరస్వ తి నది కలుస్తుందని కాళేశ్వరం లో కూడాసరస్వతిపుష్కరాలు జరుపబోతున్నారు. కాళేశ్వరంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నా యి గోదావరి, ప్రాణహిత నదు లు సంగమించే చోట ఈ క్షేత్రం ఉంది, ఇక్కడ శివలింగంతో పాటు యమలింగం కూడా ఉంటుంది. ఎందుకంటే, పురాతనకాలంలో యముడు మనుషుల పాపాలను తొలగించి వారికి ముక్తిని ప్రసాదించ మని శివుణ్ణి ప్రార్థించాడు, అప్పుడు ప్రత్యక్షమైన శివుడు యముని కోరికని మన్నించా డు, అలా ఈ క్షేత్రంలో ఒకే పానవట్టంపై రెండు లింగాలు ఉంటాయి. ఒకటి యమలిం గం కాగా, మరొకటి శివ లింగం, కాలుడు మనుషుల పాపాలు తొలగిస్తే, శివుడు ముక్తిని ప్రసాదిస్తాడు, కావున ఈ క్షేత్రాన్ని కాళేశ్వర-ముక్తేశ్వర క్షేత్రం అంటారు, అయితే ఇక్క డి మరో ప్రత్యేకత ఏంటంటే ముందుయమున్నిధర్శించుకున్నాకే, శివుని దర్శనం లభిస్తుం ది. అతి అరుదైన సరస్వతి క్షేత్రాలలో ఒకటి ఇక్కడ ఉంది, సరస్వతిదేవిఆలయాలుదక్షిణ భారతంలో కేవలం రెండేఉన్నా యి, ఆ రెండింటిలో ఇది ఒక టి. అలాగే మరో అరుదైన కాళే శ్వరంలో మరో ప్రత్యేకతకూడా ఉంది, ఇది త్రివేణి సంగమపవి త్ర భూమి, ఇక్కడ గోదావరి,



ప్రాణహిత, సరస్వతి నదులు సంగమిస్తాయి, ఇక్కడమూడు నదుల పుష్కరాలు జరుగుతా యి, ఇక్కడ గోదావరి, ప్రాణహి త నదుల పుష్కరాలు చాల వైభవంగా జరుగుతాయి. ఇక్క డ శివరాత్రి వేడుకలు అతి వైభవంగా జరుగుతాయి. అలా గే ఇక్కడ సరస్వతిదేవాలయం కూడా ఉంది. మాఘ శుక్లపంచ మి నాటి ఉషోదయ కాలాన స్నానమాచరించి,పూజామంది రంలో పూజాపీఠంపై నూత్న వస్త్రాన్ని పరచి దానిపైబియ్యా న్ని పోసి అష్టదళ పద్మాన్ని లి ఖించి, వాగ్దేవి ప్రతిమనుంచి, కలశస్థాపన చేసి, దేవి సన్నిధిలో కలం,పుస్తకాలుఉంచిముం దుగా విఘ్నేశ్వరపూజగావించి, సరస్వతీదేవిని షోడశోపచార, అష్టోత్తరాలతో పూజించాలి. నివేదనగా ఆవుపాలతో చేసిన పాయసం సమర్పించాలి. శ్రీ పంచమిరోజున విద్యారంభం, విద్యాభ్యాసం, చేయడం శుభ ప్రదమని అక్షరాభ్యాసాలు చేయించడం, విద్యార్థినీ విద్యార్థులు తమపుస్తకాలనుసరస్వ తీదేవి ముందుంచి పూజించ డంవల్ల విద్యాభివృద్ధి జరుగు తుంది. పిల్లలు చదువుల్లో బా గావృద్ధిచెందుతారనిబ్రహ్మవైవ ర్త పురాణంలో పేర్కొనబడింది. పుష్కర స్నాన మహిమపుట్టిన ప్పటినుంచి స్త్రీ,పురుషాదులచే చేయబడ్డ పాపాలన్నీ పుష్కరి ణినదిలోస్నానంచేయడం వల్లనశించిపో తుందని, అంతేకా కుండా పూర్వ జన్మల పాపం, త్రికరణాదుల వల్ల చేసినపాపా లన్నియూ నశించి మోక్ష ప్రాప్తి పొందుతారని బ్రహ్మండ పురా ణం చెబుతోంది. పుష్కర స్నా నం చేయడం వల్ల అశ్వమేథ యాగంచేసినంతపుణ్యఫలితా న్నిస్తుంది. నర్మదా నదిలో తపస్సు, కురుక్షేత్రంలో దానం, కాశీలో మరణం ఎంత మోక్ష ప్రదమో ఈ మూడింటి ఫలితం ఒక్క పుష్కర స్నానంచేయడం వల్ల కలుగుతుందని ఋషులు చెబుతారు. తొలిగా నది లో దిగునప్పుడు రేగు పండం త మట్టి ముద్దలను నదిలో వేయాలి. హేనదీమతల్లీ నీలో నేనుస్నానమాచరిస్తున్నాను. అందుకు నీవు ఆజ్ఞ ఇవ్వాల్సిందిగా ప్రార్థన చేయాలి. నదికి నమస్కారం చేస్తూస్నానం చేసి సరస్వతీ నదికి, వరుణ దేవుని కి, బృహస్పతికి, విష్ణుమూర్తికి, భోళాశంకరునికి ,బ్రహ్మదిదేవత లకు,వశిష్టాదిమునులకు,గంగా ది సర్వనదులకు,సూర్యుని కి అర్ఘ్యం ఇవ్వాలి. నదిజలా లను మూడుసార్లు తీసుకుని ఒడ్డు కు వచ్చి నీళ్లలో నిలబడి శ్లోకా లను పఠిస్తూకట్టుకున్న వస్త్రంలోనినీళ్లనుమూడుసార్లుఒడ్డు మీద పిండాలి. ఈ పుష్కర సమయంలో పసిడి, రజతం,భూమి,ధనం,గోవులు, ధాన్యం, లవణాలు, ఔషధా లు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు,తైలం, తేనే, కూర లు, పీఠం, అన్నం, పుస్తకం మొదలైనవి వారి వారి శక్త్యానుసారం దానంగా ఇస్తే సువర్ణ రజితులు, సుఖసంతో షాలతో భోగభాగ్యాలతో అల రారుతా రు. భూదానం చేయ డం వల్ల భూపతిత్వం, వస్త్రాన్ని దానంగా ఇవ్వడం వల్ల వసులోక ప్రాప్తికలుగుతుంది. గోవును దానంగా ఇస్తేరుద్రలోకప్రాప్తి, నెయ్యిని దానంగా ఇస్తే ఆయు స్సువృద్ధి,ఔషధాన్ని దానంచేస్తే ఆరోగ్యవంతులవుతారు. సాలగ్రామందానంచేస్తేవిశ్వలోకాల ప్రాప్తి,తిలదానంవల్ల ఆపదలు కలుగవు.

## పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో సమీక్ష నిర్వహించిన సింగరేణి సంస్థ చైర్మన్& మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్

కొత్తగూడెం టౌన్ మే 16( తెలంగాణ పత్రిక) సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో 16.05.2025, శుక్రవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంస్థ ఛైర్మన్ &మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ సమీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా సింగరేణి సంస్థ ఛైర్మన మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ ఇంటర్నల్ మరియు ఎక్స్టర్నల్ నియామకాలు, విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులపై తీసుకునే క్రమశిక్షణాచర్యలు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కారుణ్య నియమకాలు, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ చెల్లింపులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, క్వార్టర్స్, ఉద్యోగుల పదోన్నతులు, పారిశ్రామిక సంబంధాలు వంటి అంశాలపై సమీక్షించారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్షం వహించకూడదు కూడదు అని అన్నారు. ముఖ్యముగా విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ మరియు సిఎస్ఆర్ విభాగాల పనితీరుపై కూడా సమీక్షించటం జరిగినది. ఈ



కార్యక్రమములో సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ తో పాటు డైరక్టర్(పా) & పి&పి శ్రీ కే.వెంకటేశ్వర్లు జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్సి బెర్నడెట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజీఎం మురలీధర్ రావు, హెచ్ఓడి(ఐఈ) బొజ్జ రవి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళలకు సర్టిఫికెట్లు అందజేత





యాచారం మే 16 (తెలంగాణ పత్రిక):-జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం మాల్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్టిఫికెట్లు అందజేసారు. జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా ఫీల్డ్ కో ఆర్డినేటర్ అంజలీదేవి,టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో మాల్ గ్రామ పంచాయతీకి చెందిన 80 మంది మహిళలకు టైలరింగ్,ఎంబ్రాయిడింగ్ లో గత 3 నెలలుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గ్రామ పెద్దల సమక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాల్ గ్రామ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మ జహంగీర్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్,విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు,మాజీ వార్డ్ సభ్యులు దేరంగుల ఈశ్వర్,శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర జవానులకు వందనాలు



**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్ టౌన్, మే16(తెలంగాణ పత్రిక)ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 19వ తేదీ సోమవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణచౌక్ చౌరస్తా నుండి టవర్ సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొంటారని , ప్రోగ్రాంను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మే 19 సాయంత్రం 5 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి తిరంగా యాత్ర ప్రారంభమవుతుందనీ, బిజెపి శ్రేణులు అందరూ ఈ ప్రోగ్రాం లో పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తగిన కృషి చేయాలన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని,26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికిదక్కుతుందన్నారు. పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందనితెలిపారు. చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు. భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లా , మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన జన్నారెడ్డి వివేక్ రెడ్డి



నూతనకల్ మే 16 (తెలంగాణ పత్రిక) నూతనకల్ మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన కనకం విజయ దుర్గ భర్త చిరంజీవి కి గుండె సమస్య ఉండడం దాంతోపాటు వారికి స్టంటు వేయడం జరిగింది. ఈ ఆపరేషన్ అవ్వడానికి ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్న సమయంలో వారికి వెన్నంటూ ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60,000 రూపాయల చెక్కును మన గ్రామ అభివృద్ధి ప్రధాత,ప్రజల మనిషి,అనునిత్యం మనకై పరితపించే సమూహ శక్తి, గౌరవనీయులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి అందించడం జరిగింది. విజయ దుర్గ కుటుంబ సభ్యులు పాల్గొని తుంగ తుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మరియు జన్నారెడ్డి వివేక్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మస్కాపురం వెంకన్న,సందీప్, బానోతు శ్రీను,మధు, రాము, ఉపేందర్ పాల్గొన్నారు

## కర్టసి డే శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



నర్సంపేట మే 16 (తెలంగాణ పత్రిక) ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో బస్టాండ్ యందు ప్రయాణికులకు గులాబీ పుష్పాలు అందించి బస్సులో రెగ్యులర్ గా ప్రయాణం చేసే నర్సంపేట కి చెందిన చల్ల సోమనర్సయ్య, కమలాపురం కి చెందిన ముత్తినేని శ్రీలత ను శాలువాలతో సన్మానం చేసి మర్యాద పూర్వక రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం డిపో ఉద్యోగులకు గేట్ మీటింగ్ ద్వార ప్రయాణికులను చిరునవ్వు తో పలకరించి మర్యాద పూర్వకంగా ఉండాలని తెలియజేసారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన కండక్టర్ యాదగిరి ని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్ సెక్టార్ -2 ను సందర్శించిన రామగుండం మండలం విద్యాధికారి



గోదావరిఖని:మే16( తెలంగాణ పత్రిక (ప్రతినిధి) రామగుండం మండలంలోని పాఠశాలల సందర్శనలో భాగంగా రామగుండం మండల సింగరేణి పాఠశాల (ఎయిడెడ్) సెక్టార్- 2 ను మండలం విద్యాధికారి గడ్డం చంద్రయ్య సందర్శించారు.పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత మరియు మార్కులు వివరాలు తెలుసుకుని మంచి మార్కులు సాధించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించినందుకుఅభినందించారు. పాఠశాల కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం తరుపున పాఠశాలకు తమ సహాయసహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ మరియు జూనియర్ అసిస్టెంట్ వి. పూర్ణచందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 16:రాజపేట మండలం బొందుగుల గ్రామంలో పలు కుటుంబాలను శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు.రాజపేట మండలం బొందుగుల గ్రామం, గోధుమ కుంటకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకులు అక్కినపల్లి కృష్ణారెడ్డి తండ్రి అక్కనపల్లి రామ్ రెడ్డి, డొంకెన అశోక్,గోపగాని నాగమణి లు ఇటీవల మరణించగా ఆయా కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి,మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచి బొంగోని ఉప్పలయ్య గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు పుప్పాల సిద్దులు, ఇప్ప వెంకటయ్య, టిఆర్ఎస్ యువజన నాయకులు గొల్లూరి శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస్ రావు

నూతనకల్, మే 16,(తెలంగాణపత్రిక)నూతనకల్ మండలం చిల్పకుంట్ల నూతనకల్ దిర్శనపల్లి మరియు పెదనమేల ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సందర్శించినైనది.నిన్న పడినటువంటి వర్షానికి తడిసిన కాంటావేసిన బ్యాగులను చిల్పకుంట్ల మరియు నూతనకల్ ధాన్యపు కొనుగోలు కేంద్రాల నుండి బాయిల్డ్ మిల్లునకు పంపించడం జరిగినది.రేపటినుండి లారీలను కూడా ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయబడును. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులందరూ కూడా తమ ధాన్యపు రాశులను కేంద్రం నుండి కొనుగోలు అయ్యేటంతవరకు జాగ్రత్తగా పట్టా కప్పి ఉంచగలరని కోరనైనది.శ్రీయుత జిల్లా కలెక్టర్ గారి సూచనల ప్రకారం ధాన్యము కొనుగోలు కేంద్రంలోని ధాన్యమంతా కొనుగోలు చేయబడునని తెలియజేశారు. రైతులు, ఐకేపి నిర్వాకులు పాల్గొన్నారు

# చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్

### - రోడ్డు పనులు పేరుతో చెరువు మట్టి రోడ్డుకు తరలింపు







కోదాడ : మే 16 (తెలంగాణ పత్రిక ) ప్రభుత్వ చెరువుల నుంచి ఏలాంటి మట్టిని తరలించాలన్న సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని నిబంధనలో ఉన్నా ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రభుత్వ చెరువుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు.ప్రభుత్వ చెరువులను కాపాడాల్సిన అధికారులు మౌనం పాటించపట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా గిద్దెకుంట చెరువు నుండి తరలిస్తున్న మట్టి వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు.రోడ్డు పనుల పేరుతో మట్టిని దళారులు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.సామాన్యులు ఇల్లు కట్టుకునేందుకు పిరికడు మట్టి చెరువు నుండి తరలించాలన్న అనుమతులు కావాలంటూ నిబంధనలు సూచించే అధికారులు ఆ బడా మాజీ ప్రజాప్రతినిధికి నిబంధనలు ఎందుకు వర్తించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.పేదవాడికి ఒక న్యాయం ప్రజాప్రతినిధులకు ఒక న్యాయమా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోలీస్ రెవెన్యూ అధికారులు అనుమతులు లేకపోయినా ఉన్నాయని గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని చెరువు మట్టిని వివిధ అవసరాలకు గ్రామానికి ఉపయోగపడే విధంగానే ఉపయోగించాలని మట్టిని తరలించడం ద్వారా రానున్న రోజుల్లో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని తెలియజేశారు.గ్రామం నుండి మట్టిని తరలించడం ద్వారా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.ఉన్నత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేసి గ్రామంలో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

### జూలై 9 వరకు కేంద్ర విధానాల

# వ్యతిరేకంగా ఉద్యమాలు

### మే 20న సమ్మె ప్రారంభం-కార్మికులు ఐక్యంగా ఎదిరించాలని పిలుపు

### పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



హైదరాబాద్, మే 16 (తెలంగాణ పత్రిక) కార్మిక హక్కులు, సామాన్యుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర కార్మిక సంఘాలు మళ్లీ ఉద్యమ బాట పట్టాయి. మే 20న ప్రారంభమయ్యే సార్వత్రిక సమ్మెను జూలై 9 వరకు నిరసనలు, ఆందోళనలు, ప్రచార కార్యక్రమాలుగా విస్తరించాలని కార్మిక సంఘాల జాతీయ సమావేశంలో తీర్మానం జరిగింది. ఈ విషయాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు.కార్మిక చట్టాల రద్దుపై నిరసన కేంద్ర ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేలా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇదే అంశంపై గతంలో 27 సార్లు దేశవ్యాప్త సమ్మెలు జరిపిన కార్మిక సంఘాలు, 28వసారి మరింత స్థాయిలో నిరసన తెలపాలని సంకల్పించాయి. కార్మికులు, రైతులు, ప్రజా సంఘాలు భాగస్వాములై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పర్వతాలు పిలుపునిచ్చారు.ఉగ్రదాడులను ఖండించిన కార్మిక నేత జమ్ము కాశ్మీర్‌లో పహిల్గాం వద్ద ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై జరిపిన హత్యాకాండను ఆయన తీవ్రంగా ఖండించారు. భారత సైనికుల వేషం వేసి, 26 మందిని మతం పేరుతో బలితీసుకున్న ఘటనపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “భార్యల కన్ను ముందే భర్తలను కాల్చిన ఈ పైశాచిక చర్యలను దేశం మర్చిపోదు,” అని ఆయన వ్యాఖ్యానించారు.కేంద్రంపై మండిపడ్డ పర్వతాలు కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రం వెనక్కి తీసుకోవాలని, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని ఆయన కోరారు. కార్పొరేట్ మద్దతుదారుల కోసమే కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్రానికి జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె గట్టి బుద్ధి చెబుతుందని పర్వతాలు హెచ్చరించారు.సిద్ధంగా ఉండండి %- % విజయం మనదే! మే 20న ప్రారంభమయ్యే సమ్మెలో అన్ని రాష్ట్రాలు, జిల్లా సంఘాలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాల కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పర్వతాలు కోరారు. “ఈ పోరాటం కేవలం కార్మికులది మాత్రమే కాదు, ప్రజలందరిదీ. మన హక్కుల కోసం ఐక్యంగా నిలబడదగిన సమయం ఇది. జూలై 9 వరకు చైతన్యాత్మక ఉద్యమాల ద్వారా సమ్మెను ఘనవిజయం చేద్దాం” అని పిలుపునిచ్చారు.

## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### - పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి-నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 16 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలోని పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి పదోన్నతి పొందుతున్న రేవల్లి పోలీస్టేషన్ ఏఎస్సై, పి.మల్లయ్య , వీపనగండ్ల పోలీస్టేషన్ ఏఎస్సై, ఎ,చంద్రారెడ్డి, పెద్దమందడి పోలీస్టేషన్ ఏఎస్సై, మహ్మద్ నాయీముద్దీన్, చిన్నంబావి పోలీస్టేషన్ ఏఎస్సై, జయన్నలు, ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వు ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, పదోన్నతి పొందిన ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీణవంక వారసంతలో ఇసుక లారీల హల్చల్.. భయభ్రాంతులకు గురవుతున్న గ్రామ ప్రజలు..

వీణవంక ప్రతినిధి,మే16( తెలంగాణ పత్రిక)వీణవంక కేంద్రంలో శుక్రవారం వారసంతలో ఇసుక లారీల రాకపోకతో వ్యాపారస్తులు, వినియోగదారులు భయభ్రాంతులకు గురయ్యారు. సంవత్సర కాలంగా నడుస్తున్న శుక్రవారం వారసంతలో ఇసుక లారీల రాకపోకతో వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు, ప్రయాణికులు, వినియోదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇటీవల ప్రారంభమైన కొండపాక క్వారీ నుండి ఇసుక లారీల రాకపోకలు శుక్రవారం ఉదయం అధిక రాకపోకలు అధికమవడంతో వీణవంక మండల కేంద్రంలో ప్రజలు పక్కనుండి వెళ్లాలంటే , ప్రయాణికులు జంకుతున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని, శుక్రవారం వారసంత రోజున భారీ వాహనాలైన, ఇసుక లారీల రాకపోకలను ఆపివేయాలని, లేదంటే రూట్ మ్యాప్ మార్చాలని, వ్యాపారస్తులు, వినియోగదారులు, ప్రయాణికులు, వీణవంక గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ఇదేమి మురుగునీరు కలెక్టర్ గారు -పంచాయతీని సెక్రటరీ పట్టించుకోవటం లేదు



తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాపర్/తల్లాడ (మే 16)కలెక్టర్ గారు మా కాలనీ విజిట్ చేసి నిధులు కేటాయించాలని గ్రామస్తులు వీడ్కోలు. మండలం పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు వేడుకుంటున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద హరిజనవాడ కాలనీకి వెళ్లి రోడ్డులో వర్షపు నీరు మోకాల్లోతు నిల్వ ఉండి చిన్నపాటి చెరువును తలపిస్తోంది. సిసిరోడ్డు ఉన్నప్పటికీ ఆ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపు నీరు డ్రైనేజీ లేకపోవడంతో ఎటువైపు వెళ్లకుండా అక్కడే నిలిచిపోతున్నాయి రానున్నది వర్షాకాలం నేపథ్యంలో కలెక్టర్ గారు దీనిపై దృష్టి సారించి ఆ ప్రాంతంలో సిసి రోడ్డు వేసి తమ బాధలు తీర్చాలని కాలనీవాసులు, స్థానికులు కోరుతున్నారు

## లైసెన్స్ లేనివారు,చిన్నపిల్లలు వాహనాలు నడపరాదు : ఎస్సై అనిల్ కుమార్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 16 : లైసెన్సు లేనివారు చిన్న పిల్లలు వాహనాలు నడప రాదని ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజపేట మండలం నమిల క్రాస్ రోడ్ వద్ద పోలీస్ బృందంతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. కార్లు నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. నిషేధిత వస్తువులను వాహనాలలో తరలిస్తే అట్టి వాహనాలను సీజ్ చేసి యజమానిపై, డ్రైవర్ పై కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ హెచ్చరించారు.ట్రాఫిక్,రోడ్డు నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని, ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.

## రాజీవ్ వికాస్ దృవపత్రాల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలి



బోథ్, మే 16,తెలంగాణ పత్రిక:బోథ్ మండలంలోని బ్యాంక్ అధికారులతో రాజీవ్ యువ వికాస్ ధ్రువపత్రాల పరిశీలన త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు ఎంపీడీఓ ఎల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశానుసారం త్వరగా పూర్తిచేయాలని బ్యాంకు అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.రాజీవ్ వికాస్ అభ్యర్థులు ఎవరైనా లోన్లు ఇప్పిస్తామని డబ్బులు అడిగే మధ్యవర్థులను నమ్మి మోసపోవద్దని, ఒకవేళ ఎవరైనా అలాంటి వారెవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు.అభ్యర్థుల కు సంబంధించిన సిబిల్ స్కోర్ విషయంలో బ్యాంకు అధికారులు మినహాయింపు నివ్వాలని కోరినట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని:మే16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఈరోజు మానవతా దృక్పథంతో మరోసారి సేవా కార్యక్రమంలో ముందుండి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. మక్కన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్ గాజుల కిరణ్ నేతృత్వంలోని ప్రాంతంలో నివసిస్తున్న గురిశెట్టి శంకర్, శ్యామల దంపతుల నిరుపేద కుటుంబానికి ఉచితంగా నివాస గృహ నిర్మాణం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. ఇల్లు అనేది ప్రతి మనిషి హక్కు. మనతో పాటు ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలి అనే దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం అన్నారుఇంటి నిర్మాణ కార్యక్రమాన్ని మక్కన్ సింగ్ సేవా సమితిఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు,సోషల్ మీడియా, వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు



# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు



**- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు-ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

రాజన్న సిరిసిల్ల /రుద్రంగి , మే16(తెలంగాణ పత్రిక):యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రుద్రంగి జి.పి. కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి... సామాజిక బాధ్యతగా కృషి చేయాలి

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 16 (తెలంగాణ పత్రిక): జిల్లాలో విద్యాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన దిశా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి అనేది ఒక సామాజిక బాధ్యత అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాయని ప్రజలు ప్రజా ప్రతినిధులు అందరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జిల్లాల విద్యాభివృద్ధి కృషి చేయాలని అన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రజలు అధికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్యాటిల్ షెడ్స్ ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఎంపీ లాడ్స్ నుండి మంజూరు చేయించిన 44 పనులు త్వరగా పూర్తిచేసి వివరాలు అందించాలని అన్నారు. అలాగే 16, 17 వ లోక్ సభల ఎంపీ నిధుల ద్వారా మంజూరై పూర్తికాని పనులు మరియు నిధుల వివరాలను అందించాలని అన్నారు. తొగుట మండలంలో ఇరిగేషన్ కాలువల తవ్వకం వలన వచ్చిన మట్టి, రాళ్ళను ప్రజల ఉపయోగం కోసం కొంత రుసుముతో ఇవ్వాలన్నారు. ఎంసాన్పల్లిలో రైతులకు వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జాతీయ రహదారి 765 డిజి పై 5 వెంటల్స్ తో ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నామని అలాగే లైబ్రరీ నుండి రంగదాంపల్లి ఊరు చివరి వరకు పిల్లర్స్ తో కూడిన ఫ్లై ఓవర్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వ%శీ% అనుమతి ఇచ్చిందని తెలిపారు. అలాగే సూర్యపేట సిరిసిల్ల రహదారిని దుద్దెడ నుండి రాజీవ్ రహదారి వెంట మనం చేపట్టి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్లేలా ప్రణాళికలు వేయాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎలుకతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా ఓపెన్ డ్రైన్లపై మూతలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా రెండు వరసల మొక్కలు నాటాలని అన్నారు. దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేయడానికి ప్రత్యేక క్యాంపులు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కళాశాలల విద్యార్థులతో జూన్ రెండవ వారంలో సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ కల్పించాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పువ్వులు, నిడనిచ్చే మొక్కలను ఈజీఎస్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద మొత్తంలో నాటాలని అన్నారు. దుబ్బాకలో న్యాక్ వారి సహకారంతో ప్రజలు విదేశాలలో కూడా ఉపాధి పొందేలా ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, మేషన్, ట్విట్టర్ తదితర కోర్సులలో ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని తేన్నారు. హర్ ఘర్ సూర్య యోజన పథకం కింద దుద్దెడ గ్రామాన్ని తీసుకొని సోలార్ విద్యుత్ అందించాలని అన్నాడు. నిర్మాణం పూర్తయి పెండింగ్లో ఉన్న జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా లబ్ధిదారులకు అందించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించాలని అన్నారు. లూజ్ విద్యుత్ లైన్లను సరిచేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను బిగించాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ క్వాలిఫై లేని డాక్టర్లను కలిగి ఉంది పర్మిషన్ లేని ఆసుపత్రులను సీజ్ చేసి కేసులో నమోదు చేయాలని, అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ప్రైస్ చార్ట్ పెట్టాలని అన్నారు. జిల్లాలో వచ్చే సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా విద్యాభదన చేయాలని అన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ పై చదువులకు వెళ్లేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మల్లన్న సాగర్ ఎఫెక్టెడ్ విలేజ్ తుక్కాపూర్ లో ఓహెచ్ఎస్ఆర్ నిర్మించి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ త్వరగా లోన్ సాంక్షన్ అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, ఎంఎల్సీలు సి. అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి మృతి



ఇల్లంతకుంట మే 16 తెలంగాణ పత్రిక:పురుగుల మందు తాగి యువకుడి మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకుల వివరాల ప్రకారం.ఇల్లంతకుంట మండలం జవారిపేట గ్రామానికి చెందినహొమెర్గు సంతోష్ గౌడ్ (35)అనే యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు.వ్యాపారంలో నష్టాలు రావడంతోపురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరపుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారుమృతునికి భార్య జ్యోతి, ఇరువురు కుమార్తెలు శృతి, హార్షిత, కుమారుడు విశిత్ గౌడ్ వున్నారు.

## వనపర్తి జిల్లాలో వివిజ్ అభివృద్ధి పనుల పురోగతి పై జిల్లా కలెక్టరేట్లో సమావేశం



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి:వనపర్తి జిల్లా ప్రతినిధి మే 16 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలో వివిజ్ అభివృద్ధి పనుల పురోగతి పై వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులతో బేటి అయ్యారు. జిల్లా ఖనిజ అభివృద్ధి సంస్థ నిధుల వినియోగం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేస్తున్న వివిధ పనులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిలో ఉన్న పనులన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అధికారులను ఆదేశాలు ఇవ్వడం జరిగింది చిత్రంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి. పంచాయతీరాజ్ కార్య నిర్వహణ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ కార్య నిర్వహణ అధికారి మిషన్ భగీరథ కార్య నిర్వహణ అధికారి టిజిఈ డబ్ల్యూడిసి అధికారి ఇతర సహాక ఇంజనీర్లు తదితరులు ఉన్నరు.

## మానవత్వాన్ని చాటుకున్న గోపాలరావుపేట గ్రామస్తులు



పినపాక, మే 16(తెలంగాణ పత్రిక)పినపాక: మండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు మృతి చెందారు. గతంలో పినపాక మండల కార్యాలయంలో మజ్కూర్ గా పని చేసిన పిట్టల లక్ష్మి తోగ్గూడెం పంచాయతీలో తన సేవలు అందించింది. విధి వక్రీకరించడంతో కుటుంబ పెద్దలు మొత్తం ఒక్కొక్కరిగా సంవత్సర కాలంలో మరణించారు. అనాధగా మిగిలిన తాను ఆ బాధను జీర్ణించుకోలేక కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నేడు తుది శ్వాస విడిచారు. ఎవరూ లేని పిట్టల లక్ష్మి దహనసంస్కారాలకు సహాయాలు అందించాలంటూ గ్రామానికి సంబంధించిన సామాజిక మాధ్యమంలో విషయాన్ని తెలపగా...ఎ ేమున్నాం అంటూ మానవత్వం తో ముందుకు వచ్చిన యువత, గ్రామపెద్దలు కలిసి 13,300 రూపాయలను దహన సంస్కారాలకు ఊడుగుల ఐలయ్య చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కూనారపు సత్యనారాయణ, సూర నరసింహారావు, ఊడుగుల రామచంద్రు, డాక్టర్ సత్యం, కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్, రేసు కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో డయల్ - 100 సేవలు కీలకం

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**




కామారెడ్డి ,మే 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని పోలీసులు డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి. సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకోవాలి. బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా విచారణ చేపట్టాలి అని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డయల్ 100 సేవల నిర్వహణ పై బ్లూ కోట్స్, పెట్రో కార్స్ పోలీసు సిబంధితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పాల్గొని సిబ్బందికి డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు ఏమైనా సమస్యలు వస్తున్నాయా, ఏలాంటి కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. డయల్100 కాల్స్ వచ్చినప్పుడు సంబంధిత స్థలానికి త్వరగా చేరుకోవాలని ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షించడంలో బ్లూ కోట్స్, పెట్రో కార్స్ సిబ్బంది సేవలు ఎంతో కీలకం అని ఎస్పీ తెలిపారు. డయల్ 100 కాల్స్ వచ్చినపుడు పోలీసు సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి సంఘటన స్థలాన్ని చేరుకోవడం ద్వారా నేరం యొక్క తీవ్రతను వీలైనంతవరకు తగ్గించవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా డయల్ 100 కాల్ వచ్చినప్పటినుండి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంతవరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని %జూఙూ% కి సమాచారం ఇవ్వాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలని, సమస్య పెద్దదైతే ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం అందించాలి.జన సామర్థ్యం గల ప్రదేశాలలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలని, విధుల్లో ఉన్నవారు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పాయింట్ బుక్స్ విధిగా తనిఖీ చేయాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ లను ప్రతిరోజు తనిఖీ నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కు వినియోగించే టాబ్ లాను జాగ్రత్తగా వినియోగించి 24 గంటలు నెట్వర్క్ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి అని తెలిపారు. సిబ్బందికి ఉద్యోగపరంగా ఎటువంటి సమస్యలున్న నేరుగా సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద సీఐ నరేష్, డయల్ 100 పెట్రో కార్స్, బ్లూ కోర్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంప్ ఇంటర్ డిస్టిక్ క్రికెట్ సెలక్షన్ పెబ్బేరు మున్సిపల్ పిపిఎల్ గ్రౌండ్లో సెలక్షన్స్



వనపర్తి జిల్లా పెబ్బేరు మే 16 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో ఇంటర్ డిస్టిక్ క్రికెట్ సెలక్షన్స్ అండర్ 19 అండర్ 23 ప్రాబబుల్స్ మహబూబ్ నగర్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో సెలక్షన్ కమిటీ మెంబర్లు సెలక్షన్స్ నిర్వహించడం జరిగినది. ఈ సెలక్షన్ ప్రాబబిల్స్కు పెబ్బేరు పట్టణంలోని ముఖ్య అతిథులుగా వేమారెడ్డి, ఇండియన్ బాలస్వామి, దయాకర్ రెడ్డి, డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, అదేవిధంగా మోడల్ స్కూల్ పిఈటి కమలాకర్, పెబ్బేరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహేష్, పెబ్బేరు పట్టణ సీనియర్ క్రీడాకారులు సహదేవ్ ఎల్లన్న సత్తన్న, ఎం రాములు, సాయికుమార్, జై గోవింద, అదేవిధంగా మధు, రిషి అప్రోచ్, దామోదర్ పీఈటి, మనోహర్, వీరందరి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని పిపిఎల్ గ్రౌండ్లో అండర్ 19 అండ్ 23 క్రికెట్ సెలక్షన్స్ ప్రాబ్లమ్స్ నిర్వహించడం జరిగింది.